




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :86 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 19 - నవంబర్- 2025


## నా మాజీ భార్యను హింసిస్తే స్టేషన్‌ను పేల్చేస్తా బెంగళూరు మెట్రోకు వ్యక్తి బెదిరింపు



- ★ బెంగళూరు మెట్రో రైల్వే కార్పోరేషన్ లిమిటెడ్ ఖాతాకు బెదిరింపు ఇమెయిల్
- ★ బాంబు పెట్టి పేల్చేస్తానని హెచ్చరించిన దుండగుడు- పోలీసుల అదుపులో నిందితుడు

# భావోద్వేగాల సరిహద్దులు

### తమిళనాడు పుణ్యక్షేత్రాలలో తెలుగు భాషపై సౌభ్రాతృత్వ పిలుపు




అక్షరవిజేత,ఎడిటర్ డా. బి అనిల్ కుమార్: చెన్నై / తిరువణ్ణామలై: భాషా వారసత్వం అనేది ఒక ప్రాంతం యొక్క చరిత్రకు మరియు సంస్కృతికి అద్దం పడుతుంది. మన పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య కేవలం సరిహద్దులు మాత్రమే కాకుండా, అనేక శతాబ్దాల నుంచి పంచుకుంటున్న మతపరమైన, సాంస్కృతిక సంబంధాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా, తమిళనాడులోని పుణ్యక్షేత్రాలు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవాలు కొలువైన క్షేత్రాలుగా ప్రసిద్ధి చెందాయి. అయితే, ఇటీవల తిరువణ్ణామలై (అరుణాచలం) వంటి ముఖ్యమైన పుణ్యక్షేత్రం వద్ద, తెలుగు మాట్లాడే భక్తులపై లేదా వారి భాషా వాడకంపై కొందరు వ్యక్తులు చేస్తున్న కొన్ని ఖండించదగిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

### ఆధ్యాత్మిక వారధిపై అడ్డుగోడ ఎందుకు?

అరుణాచలం పుణ్యక్షేత్రం దక్షిణ భారతదేశంలో అత్యంత పవిత్రమైన వాటిలో ఒకటి. ఇక్కడ ప్రతి పౌర్ణమికి, గిరిప్రదక్షిణ కోసం తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. తిరుపతి, శ్రీశైలం, కంచి, రామేశ్వరం వంటి క్షేత్రాలలో తెలుగు భక్తుల తాకిడి సర్వసాధారణం. అరుణాచలంలో, తెలుగు భక్తులు తమ పూజా కార్యక్రమాలను, మొక్కుబడులను తమ మాతృభాషలో (తెలుగులో) నిర్వహించుకోవడం సహజం. పక్క రాష్ట్రం నుంచి వచ్చిన భక్తులకు స్వాగతం పలకాల్సిన స్థానిక సమాజంలో, మిగతా..2లో

## రాజమౌళి వ్యాఖ్యలతో మత విశ్వాసాల మనోభావాలు దెబ్బతిన్నాయా?వారణాసి వేదికపై వివాదం




అక్షరవిజేత, ఎడిటర్ డా. బి అనిల్ కుమార్: వారణాసి సినిమా వేడుకలో దర్శకేంద్రుడు ఎస్.ఎస్. రాజమౌళి హనుమంతుడిపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. సాంకేతిక లోపాల కారణంగా వేదికపై ఏర్పడిన అసహనం నేపథ్యంలో ఆయన మాట్లాడిన కొన్ని వాక్యాలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై నెలకొన్న వివాదం, దాని ప్రభావం గురించి పరిశీలిద్దాం.

### అసలేం జరిగింది?

మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'వారణాసి' సినిమా టైటిల్ గ్లింప్స్ విడుదల కార్యక్రమం ఇటీవల రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగింది. ఈవెంట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తి, ప్రదర్శన ఆలస్యమైంది. దీనిపై అసహనానికి గురైన రాజమౌళి, తాను నాస్తికుడినని చెబుతూనే... "నాన్నగారు (విజయేంద్ర ప్రసాద్) హనుమంతుడు వెనక ఉండి నడిపిస్తారని అన్నారు. అయితే టెక్నికల్ లోపం వచ్చినప్పుడు, 'ఇదేనా నడిపించేది?' అని నాకు కోపం వచ్చింది," అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. అలాగే, హనుమంతుడిని తన స్నేహితుడిలా భావించే తన భార్యపై కూడా ఆ సమయంలో కోపం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. రాజమౌళి చేసిన ఈ వ్యాఖ్యలపై పలు హిందూ సంఘాలు, ముఖ్యంగా రాష్ట్రీయ వానరసేన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. సాంకేతిక లోపానికి దేవుడిని నిందించడం, హనుమంతుడి గురించి అనుచితంగా మాట్లాడటం హిందువుల ధార్మిక భావాలను తీవ్రంగా దెబ్బతీసిందని వారు ఆరోపించారు. రాష్ట్రీయ వానరసేన ప్రతినిధులు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో రాజమౌళిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. భవిష్యత్తులో ఎవరూ హిందూ దేవుళ్లపై ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నెటిజన్లు కూడా సోషల్ మీడియాలో రాజమౌళిపై మండిపడుతున్నారు. దేవుడిపై నమ్మకం లేదని చెబుతూనే, రామాయణ, మహాభారతం ఇతివృత్తాలను మిగతా..2లో

## అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోకండి: మావోయిస్టులకు బండి సంజయ్ పిలుపు



- ★ ఏ పార్టీ అధికారంలో ఉన్నా అర్బన్ నక్సలైట్లు పైరవీలు చేసుకుంటారని ఆరోపణ
- ★ అర్బన్ నక్సలైట్ల మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిరుగుతున్నారని విమర్శ
- ★ అర్బన్ నక్సలైట్లు దేశద్రోహులంటూ ఫైర్

## దేశానికి పెద్దన్నగా నరేంద్ర మోదీ సహకరిస్తే

# అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి

- తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరిన ముఖ్యమంత్రి
- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్న రేవంత్ రెడ్డి
- ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్న సీఎం





హైదరాబాద్: దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే మిగతా..2లో

## మహిళా స్వయం సహాయక

# బృందాలకు 600 బస్సులు



- ❖ తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు ఒక పూర్తి స్థాయి కార్యాచరణ మొదలుపెట్టింది.
- ❖ ఆర్టీసీ బస్సులకు యజమానులయ్యే అవకాశాన్ని ఇస్తోంది.
- ❖ తెలంగాణలోని మహిళా స్వయం సహాయక బృందాలకు మొత్తం 600 బస్సులు అందించనుంది.

హైదరాబాద్, నవంబర్, 18: తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ గ్రామీణ మహిళల సాధికారత కోసం మరో అద్భుతమైన మిగతా..2లో

## తిరుమలలో ఎడతెరిపి లేని వర్షం - భక్తుల ఇబ్బందులు

### తిరుచానూరులో ప్రారంభమైన కార్తిక బ్రహ్మోత్సవాలు
### శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు
### తిరుమలలో నేడు టీటీడీ అత్యవసర ధర్మకర్తల మండలి సమావేశం



తిరుపతి : తిరుమలలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. అల్పపీడనం ప్రభావంతో వేకువజామున మొదలైన వర్షం నిరంతరంగా పడుతోంది. మిగతా..2లో

## ఉగ్రవాదం నుంచి ప్రజలను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉంది

### షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో జైశంకర్ సందేశం
### ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించకూడదన్న జైశంకర్
### ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించకూడదన్న జైశంకర్



ఢిల్లీ భారత ప్రజలను ఉగ్రవాదం నుంచి రక్షించుకునే హక్కు దేశానికి ఉందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. రష్యాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో ఆయన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గట్టిగా మాట్లాడారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని సహించకూడదని ఆయన అన్నారు. ఉగ్రవాదం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించే ధోరణి ఉండకూడదని ఆయన తేల్చి చెప్పారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించరాదని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం అనేది మిగతా..2లో

## ఏపీలో ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా... యూనివర్సల్ హెల్త్ పాలసీని ప్రకటించిన ప్రభుత్వం



- ★ ఏపీలో ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ పాలసీ
- ★ వైద్య సేవల కవరేజీ రూ. 25 లక్షలకు పెంపు
- ★ పేద, ధనిక వర్గాలందరికీ ఈ పథకం వర్తింపు
- ★ గతంలోని వేర్వేరు ప్యాకేజీల విధానానికి స్వస్తి
- ★ రాష్ట్రవ్యాప్తంగా 1.63 కోట్ల కుటుంబాలకు మేలు

# మెదక్ మహాదేవాలయము చర్చ్ ట్రెజరర్ గా గంట సంపత్

### రెండోసారి కూడా విజయం





అక్షర విజేత మెదక్ మెదక్ మహాదేవాలయ చర్చి ఎన్నికల్లో ప్రజల విశ్వాసం, విశ్వాసులకు సేవ, హక్కుల పరిరక్షణ అనే మూడు ఆధార స్తంభాలపై కట్టుదిట్టంగా ముందుకు సాగిన గంట సంపత్ ప్యానెల్ ఘన విజయం సాధించడం ద్వారా మెదక్ చర్చి చరిత్రలో కొత్త అధ్యాయం రాసింది. ఈ ఎన్నికలు కేవలం ఓటు వేయడమే కాకుండా, చర్చి భావితరాల భవిష్యత్తును నిర్దేశించే కీలక సందర్భం కావడం విశేషం. ఈ ఎన్నికల్లో మొత్తం మూడు ప్యానెళ్లు బరిలోకి దిగగా, అందరికంటే ప్రజల ప్రేమను, విశ్వాసాన్ని దక్కించుకున్న సంపత్ మొత్తం మూడు గ్రూపులు 60 మంది సభ్యులు పోటీ చేయగా గంట సంపత్ ప్యానెల్ 20 సభ్యులకు గాను. 13 మంది సభ్యులు విజయం సాధించారు గంట సంపత్ తన నాయకత్వాన్ని మరోసారి ప్రజలకు గుర్తు చేశాడు. విశ్వాసులకు సమాన హక్కులు, చర్చి ఆస్తుల పరిరక్షణ, పారదర్శకతతో కూడిన పరిపాలన లక్ష్యాలుగా ముందుకు సాగిన ఆయనకు ఈ విజయం ఒక పెద్ద మద్దతు, భరోసా, బాధ్యతల సంకేతం. మెదక్ సి ఎస్ ఐ చర్చి దేశంలోని అతి పురాతన, ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాముఖ్యత గల చర్చిలలో ఒకటిగా నిలుస్తూ వస్తున్నది. ఇక్కడి ప్రతి నిర్ణయం, ప్రతి చర్య వేలాది క్రైస్తవ భక్తుల జీవితాలపై ప్రభావం చూపే స్థాయిలో ఉంటుంది. అలాంటి సందర్భంలో ఎన్నికలు జరగడం, వాటిపై ప్రజల స్పందన పెరగడం క్రైస్తవ సంఘం రాజకీయ చైతన్యానికి నిదర్శనం. ప్రచార సమయంలో విశ్వాసుల్లో విస్తృతంగా తిరుగుతూ వారి అభిప్రాయాలు తెలుసుకుని, చర్చి అభివృద్ధికి గట్టి కృషి చేస్తానని ఇచ్చిన హామీలు గంట సంపత్ పట్ల ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచాయి. ఇక ఈ ఎన్నికల ఫలితాల్లో ఆ నమ్మకం స్పష్టంగా కనిపించింది. చర్చి ఆస్తులను పరిరక్షించడం, అక్రమాలపై చెక్ వేయడం, ఆర్థిక వ్యవహారాల్లో పూర్తిస్థాయి పారదర్శకతను తీసుకురావడం కోసం గంట సంపత్ ఎన్నాళ్ళుగానో కృషి చేస్తూ ఉన్నారు. అదే ఆయనను చర్చి ప్రాపర్టీ ట్రెజరర్ స్థానానికి ప్రజల చేత మరింత బలంగా ఎన్నుకునేలా చేసింది. విశ్వాసులు ఆయనకు కేవలం ఓట్లు మాత్రమే ఇవ్వక, చర్చి ఆర్థిక వ్యవస్థ బాగుపడాలంటే సరైన, ధార్మికపరంగా నిబద్ధత గల నాయకత్వం అవసరమని చర్చి నిధులు సక్రమంగా వినియోగం కావాలి, చర్చి ఆస్తులను అక్రమ హస్తాల్లోకి వెళ్లకుండా కాపాడాలి, ప్రతి నిర్ణయంలో విశ్వాసుల భాగస్వామ్యం ఉండాలి ఇదే గంట సంపత్ లక్ష్యం. ఈ బాధ్యతను స్వీకరించిన ఆయన, యూనియన్ మాస్ సమావేశంలో చర్చి ప్రాపర్టీ ట్రెజరర్‌గా అధికారికంగా ఎన్నుకోబడటం చర్చి పరిపాలనా వ్యవస్థలో కీలక మలుపుగా నిలిచింది. మెదక్ చర్చి నిర్మాణాలపై, భూములపై, ఆస్తులపై వివిధ రకాల ఆక్రమణలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దూకుడు ధోరణితో పనిచేసే నిబద్ధత కల నాయకుడు కావాలని చాలా మంది కోరుకున్నారు. ఆ ఆశయానికి అనుగుణంగా సంపత్ ముందుకు రావడంతో విశ్వాసులు భారీ మెజార్టీతో ఆయన్ను గెలిపించారు. ఎన్నికల్లో పాల్గొన్న ఇతర ప్యానెళ్లు మంచి ప్రచారం చేసినప్పటికీ మిగతా..2లో

## డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు

# వైకుంఠద్వార దర్శనాలు

- అన్నమయ్య భవన్‌లో టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన వైకుంఠద్వార దర్శనాలపై కీలక చర్చ
- పరకామణి చోరీ కేసుపై మరో కేసు నమోదుకు తీర్మానం



మిగతాది 2లో

మొదటి పేజి తరువాయి

# రాజమౌళి వ్యాఖ్యలతో మత విశ్వాసాల మనోభావాలు దెబ్బతిన్నాయా?వారణాసి వేదికపై వివాదం

ఉపయోగించి సినిమాలు తీసి డబ్బు సంపాదించడం సరికాదని విమర్శిస్తున్నారు. 'బాయ్‌కాట్ వారణాసి' అనే హ్యాష్‌ట్యాగ్‌లు కూడా ట్రెండ్ అయ్యాయి.రాజమౌళి చేసిన వ్యాఖ్యలు తన వ్యక్తిగత నాస్తికత్వం మరియు ఆ సమయంలో కలిగిన భావోద్వేగ నిరాశ నుండి వచ్చి ఉండవచ్చు. అయితే, హిందూ దేవుళ్లకు ఉన్న ప్రాముఖ్యత, వాటిపై ప్రజలకు ఉన్న విశ్వాసం దృష్ట్యా, పబ్లిక్ ఫోరమ్‌లో ఆయన ఉపయోగించిన పదాలు పలువురి మనోభావాలను దెబ్బతీశాయి అనడంలో సందేహం లేదు. ఈ వివాదం, సినిమాపై భారీ అంచనాలు ఉన్నప్పటికీ, ఆ చిత్రానికి లభించే ఆదరణపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రాజమౌళి ఈ వివాదంపై ఎలా స్పందిస్తారనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# నితీశ్ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు, లోకేశ్... ఈ నెల 20న పాట్నాకు పయనం

ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని వచ్చిన ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాట్నా వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. 20వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో వారు పాల్గొని నితీశ్ కుమార్‌కు అభినందనలు తెలియజేయనున్నారు.

# మహిళా స్వయం సహాయక బృందాలకు 600 బస్సులు

స్కీమ్ ప్రవేశపెట్టింది. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ కింద, మహిళల స్వయం సహాయక బృందాలకు మొత్తం 600 బస్సులు అందించనుంది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళలు బస్సుల యజమానులుగా మారి, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించే అవకాశం లభిస్తుంది. ఇది మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని బలోపేతం చేస్తూ, గ్రామీణ పేదరిక నిర్మూలనకు కీలకంగా నిలవనుంది. ఈ స్కీమ్ ప్రకారం, ఒక్కో బస్సు ధర సుమారు రూ.36 లక్షలు. మహిళా బృందాలు రూ.6 లక్షలు ఇన్వెస్ట్ చేస్తాయి. మిగిలిన మొత్తాన్ని కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అందిస్తుంది. బస్సులు మహిళల యాజమాన్యంలో ఉంటాయి. కానీ, ఈ బస్సులను తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నడిపిస్తుంది. ప్రతి బస్సుకు నెలకు రూ.69,648 చెల్లిస్తుంది. ఇందులో రూ.19,648 ఆపరేషనల్ ఖర్చులకు, మిగిలినది లోన్ తిరిగి చెల్లింపునకు వాడతారు. ఇలా 7 సంవత్సరాలపాటు రిస్క్ లేకుండా స్థిర ఆదాయం లభిస్తుంది. కార్యక్రమం దశలవారీగా అమలవుతోంది. మొదటి దశలో 17 జిల్లాల్లో 151 మహిళా బృందాలు 151 బస్సులు పొందాయి. రెండో దశలో మిగిలిన 449 బస్సులు కొనుగోలు చేస్తారు. ఈ బస్సులు తెలంగాణలో అమలవుతున్న మహాలక్ష్మి స్కీమ్ కింద ఉచిత ప్రయాణాలకు సహాయపడతాయి. గ్రామీణ ప్రాంతాలకు మరిన్ని బస్సులు అందేలా చేస్తాయి. ఇది %=ుజ%ని ప్రైవేట్ బస్సులపై ఆధారపడకుండా, మహిళల యాజమాన్య బస్సులపై ఆధారపడేలా మార్చుతుంది. ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా రూ.5 కోట్లు కేటాయించింది.

# ఏపీలో ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా... యూనివర్సల్ హెల్త్ పాలసీని ప్రకటించిన ప్రభుత్వం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' అనే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టిందని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. ఈ విధానం ద్వారా పేద, ధనిక అనే తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల వరకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.5 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు బీమా సంస్థ ద్వారా క్యాష్‌లెస్ వైద్యం అందుతుందని, ఆపై అయ్యే ఖర్చును రూ.25 లక్షల వరకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరిస్తుందని వివరించారు. ఈ పాలసీతో రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ కింద వేర్వేరు ప్యాకేజీలు, రేట్లతో ప్రజలను గందరగోళానికి గురిచేశారని విజయ్ కుమార్ ఆరోపించారు. కానీ, కూటమి ప్రభుత్వం అన్నింటినీ ఒకే ప్యాకేజీ కిందకు తీసుకొచ్చి, అందరికీ ఒకే ప్రమాణాలతో నాణ్యమైన వైద్యం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లోని 31 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ మార్పుల వల్ల ప్రస్తుత లబ్ధిదారులకు ఎలాంటి నష్టం జరగదని, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల భద్రతకు కూడా ఢోకా లేదని హామీ ఇచ్చారు. పాలసీ నిర్వహణ కోసం రాష్ట్రాన్ని శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు జోన్-1గా, గుంటూరు నుంచి రాయలసీమ వరకు జోన్-2గా విభజించినట్లు చెప్పారు. "ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీతో ఏపీని దేశంలోనే ఆరోగ్య రోల్ మోడల్‌గా నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని విజయ్ కుమార్ అన్నారు.

# ఎర్రకోట బాంబు పేలుడు సహకుట్రదారు జసీర్‌కు 10 రోజుల 'ఎన్ఐఏ' కస్టడీ

(ఓవర్ గ్రౌండ్ వర్కర్)గా ఉంచాలని టెర్రర్ మాడ్యూల్‌లోని ఇతర సభ్యులు కోరుకున్నారు. కానీ, ఉమర్ మాత్రం నన్ను ఆత్మాహుతి బాంబర్‌గా మారేలా ఒప్పించేందుకు చాలా నెలలు ప్రయత్నించాడు" అని జాసిర్ వివరించాడు. అయితే వివిధ కారణాలతో జాసిర్ వెనక్కి తగ్గడంతో ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు.

మరో కీలక నిందితుడు అమీర్ రషీద్ అలీకి 10 రోజుల కస్టడీ

అంతకుముందు సోమవారం ఈ కేసులో మరో కీలక నిందితుడు అమీర్ రషీద్ అలీని కూడా 10 రోజుల కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. ప్రధాన నిందితుడు నబీకి ఆశ్రయం కల్పించడంతో పాటు, లాజిస్టిక్ సపోర్ట్ అందించినట్టు కోర్టుకు తెలిపింది. డాక్టర్ ఉమర్ నబీతో చిట్టచివరిగా మాట్లాడిన వ్యక్తిగా భావిస్తున్న అమీర్ రషీద్?ను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య దిల్లీ ప్రధాన జిల్లా-సెషన్స్ న్యాయస్థానంలో సోమవారం హాజరుపరిచారు. నిందితుడిని పదిరోజుల విచారణ నిమిత్తం అప్పగించాలని కోరగా న్యాయమూర్తి అంగీకరించారు. ఆత్మాహుతి బాంబర్‌గా మారిన నబీతో కలిసి అతడు కుట్ర చేసినట్లు ఆరోపిస్తూ ఎన్ఐఏ అధికారులు ఆదివారం అరెస్టు చేశారు. అలీని కశ్మీర్‌కు తీసుకువెళ్లి లోతుగా ప్రశ్నిస్తామని అధికారులు తెలిపారు. నవంబర్? 10న ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు.

### జసిర్ తండ్రి నిప్పంటించుకుని ఆత్మహత్య!

మరోవైపు ఎర్రకోట పేలుడు కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు జసిర్‌తోపాటు అతడి తండ్రి, డ్రైఫ్రూట్స్ విక్రేత బిలాల్ అహ్మద్ వనీని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఆయనను విచారించిన అనంతరం వదిలిపెట్టారు. అయితే, ఆదివారం ఆయన తనకు తాను నిప్పంటించుకోవడంతో తీవ్ర గాయాలు కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

# ఉగ్రవాదం నుంచి ప్రజలను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉంది

ఉమ్మడి ప్రాధాన్యంగా ఉండాలని సూచించారు. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా జైశంకర్ రష్యాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్‌సీవో సదస్సులో పాల్గొన్నారు. అంతకుముందు రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లవ్రోవ్‌తో ఆయన సమావేశమయ్యారు. ఇరువురు ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరిపినట్లు సమాచారం.

# అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోకండి: మావోయిస్టులకు బండి సంజయ్ పిలుపు

ఢిల్లీ :మావోయిస్టులు అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోవద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అర్బన్ నక్సలైట్లు పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల పర్యటనకు వచ్చిన ఆయన వేములవాడ ఏరియా ఆసుపత్రికి రూ. 1.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మావోయిస్టులు అర్బన్ నక్సలైట్ల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. వారి మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేక తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల చావుకు అర్బన్ నక్సలైట్లు కారణమని అన్నారు. అర్బన్ నక్సలైట్లు దేశద్రోహులని ఆయన మండిపడ్డారు. నక్సలైట్లు ఇప్పటికైనా తుపాకీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడానికి మరో నాలుగు నెలల గడువు మాత్రమే ఉందని అన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని ఆయన పేర్కొన్నారు.

# శబరిమలలో జనమేజనం..! భక్తులపై ఆంక్షలు

పథనంతిట్ట: ముందెన్నడూ లేనివిధంగా మండల పూజ ప్రారంభం నుంచే శబరిమలకు అయ్యప్ప భక్తులు

# భావోద్వేగాల సరిహద్దులు

మొదటి పేజి తరువాయి

కొందరు వ్యక్తులు కేవలం భాషా కారణంగా అసహనం వ్యక్తం చేయడం లేదా వారిపై ప్రతికూల వ్యాఖ్యలు చేయడం అనేది భారతీయ సంస్కృతికి మరియు సనాతన ధర్మానికి విరుద్ధం."దేవాలయాలు విశ్వ మానవుల కోసం ఉద్దేశించినవి. అక్కడ భాషకు, ప్రాంతానికి తేడా ఉండకూడదు. భక్తులందరూ ఒకటే. తెలుగు భక్తుల వ్యాఖ్యలను ఖండించడం, లేదా వారిని కించపరచడం అనేది మన సాంస్కృతిక బంధాలను బలహీనపరుస్తుంది." %-% ఓ ప్రముఖ ధర్మకర్త వ్యాఖ్య.

తెలుగు భాషా వారసత్వం: విడదీయరాని బంధం

చారిత్రక ఆధారాల ప్రకారం, తమిళనాడు మరియు తెలుగు రాష్ట్రాల మధ్య భాషాపరమైన, రాజరిక సంబంధాలు చాలా బలంగా ఉన్నాయి. ముఖ్యంగా:

### విజయనగర సామ్రాజ్యం:

ఈ సామ్రాజ్యం తెలుగు, కన్నడ మరియు తమిళ ప్రాంతాలపై పాలన సాగించింది. అనేక దేవాలయాల నిర్మాణం, అభివృద్ధిలో తెలుగు నాయకులు కీలక పాత్ర పోషించారు.

### నాటి పాటలు:

త్యాగరాజు, అన్నమయ్య వంటి వాగ్గేయకారుల కీర్తనలు, సాహిత్యం తమిళనాడులోని దేవాలయాల సంగీతంలోనూ, పూజా విధానాలలోనూ భాగమై ఉన్నాయి.

### సాహిత్య సంస్కృతులు:

తెలుగు మరియు తమిళ భాషా సంస్కృతులు ఎన్నో పదాలను, ఆచారాలను పంచుకున్నాయి.భాష అనేది ఒకరి భావోద్వేగాలను, భక్తిని దేవుడికి చేరువ చేసే సాధనం. ఒక భక్తుడు తన మాతృభాషలో దైవాన్ని ఆరాధించినప్పుడు, ఆ భక్తి మరింత బలపడుతుంది. ఆలయ ప్రాంగణంలో "తెలుగు మాట్లాడొద్దు" అని చెప్పడం లేదా అభ్యంతరం తెలపడం అనేది మతపరమైన స్వేచ్ఛను అడ్డుకోవడమే అవుతుంది.

సౌభ్రాతృత్వానికి పిలుపు

ఈ వివాదంపై ఇరు రాష్ట్రాల ప్రజలు విశాల దృక్పథంతో ఆలోచించాల్సిన అవసరం ఉంది. అతిథి దేవో భవ: తమిళనాడు ప్రజలు ఎప్పుడూ అతిథి మర్యాదలకు పేరుగాంచారు. తెలుగు భక్తులను అతిథులుగా కాకపోయినా, తోటి భక్తులుగా గౌరవించాలి. ప్రభుత్వ జోక్యం: స్థానిక అధికారులు మరియు దేవస్థానం పాలకమండలి ఈ విషయంపై దృష్టి సారించి, అలాంటి వ్యాఖ్యలు చేసేవారిపై తగిన చర్యలు తీసుకోవాలి. భక్తుల మధ్య ఎటువంటి భాషా వైషమ్యాలు లేకుండా చూడాలి.

### సామాజిక మాధ్యమాలు:

ప్రజలు, ముఖ్యంగా సోషల్ మీడియాలో, ఈ సున్నితమైన అంశంపై సామరస్యాన్ని పెంచే వ్యాఖ్యలు చేయాలి, విభేదాలు సృష్టించే వ్యాఖ్యలను ఖండించాలి.

పుణ్యక్షేత్రాలు అనేది భక్తులందరి ఉమ్మడి ఆస్తి. అక్కడ భాషా భేదాలను పక్కన పెట్టి, భక్తిని మాత్రమే ముందుంచాల్సిన అవసరం




ఉంది. తెలుగు ప్రజల పట్ల, వారి భాష పట్ల గౌరవాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకోవడమే ఈ రెండు గొప్ప సంస్కృతుల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

అరుణాచలం భాషా సరిహద్దులు దాటిన భక్తికి నిలయం

ఒక తెలుగు మిత్రుడి నుండి తమిళ సోదరసోదరీమణులకు విన్నపం

తమిళనాడు సంస్కృతి, భాష మరియు ఆతిథ్యం పట్ల తెలుగు ప్రజలకు అపారమైన గౌరవం ఉంది. తిరువణ్ణామలై (అరుణాచలం) శివక్షేత్రం, తమిళ ప్రజలకు ఎంత పవిత్రమో, అంతే పవిత్రంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు కూడా భావిస్తారు. ప్రతి పౌర్ణమికి, గిరిప్రదక్షిణ కోసం లక్షలాది మంది తెలుగు భక్తులు తమ రాష్ట్రాల నుండి వేల కిలోమీటర్లు ప్రయాణించి ఇక్కడికి వస్తుంటారు.అయితే, ఇటీవల కొందరు వ్యక్తులు ఆలయం చుట్టుపక్కల మరియు బస్సు స్టేషన్లలో తెలుగులో సూచిక బోర్డులు (%ాఅన్త్రఅం దీశ్శుతీఎం%) పెట్టడంపైనా, ఇతర సమాచారాన్ని తెలుగులో అందించడంపైనా అర్థం లేని అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ విషయమై తమిళ సోదరులకు స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాం.

1. సూచిక బోర్డులు ఎందుకు తెలుగులో ఉండాలి?

అరుణాచలం ఒక చిన్న ప్రాంతీయ పట్టణం కాదు. ఇది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తించబడిన ఒక ప్రధాన ధార్మిక కేంద్రం.

### ప్రాక్టికల్ అవసరం

తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ నుంచి ప్రయాణించి వచ్చిన భక్తులు, స్థలాలను, మార్గాలను, మరియు సౌకర్యాలను సులభంగా గుర్తించడానికి తెలుగు సూచిక బోర్డులు అత్యవసరం. కేవలం తమిళం, ఆంగ్లంలో మాత్రమే బోర్డులు ఉంటే, ఇక్కడికి మొదటిసారి వచ్చే భక్తులు ఇబ్బందులకు గురవుతారు. అతిథి మర్యాద "అతిథి దేవో భవ" అనేది మన భారతీయ సంస్కృతి. వేల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చిన భక్తులకు కనీస సౌకర్యం కల్పించడం, వారి భాషలో సమాచారాన్ని అందించడం అనేది ఆతిథ్యాన్ని గౌరవించడం అవుతుంది. ఇది తమిళ సంస్కృతి యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెబుతుంది.

### జాతీయ సమగ్రత

దేవాలయాలు ప్రాంతీయతకు అతీతం. భక్తుల సౌకర్యార్థం వారి భాషలో సమాచారాన్ని అందించడం అనేది రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో కూడా లక్షలాది మంది తమిళ భక్తులు వస్తారు. అక్కడ తమిళ భాషలో అన్ని సూచిక బోర్డులు, సమాచారం అందుబాటులో ఉంటుంది. దానిని మేము ఎప్పుడూ స్వాగతిస్తాము.

2 . బస్సుల పేర్లపై తెలుగు వాడకంపై అభ్యంతరం ఎందుకు?

కొందరు వ్యక్తులు, అరుణాచలం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే బస్సుల పేర్లను, అవి తెలుగు రాష్ట్రాలకు వెళ్లేవైతే, తెలుగులో రాయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసం?

### ట్రాఫిక్ మేనేజ్‌మెంట్:

చెన్నై, మదురై నుండి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, తిరుపతి లేదా హైదరాబాద్‌కు వెళ్లే బస్సుపై ఆ గమ్యస్థానం పేరు తెలుగులో ఉంటే, ఆ బస్సు ఎక్కాలనుకునే తెలుగు భక్తుడు దానిని వెంటనే గుర్తించగలుగుతాడు. ఇది సమర్థవంతమైన రవాణా నిర్వహణకు తోడ్పడుతుంది.

### ఇది స్థానిక భాష ఆధిపత్యం కాదు:

తెలుగులో పేరు రాయడం అనేది తమిళ భాషను కించపరచడం కాదు, లేక తెలుగు ఆధిపత్యాన్ని రుద్దడం అంతకంటే కాదు. ఇది కేవలం ప్రయాణీకుడి భద్రత మరియు సౌకర్యం కోసం తీసుకునే ఒక ఆచరణాత్మక నిర్ణయం మాత్రమే.

### 3. తమిళ భాషకు తెలుగు ప్రజల గౌరవం

తమిళం మరియు తెలుగు రెండూ గొప్ప ద్రవిడ భాషలు.

తెలుగు ప్రజలు ఎప్పుడూ తమిళ భాష యొక్క ఔన్నత్యాన్ని, చరిత్రను గౌరవిస్తారు. తమిళనాడులో తమిళ భాషకు ఉన్న ప్రాధాన్యత గురించి మాకు తెలుసు, దానిని మేము పూర్తిగా గౌరవిస్తాము. మా కోరిక కేవలం భక్తులుగా, అతిథులుగా మాకు కనీస సౌకర్యం కల్పించమని మాత్రమే. ఈ సూచిక బోర్డుల వాడకం కేవలం భక్తి మరియు సౌకర్యం కోసమే తప్ప, వేరే ఉద్దేశం లేదు. చివరిగా నేను చెప్పేది ఏమిటంటే అరుణాచలం అనేది అన్ని భాషల భక్తులు శాంతి మరియు భక్తితో కలవాల్సిన పవిత్ర స్థలం. భాషా భేదాలు మన భక్తి బంధాలను విడదీయకూడదు. దయచేసి ఈ అపోహలను పక్కన పెట్టి, తెలుగు సోదరులను స్నేహపూర్వకంగా స్వాగతించాలని కోరుతున్నాము. మన సంస్కృతి సౌభ్రాతృత్వాన్ని, సమైక్యతను ప్రోత్సహించాలని ఆశిస్తున్నాము.

# డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు వైకుంఠద్వార దర్శనాలు

మొదటి పేజి తరువాయి

వైకుంఠ ఏకాదశిపై టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 30 నుంచి 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థాన ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. మొత్తం 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్య భక్తులకే కేటాయిస్తామని తెలిపింది. దీంతో సామాన్య భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థాన (టీటీడీ) పాలక మండలి సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మొదటి మూడు రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 2 నుంచి 8 వరకు రోజుకు 15 వేలు రూ.300 దర్శన టిక్కెట్లు, 1000 శ్రీవాణి దర్శన టికెట్లు రెగ్యులర్ పద్ధతిలో కేటాయిస్తున్నట్లు చెప్పారు.

### డిసెంబర్ 30 నుంచి జనవరి 8వరకు వైకుంఠద్వార దర్శనాలు

భక్తులకు నేరుగా సర్వ దర్శనం : మొదటి మూడు రోజులకు ఈ-



డిప్ ద్వారా టోకెన్ల కేటాయింపు జరుగుతుందన్నారు. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు దర్శన టోకెన్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. డిసెంబర్ 2న డిప్ ద్వారా ఎంపికైన వారికి టోకెన్లు జారీ చేస్తామన్నారు. మిగతా రోజులకు జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు రోజుకు 15 వేల రూ.300 దర్శన టిక్కెట్లు, 1000 శ్రీవాణి దర్శన టికెట్లు రెగ్యూలర్ పద్ధతిలో కేటాయిస్తామన్నారు. పది రోజులకు 8 లక్షల మందికి దర్శనం చేయిస్తామని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. ఏకాదశి రోజున 75 వేలు, రెండో రోజు 78 వేలు, మూడో రోజు 68 వేల మంది దర్శనం చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. మిగతా రోజులు సర్వ దర్శనానికి నేరుగా భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు. శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లు : తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఫిబ్రవరి కోటా టికెట్లను భక్తుల సౌకర్యార్థం టీటీడీ ఈనెల 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. భక్తులు వీటిని బుక్ చేసుకోవచ్చు.

తిరుమలలో ఎడతెరిపి లేని వర్షం - భక్తుల ఇబ్బందులు

పరకామణి చోరీపై మరో కేసు: పరకామణిచోరీ ఘటనపై తిరిగి కేసు నమోదుచేయాలని టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం చేశారు. 900అమెరికన్ డాలర్లచోరీ కేసు వెనుక కుట్రదారులనుతేల్చేలా విచారణ జరగాలనితీర్మానించారు. లోక్‌అదాలత్‌లోరాజీ వెనుక కుట్రదారులనుతేల్చేలా విచారణ జరగాలన్నారు. గతంలోనమోదైన కేసు పరిధి పరిమితంగాఉండడంతో మరో కేసు నమోదుకునిర్ణయించారు. మరిన్నిచోరీలు, దుర్వినియోగాలదృష్ట్యా క్రిమినల్ కేసునమోదు చేయాలన్నారు. తిరుమలపోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమల రెండే ఘాట్? రోడ్డులో ప్రమాదం : మరోవైపు తిరుమలలో ఘాట్ రోడ్డులో ఓ వ్యక్తిపై రాయి పడటంతో గాయాలయ్యాయి. గత రాత్రి నుంచి వర్షం పడుతుండటంతో రెండో ఘాట్ రోడ్డులో బండరాళ్లు జారిపడ్డాయి. ఇదే సమయంలో తిరుపతి నుంచి తిరుమలకు రెండో ఘాట్ రోడ్డు మార్గం నుంచి వెళ్తున్న టీటీడీ ఒప్పంద ఉద్యోగి లోకేశ్?పై రాయి పడింది. అతను రోడ్డుపై పడి స్పృహ కోల్పోయాడు. సమాచారం అందుకున్న ఘాట్ సిబ్బంది అంబులెన్స్‌లో తిరుమల అశ్విని ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు.

# బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని ఈసీ నిరూపించుకోవాల్సిందే

మొదటి పేజి తరువాయి

'ఈసీ మౌనంగా సహకరిస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది'

'12 రాష్ట్రాలు/యూటీలలో ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై మేం పార్టీపరంగా సమీక్ష నిర్వహించాం. ఓటర్ల జాబితా సమగ్రత దెబ్బతినకుండా చూడటానికి మేం కట్టుబడి ఉంటాం. దీనిపై ఎలాంటి సందేహమూ అక్కర్లేదు. ప్రజాస్వామిక సంస్థలపై ప్రజలకు ఉన్న విశ్వాసం సన్నగిల్లుతున్న వేళ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఈసీ నిర్వహిస్తున్న తీరు చాలా బాధ కలిగించేలా ఉంది. ఈ తరుణంలో బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని వెంటనే నిరూపించుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. ఏ అధికార పార్టీకీ తలొగ్గకుండా, కేవలం భారత ప్రజలకు విధేయతగా ఉంటామని చేసిన రాజ్యాంగ ప్రమాణాన్ని ఈసీ గుర్తుంచుకోవాలి. ఓట్లచోరీకి పాల్పడేందుకు ఒక అస్త్రంగా ఎస్ఐఆర్ ప్రక్రియను బీజేపీ వాడుకుంటోందని మేం బలంగా నమ్ముతున్నాం. ఒకవేళ ఇలాంటి మార్గాన్ని ఈసీ ఎంచుకొని ఉంటే, ఈ వైఫల్యం పాలనాపరమైన అంశానికి పరిమితం కాదు. ఓ తప్పుకు ఈసీ మౌనంగా సహకరిస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది' అని ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.

ఒక్క తప్పుడు యత్నం జరిగినా వెలుగులోకి తెస్తాం : ఖర్గే

'ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాలు/యూటీలలో మా కార్యకర్తలు, బూత్ లెవల్ అధికారులు, జిల్లా/నగర/బ్లాక్ స్థాయి అధ్యక్షులు చాలా అప్రమత్తంగా ఉన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏ ఒక్క తప్పుడు ప్రయత్నం జరిగినా, మేం తప్పకుండా వెలుగులోకి తెస్తాం. బోగస్ ఓట్ల చేరికను అడ్డుకుంటాం. వాస్తవిక ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగిపోకుండా చూస్తాం. ప్రజాస్వామిక సంస్థలను దుర్వినియోగం చేసి ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించే యత్నాలను కాంగ్రెస్ అడ్డుకొని తీరుతుంది' అని ఖర్గే స్పష్టం చేశారు.

### బిహార్ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఆరోపణలు

ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష మహాగ‌ర్?బంధన్ కూటమికి ఘోర పరాజయం ఎదురైంది. రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాల్లో 202 స్థానాలు ఎన్‌డీఏ కూటమి ఖాతాలోకి వెళ్లాయి. మహాగ‌ర్?బంధన్ కూటమికి 35 సీట్లే వచ్చాయి. ఈ కూటమిలోని ఆర్‌జేడీకి 25 స్థానాలు, కాంగ్రెస్‌కు 6 స్థానాలు దక్కాయి. నవంబరు 14న ఈ ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బిహార్ ఎన్నికల ఫలితం తనను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. దీనిపై ఇండియా కూటమి లోతుగా సమీక్షిస్తుందని ఆయన వెల్లడించారు. పెద్దఎత్తున ఓట్లచోరీ జరగబట్టే బిహార్‌లో ఇలాంటి ఫలితం వచ్చిందని, దీనికి మాస్టర్ మైండ్‌లుగా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి, ఈసీ ఉన్నారంటూ కాంగ్రెస్ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.

### ఈ రాష్ట్రాల్లోనే ప్రస్తుతం ఎస్ఐఆర్




ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాలు/యూటీల జాబితాలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బంగాల్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్ ఉన్నాయి. వీటిలో నవంబరు 4న మొదలైన రెండో విడత ఎస్ఐఆర్ ప్రక్రియ, డిసెంబరు 4 వరకు కొనసాగనుంది. ఈ రాష్ట్రాల్లోని 51 కోట్ల మంది ఓటర్లకుగానూ 50.99 కోట్ల మందికి ఎన్యుమరేషన్ ఫామ్‌లను పంపిణీ చేశామని సోమవారమే ఈసీ వెల్లడించింది. ఈ ప్రక్రియ జరుగుతున్న తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో 2026 సంవత్సరంలోనే అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. అసోంలోనూ వచ్చే ఏడాదే ఎలక్షన్స్ జరగబోతున్నాయి. అందుకే ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా ఫోకస్ చేస్తోంది. ఎస్ఐఆర్ ప్రక్రియను ఎక్కడికక్కడ పర్యవేక్షించేలా పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేస్తోంది.

# మెదక్ మహాదేవాలయము చర్చ్ ట్రెజరర్ గా గంట సంపత్

మొదటి పేజి తరువాయి

ప్రజల నమ్మకం సంపత్ ప్యానెల్ వైపే ఎక్కువగా నిలిచింది. పాలనలో ప్రజల పాల్గొనడం, యువతను చర్చి వ్యవహారాలలో భాగస్వాములుగా మార్చడం, ప్రతి విశ్వాసికి చర్చి హక్కులు అందేలా చూడడం ు ఇవన్నీ ఆయన భవిష్యత్ ప్రణాళికల్లో ప్రధానాంశాలు. ఓటింగ్ రోజున చర్చి ప్రాంగణంలో పెద్ద ఎత్తున విశ్వాసులు తరలి వచ్చారు. ప్రతి వ్యక్తి ముఖంలో ఒకే ఆశ ు మన చర్చి మన హక్కులతో సాగాలి. ఈ సందేశాన్ని అత్యంత బలంగా నిలబెట్టిన ప్యానెల్‌గా సంపత్ టీం అవతరించింది. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సరికి సంపత్ అనుచరుల్లో ఆనందం వెల్లివిరిసింది. చర్చి గంటలు మోగాయి. "జై సంపత్" నినాదాలు వినిపించాయి. విశ్వాసులు పుష్పగుచ్ఛాలతో, ఆశీస్సులతో ఆయనను ఘనంగా అభినందించారు. ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్న నాయకుడి విజయం ఇది. విజయం అనంతరం గంట సంపత్ మాట్లాడుతూ ు "ఈ విజయం నాకు



మాత్రమే కాదు, మెదక్ చర్చి విశ్వాసులందరికీ. చర్చి ఆస్తులను కాపాడటానికి, విశ్వాసుల హక్కులను రక్షించటానికి నేను వెనుకాడను. పారదర్శకతతో, ధార్మిక విలువలతో పరిపాలన సాగిస్తాం. మీ విశ్వాసానికి ధన్యవాదాలు." అని చెప్పారు. ఆయన మాటల్లో కనిపించిన నమ్రత, ధర్మపరమైన నిబద్ధత విశ్వాసుల్లో ఆశలను మరింత పెంచాయి. మెదక్ చర్చి అమూల్య సంపద. ఈ ప్రాంతంలోని క్రైస్తవుల ఆత్మ విశ్వాసానికి ప్రతీక. విలువలతో ప్రపంచ ప్రసిద్ధిని సంతరించుకున్న ఆలయానికి ఉన్న గౌరవాన్ని కాపాడే బాధ్యత కొత్త నాయకత్వంపై ఉంది. చర్చి నిధులు కొత్త నిర్మాణాలు, సంరక్షణలో వినియోగం కావాలి. విద్య, వైద్య సేవల ప్రోత్సాహం, పేదలకు సహాయం వంటి సేవా కార్యక్రమాలను విస్తరించాలి. ఇవన్నీ సాధించడానికి శక్తివంతమైన, నిబద్ధత కల ట్రెజరర్ పాత్ర ఎంతో కీలకం. ఆ బాధ్యతను స్వీకరించిన సంపత్, అభివృద్ధి పథంలో చర్చి ముందుకు సాగేందుకు తన వంతు కృషి చేస్తాడని విశ్వాసులు నమ్ముతున్నారు. ఈ ఎన్నికలు ఓటు పెట్టిన వారి విజయమే కాదు, విశ్వాసం గెలిచిన సందర్భం. ప్రతి నిర్ణయం ప్రజలతో, ప్రజల కోసం. కొత్త విధానాలు రూపొందించి, పనుల్లో వేగం చూపిస్తూ, చర్చి చరిత్రలో అభివృద్ధి పేజీలను కొత్తగా రాయడానికి గంట సంపత్ సిద్ధంగా ఉన్నాడు. మెదక్ క్రైస్తవ సమాజంలో సేవచేయాలనే ఆయన సంకల్పం, ఈ విజయంలో ప్రజలు ఇచ్చిన విశ్వాసం కలిసి ఒక గొప్ప ప్రయాణానికి నాంది పలికాయి. ఇకపై మెదక్ చర్చి పరిపాలనలో పారదర్శకత వెలుగులు మరింత విస్తరించనున్నాయి. విశ్వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# ప్రభుత్వ యూనివర్సిటీలలో అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయండి

### టి.ఎస్.టి.సి.ఈ.ఎ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రాష్ట్రంలో ఉన్న 12 ప్రభుత్వ యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న 2817 అధ్యాపకుల (బోధన,బోధనేతర) పోస్టులను భర్తీ చేయాలని టిజిసిఎహ్ఈ చైర్మన్ కి, ఛాన్సలర్ (గవర్నర్) కి వినతి పత్రం పంపించారు. ఈ సందర్భంగా టి.ఎస్.టి.సి.ఈ.ఎ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా ఇప్పుడు అప్పుడు అంటూ కాలం వెళ్లదీస్తూ వస్తున్నారు. కానీ అధ్యాపకుల పోస్టుల భర్తీ మాత్రం కావడం లేదు. దీనితో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువే కళాశాలలో అధ్యాపకుల కొరతతో ప్రభుత్వ విద్యకు దూరం అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయా యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాం అని తెలిపారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన గోపాల్పేట్ విద్యుత్ శాఖ ఏఈ హర్షవర్ధన్ రెడ్డి

### 40 వేల రూపాయల డిమాండ్ ముందు 20,000 తీసుకుంటుండగా..!!

### రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న మహబూబ్నగర్ ఏసిబి అధికారులు



**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లిబీ :** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల కేంద్రంలోని ఓ అవినీతి చేప ఏసిపి అధికారులకు చిక్కిన ఘటన మంగళవారం 2 గంటలకు వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల ప్రకారం మండల కేంద్రంలో విద్యుత్ అసిస్టెంట్గా ఇంజనీరింగ్ ఎన్ హర్షవర్ధన్ రెడ్డి ఏదుల మండల కేంద్రానికి చెందిన ఓ రైతు దగ్గర ట్రాన్స్ఫారం మంజూరు కోసం 40 వేల రూపాయలు డిమాండ్ చేస్తూ 20వేల రూపాయలు ముందు ఇవ్వాలి. తర్వాత ట్రాన్స్ఫారం వచ్చిన తర్వాత మరో 20 వేలు ఇవ్వాలి అని ఒప్పందంలో భాగంగా మంగళవారం 2 గంటలకు 20వేల రూపాయలు రైతు నుండి డబ్బులు తీసుకుంటుండగా మహబూబ్నగర్ ఏసిబి అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. అతనిని రేపు నాంపల్లి కోర్టులో హాజరు పరచున్నట్లు మహబూబ్నగర్ ఏసీబీ డిఎస్పిసిహెచ్ బాలకృష్ణ తెలిపారు.

# షాద్ నగర్ ఎస్సై శరత్ కుమార్ బదిలీ




**అక్షర విజేత షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సి. శరత్ కుమార్ కు బదిలీ జరిగింది. శరత్ కుమార్ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి సైబరాబాద్ ఎస్ఓటి విభాగానికి బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా చాలా కాలం పాటు ఇక్కడ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శరత్ కుమార్ విధి నిర్వహణలో చురుకుగా కదిలే వాడని ఫిర్యాదులపై త్వరగా స్పందించేవాడని ఏసిపి లక్ష్మీనారాయణ స్థానిక సీఐ విజయ్ కుమార్ అతని సేవలను ప్రశంసించారు..


# నిజమైన కార్యకర్తలను గుర్తించండి:మాసాయిపేట మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్



**అక్షర విజేత మాసాయిపేట :** ప్రస్తుత తెలంగాణ రాజకీయ పరిస్థితుల్లో బీజేపీ మరింత బలపడాలంటే, పార్టీలో పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలను గుర్తించడం అత్యంత అవసరం.గత కొంతకాలంగా పార్టీ నిర్మాణంలో ఖద్దర్ బట్టలు వేసుకున్న నాయకులు, పదవులు ఉన్న వారు మాత్రమే ముందుకు వస్తున్న పరిస్థితి ఉంది. కానీ బీజేపీకి అసలు బలం గ్రామాలు, మండలాల్లో రోజు రోజుకూ శ్రమిస్తూ, పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న సామాన్య కార్యకర్తలదే.మాలాంటి నిజాయితీ గల కార్యకర్తలు పార్టీ అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షిస్తారు. అయితే కొంతమంది నాయకులు మాత్రం వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేసే పరిస్థితి కనిపిస్తోంది. ఈ వ్యవస్థ మారాలంటే, ముందుగ కార్యకర్తల కష్టాన్ని గుర్తించాలి, వారికి గౌరవం ఇవ్వాలి, వారికి అవకాశాలు కల్పించాలి. పార్టీ బలపరిచే దిశగా ఇది అత్యంత ముఖ్యమైన అడుగు స్థానిక ఎన్నికలో ఐనా బలపడుతది అన్ని వారు తెలిపారు.


# ఏమి చేతుల లింగా - ఏమి సేతురా ?





Sd/-
Dist. Collector
Nizamabad

To
The Executive Engineer, PR, Armoor for necessary action.
Copy submitted to the Special Chief Secretary to Government, Planning Department, Telangana State, Hyderabad for favour of kind information.
Copy to the Sri.V. Prashanth Reddy, Hon'ble Minister for Roads & Buildings, Legislative Affairs and Housing, Govt. of Telangana Hon'ble and MLA Balkonda A/c for information.
//Attested//
Chief Planning Officer
Nizamabad.



### కక్కా లేక మింగ లేక " అడ కత్తేర లో పోకవక్కల " నలిగి పోతున్న కుల సంఘాలు

**అక్షరవిజేత,ఆర్మూర్ :** గత బి. ఆర్. ఎస్ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు హడావిడిగా ఆయా కూల సంఘాల భవనాల నిర్మానాలకు ఇచ్చిన ఉత్తర్వ్యులు రద్దు కావడంతో బాల్కొండ నియోజిక వర్గంలోని పలు కుల సంఘాల్లో చిచ్చు రగులుతుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గం లో అనేక గ్రామాల కుల సంఘాల భావన నిర్మానాలకు " ప్రత్యేక అభివృద్ధి సంక్షేమ నిధుల " పేరుతో ఎన్నికలకు ముందు బాల్కొండ ఎమ్మెల్యే హడావిడిగా బాల్కొండ నియోజకవర్గం లోని పలు గ్రామాలల్లోని వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలకు ఒక్కో సంఘానికి 3 నుండి 4 లక్షల రూపాయల వరకు భవన నిర్మాణలకు ఆర్థిక ఆర్థిక సహాయం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వ్యులైన 105/ఎస్. డి. ఎఫ్ / బి. యాల్ కె / ఏం. ఎల్. ఏ / పి. ఎల్. జి -1 / 2023,తేదీ 30-09-2023, ద్వార రూ, 650.50 " లక్షల రూపాయల తో ప్రత్యేక అభివృద్ధి సంక్షేమ నిధుల " పూర్వపు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉత్తర్వ్యు లను జరిచేశారు.దీంతో ఎన్నికల ముందు ఇచ్చిన ఉత్తర్వ్యులు చేతికి అందడంతో లబ్ది పొందిన ఆయా కులసంఘాల్లో ఆనందం వ్యక్తంమై ఆయా కుల సంఘాల వారు సంఘాల నిధులతో విందు చేసుకున్నారు.కాగా అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉత్తర్వులన్నీ రద్దు చేస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడంతో కుల సంఘాల్లోని అధ్యక్షులు, కార్యదర్శి, మరియు సంఘ సభ్యుల మధ్య వివాదాలు చోటు చేసుకుంటున్నాయి, అన్ని గ్రామాల్లోని కుల సంఘాల్లోని ఆయా సంఘాల బాధ్యత గల సంఘాల బాద్యులు ముందుండి ఏం. ఎల్. ఏ మాజీ మంత్రి వద్దకు వెల్లి ఆయా సంఘాలకు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు, మరో వైపు సంఘాల భవన నిర్మాణాలు జరిగక పోవడంతో సంఘాల్లోని మెజారిటీ సభ్యులు ఆయా సంఘాల బాద్యులైన అధ్యక్షులు కార్యదర్శులతో పాటు కోశాధి కారులు మీరే బాధ్యులని,సంఘ నిధుల నుండి ఖర్చు చేసిన రవాణా ఖర్చులతో పాటు విందు ఖర్చులు జుర్మానాగ సంఘానికి తిరిగి చెల్లించాలని మేజార్టీ సభ్యులు డిమాండ్ చేయడంతో ఆయా సంఘాల అధ్యక్షులు కార్యదర్శు లు, కోశాధికారులు కక్కా లేక మింగ లేక " అడ కత్తేర లో పోకవక్కల " నలిగి పోతు "ఏమి సేతురా లింగా - ఏమి చేతురా " అని లోలోపల కుమిలి పోతు న్నారు.కొన్ని సంఘాల్లోని బాద్యులు మా ప్రతినిధితో మాట్లాడుతూ మేము పోకడకు పోయి సంఘాల బవనాలకు నిధుల ఉత్తర్యులు తీసుక వస్తే మా మూతి పళు రాలిపోయే పరిస్థితి వసచ్చిందని దింతో అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని, పైగా " ఉత్త చేతుల ముండా - ఊర్కుండే రండా " అన్నట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేసారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి**

బాల్కొండ నియోజికవర్గం లోని వివిధ గ్రామాల్లోని కుల సంఘాల భవన నిర్మాణాలకై గత బి. ఆర్. ఎస్ ప్రభుత్వ హయంలో పూర్వాపు జిల్లా కలెక్ర్ రాజీవ్ గాంధీ హనుమంతు " ప్రత్యేక అభివృద్ధి సంక్షేమ నిధుల " ఉత్తర్యులను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర నేషనల్ యూత్ ప్రాజెక్టు, యునై టెడ్



నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనై జేషన్,దక్షిణ ఆస్యమైత్రి సదస్సు చైర్మన్ వి. సత్య గౌడ్ సెక్రెటరీ బి.ఆర్ నర్సింగరావు మంగళ వారం రోజు ముఖ్య మంత్రి కీ పత్రిక ప్రముఖంగా విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ జిల్లాలో బాల్కొండ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో వివిధ కుల సంఘాల ప్రతినిధులు మరియు సభ్యుల మధ్య వివాదం రగులు కుంటుందని వెంటనే గతంలో మంజూరైన నిధులు తిరిగి పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# యాంటీ డ్రగ్స్ సోల్జర్లుగా మారాలి

### షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ.

### పోలీస్ స్టేషన్ లో సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ.

### పోలీసు సిబ్బందికి ఏసిపి లక్ష్మీనారాయణ కీలక సూచనలు.

### డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని పోలీసులకు పిలుపు.





**అక్షర విజేత షాద్నగర్ :** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే అందరి లక్ష్యమని సమాజంలో ప్రమాదకర మత్తు పదార్థాల విష వలయం నుండి యువతీ యువకులను ప్రజలను వీటి బారి నుండి తప్పించేందుకు ప్రతి పోలీసు యాంటీ డ్రగ్స్ సోల్జర్లుగా మారి విధి నిర్వహణలో చాక చక్యంగా వ్యవహరించాలని షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎస్. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో పట్టణ సీఐ విజయకుమార్ నేతృత్వంలో మత్తు పదార్థాల నిషేధానికి ఏసిపి లక్ష్మీనారాయణ పోలీసు సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది తమ విధినిర్వహణలో మత్తు పదార్థాల వినియోగంపై చకచక్యంగా వ్యవహరించి ఎప్పటికప్పుడు ఈ సమాచారాన్ని బాధ్యతగా ఉన్నతాధికారులకు చేరవేయాలి అన్నారు. డ్రగ్స్ ను నిషేధించడం నివారించడం ప్రధాన బాధ్యతగా ఉండాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు, యువత డ్రగ్స్ దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి యువత భాగస్వామ్యం కావాలన్నారు. విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు, ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, తరలించినా సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్రహిత సమాజంతో రాష్ట్రంలాగే దేశం ఉన్నతంగా ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్స్ సోల్జర్గా మారాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అందరూ కలిసి డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేశారు..

# రాజశేఖర్ హత్య కేసులో మరో నిధితుడు గణేష్ అరెస్ట్

### షాద్ నగర్ ఏసిపి ఎస్. లక్ష్మీనారాయణ వెల్లడి.

### మొత్తం ఎనిమిది మంది నిందితుల అరెస్టు - రిమాండ్.

### నేరస్తులను ఎవరినైనా ఉపేక్షించేది లేదు.

### మీడియా ముసుగులో ప్రధాన నిందితుడు కాగుల వెంకటయ్య.

### గురువు ముసుగులో శిష్యులను హత్యకు వాడకం.

### కేసు త్వరగతి విచారణలో చురుకైన పాత్ర పోషించిన సిబ్బందికి అభినందనలు.

### సీఐ విజయకుమార్, ఎస్ఐలు శరత్, సుశీల తదితర సిబ్బందికి ప్రశంసలు.

**అక్షర విజేత షాద్నగర్ :** ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళితుడు ఎర్ర రాజశేఖర్ హత్య కేసులో మరో నిందితుడినీ షాద్ నగర్ పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. మంగళవారం షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ మరో నిందితుడు గణేష్ అరెస్టును ధ్రువీకరించారు. ఎర్ర రాజశేఖర్ హత్య కేసులో ప్రధాన నిందితుడు కాగుల వెంకటయ్యతో పాటు పత్తి శీను వద్దే నర్సింలు సోమ సురేష్ అలియాస్ సోమచ్ చందన్ కుమార్ బిజ్జు రాఘవేందర్ ఆవుల శ్రీకాంత్ కావుల రాములు లను నిన్న అరెస్టు చేసిన సంగతి విధితమే. అయితే తాజాగా మంగళవారం పరారీలో ఉన్న ఎనిమిదవ నిందితుడు గణేష్ ను సిఐ విజయ్ కుమార్ నేతృత్వంలో పలువురు సిబ్బంది గాలించి అతని అదుపులోకి తీసుకున్నట్లు స్పష్టం చేశారు. వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్య కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపి చట్టపరంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంటామని ఏసిపి లక్ష్మీనారాయణ వెల్లడించారు. అరెస్టుకు సంబంధించిన విషయాలను మీడియా వారిని అడగగా పలు విషయాలు వివరించారు. నిందితులను ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఈ కేసుతో సంబంధం ఉన్న అందరిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఈ హత్య కేసులో ఒక ఇన్నోవా మరొక టవేరా రెండు బైకులు ఒక సెల్ ఫోన్ కొంత నగదును పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

**మీడియా ముసుగులో ప్రధాన నిందితుడు.**

ఈ సందర్భంగా ఎర్ర రాజశేఖర్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కాగుల వెంకటయ్య మీడియా ముసుగులో జర్నలిస్టుగా చలామణి అవుతున్నాడని షాద్ నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. ప్రజా మలుపు దినపత్రిక ఐడి కార్డు అతని పేరిట లభించిందని ఎసిపి తెలిపారు. కాగుల వెంకటయ్య కొంత గురువుగా కూడా చలమణి అవుతు కొంతమంది శిష్యులను పోగు చేసుకున్నాడని వారి ద్వారా కొంతమందిని సమీకరించి తన



హత్య కుట్రకు కొందరీని వాడుకున్నారని వారందరినీ ఇప్పుడు అరెస్టు చేసినట్లు ఏసీపి తెలిపారు. సంఘంలో పెద్ద మనుషులుగా చలామణి అవుతూ ఇలాంటి వికృతి కార్యకాలపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా పెడదామని ఏసిపి తెలిపారు. అదేవిధంగా మీడియా ముసుగులో ఫేక్ ఐడి కార్డులతో జర్నలిస్టులుగా చలామని అయ్య వారిపై కూడా దృష్టి సారిస్తామని దీనిపై తమకు కొంతమంది సీనియర్ జర్నలిస్టులు ఫిర్యాదులు చేశారని వాటిని కూడా పరిశీలిస్తున్నామని త్వరలోనే నకిలీ మీడియా ప్రతినిధులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

**సిబ్బంది పనితీరు పై అభినందనలు.**

ఎంతో సంచలనం సృష్టించిన ఎల్లంపల్లి గ్రామ దళితుడు ఎర్ర రాజశేఖర్ హత్య కేసులో కీలకంగా వ్యవహరించిన షాద్ నగర్ పోలీసులు సీఐ విజయ్ కుమార్, ఎస్సైలు సుశీల, శరత్ కుమార్ మరి కొంతమంది సిబ్బంది పనితీరు ప్రశంసిస్తూ వారికి ఉన్నతాధికారుల చేతుల మీదుగా రివార్డులు అందజేస్తామని తెలిపారు..

# 24గంటల్లో ముఖ్యమంత్రి స్పందించాలి

### షాద్ నగర్ కుల దురహంకార హత్యపై స్పందించకుంటే కార్యాచరణ.

### షాద్ నగర్ న్యాయవాది దానక్క సంగమేశ్వర్ అల్టిమేటం.

### దళిత బాధిత కుటుంబానికి అండగా నిలబడతాం.

### న్యాయం జరగకపోతే రేపు కార్యాచరణ ప్రకటిస్తాం.

**అక్షర విజేత షాద్నగర్ :** కుల వివక్షతో దళితుల మీద చెయ్యి వేయాలంటే దడ పుట్టించేలా చేయడానికి సిద్ధంగా ఉన్నామని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ న్యాయవాది, రాజకీయ యువ నాయకులు దానక్క సంగమేశ్వర్ స్పష్టం చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన కోరుకుంటూ ఎల్లంపల్లి గ్రామ దళితుడు ఎర్ర రాజశేఖర్ కుల దురహంకార హత్యకు బలైన నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఒక దళితుడినీ సభ్య సమాజం తలోదించుకునేలా అగ్రకులస్తులు కొందరు హత్య చేసి శవాన్ని దహనం చేస్తే ప్రభుత్వం బాధ్యతాయుతంగా పరిటాల జారీ చేయకపోవడం స్థానిక ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు మాట్లాడకపోవడం విచారకరమని సంగమేశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు. షాద్ నగర్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 24 గంటల్లోగా స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమ కార్యచరణను రూపొందిస్తామని ఇక దళితులపై చూడడానికి కూడా దడ పుట్టే విధంగా చేస్తామని హెచ్చరించారు. ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదా అని సంగమేశ్వర్ ప్రశ్నిస్తున్నారు. సంఘటన జరిగి ఇన్ని రోజులు గడుస్తున్న ప్రభుత్వానికి సంబంధించిన ప్రకటన రాకపోవడం పట్ల దళితులపై ఈ ప్రభుత్వానికి ఎంత చిన్న చూపు ఉందో అర్థం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా వెంటనే ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించాలని రాజశేఖర్ హత్యతో సంబంధం ఉన్న కొంతమంది పోలీస్ శాఖలో వహించిన నిర్లక్ష్యం పట్ల చర్యలు వెంటనే చేపట్టాలని లేకపోతే దళిత సంఘాలు దళిత ప్రజా మేధావులు అన్ని వర్గాలు కలిసి అవసరమైతే పెద్ద ఎత్తున పోరాటాలు మలిచేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. రాజశేఖర్ హత్య విషయంలో పోలీస్ శాఖలు కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించాలని వారిపై కూడా చర్య తీసుకునే దాకా తాను పోరాటం విరమించబోనని సంగమేశ్వర్ తెలిపారు. 24 గంటల్లోగా ముఖ్యమంత్రి స్పందించాలని లేకపోతే రేపు తమ కార్యచరణ ప్రారంభం కాబోతుందని రేపు మీడియా సమావేశం పెద్ద ఎత్తున దళిత సంఘాలతో కలిసి ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు..



# రామాలయంలో రామలింగేశ్వర స్వామికి మహా అన్నపూజ







**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయులనాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో కొలువు దీరిన రామలింగేశ్వర స్వామి వారికి కార్తీక మాసంలో మాస శివరాత్రిని పురస్కరించుకొని స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అభిషేకం అనంతరం స్వామివారికి మహా అన్నపూజ కార్యక్రమం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్, శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూల శ్రీనివాస్ గౌడ్,బటిక స్వామి, మాదాసు మొగిలి, మాదాసు అర్జున్, బూర రాజగోపాల్, దయ్యాల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి, మోటాపోతుల రాజన్న, గోరంట్ల రాజన్న గుప్తా, భక్తులు పసునుటి శంకర్, కటుకూరి అన్వేష్, బోళ్ల సదానందం, అయ్యప్ప మాలధారణ స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి







## యువత మత్తు పదార్థాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోరాదు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమాజానికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మత్తుపదార్థాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోరాదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం అనంత గిరిపల్లి తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రేసిడెన్షియల్ (బాలుర) పాఠశాల మరియు కళాశాల నందు శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన (నషా ముక్త్ భారత్ ) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించరాదని, పిల్లలు పెద్దలు ఈ విషయంలో బాధ్యతగా ఉండాలని, ఆయన పేర్కొన్నారు.మత్తు పదార్థాలు వాడటం వలన గుండె జబ్బులు అన్ని అవయవాలు పాడవటానికి కారణమవుతాయని, ప్రపంచం మిమ్మల్ని ఆరోగ్యవంతులుగా చూడాలన్న మత్తుపదార్థాల జోలికి వెళ్లకూడదని ఆయన అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకున్న, తీసుకున్నట్టు కనిపించిన సమాచారం ఇవ్వాలన్నారు. నిషేధిత పదార్థాలను తీసుకోవడం తప్పు ,జీవితం బాగుండాలంటే కష్టపడి చదువుకోవాలని, చదువు వదిలేసి మత్తుకు అలవాటు పడితే జీవితాంతం ఇబ్బందులకు గురికావలసి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, అందువల్ల క్రమశిక్షణతో, ఓపికగా చదువుకోవాలని, మంచి పౌరులుగా ఎదగాలని, చదువుతోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ నిషా యుక్త భారత్కార్యక్రమము పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, రాష్ట్రయువత డ్రగ్స్ రహిత రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆరోగ్యంగా ఉండాలన్నారు.విద్యార్థులకు ఎవరైనా ఏమైనా పదార్థాలు ఇచ్చినచో తీసుకోకూడదని, ఈ విషయాన్ని వారి పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు, ప్రధాన ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని, యువత చెడు అలవాట్లకు గురి కాకూడదని బానిస కావద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కహిత జీవన శైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడ కుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలుయ చేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణా ప్రభుత్వ సంకల్పం లో భాగస్వామిని అవుతానని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను విడుదల చేశారు . ఈ కార్యక్రమం లో జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరసింహారావు , సిబంది తదితరులు పాల్గొన్నారు.

# యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయి









## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**అక్షర విజేత, గణపురం :** యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఇల్లంద క్లబ్ లో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. యువత వివిధ పోటీల్లో పాల్గొని జిల్లా ప్రతిభను ఢిల్లీ స్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. జాతీయ యువజనోత్సవం సందర్భంగా యువత తమలోని ప్రతిభను ప్రదర్శించి కీర్తి పొందాలన్నారు.యువత తమ ప్రతిభను ప్రదర్శించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు.యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు యువతులు చేసిన జానపద నృత్యాలు అలరింపజేశాయి. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ, అవగాహనపై ఎంపీ, ఎమ్మెల్యే విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# 21 న జరిగే పిడిఎస్ యు ఖమ్మం జిల్లా 23వ మహాసభను విజయవంతం చేయండి

## పిడిఎస్యు ఖమ్మం జిల్లా ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్.

**అక్షర విజేత ఖమ్మం:-** ఈ ప్రెస్ మీట్ లో ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు కాకి భాస్కర్ అధ్యక్షులు తాళ్ళూరి వేణు పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని నవంబర్ 21వ తారీఖున జరగబోయే పిడిఎస్యు ఖమ్మం జిల్లా 23వ సభను జయప్రదం చేయాలని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు బలమైన విప్లవోద్యమ చరిత్ర లిఖించింది. ఉస్మానియా యూనివర్సిటీలో పురుడు పోసుకుని నేడు దేశవ్యాప్తంగా విస్తరించింది. మతోన్మాద చాందస్తులకు పాలకవర్గాలకు సింహ స్వప్నమై మెరిసింది. ఇది ఏర్పడిన దగ్గర నుండి విద్యార్థి సమస్యలతో పాటు నిరుద్యోగ, మహిళ, రైతాంగ, కార్మిక, ఆదివాసీల,దళితుల సమస్యల పరిష్కారంలో ముందు భాగంలో నిలిచింది. పి డి ఎస్ యు ఎంతోమంది డాక్టర్లను టీచర్లను న్యాయవాదులను ప్రజా ఉద్యమ నాయకులను తయారుచేసింది. సమ్మర్ క్యాంపు ల ద్వారా ఆదివాసి ప్రాంతాలను పర్యటించి, సర్వేలు నిర్వహించి,వారి సమస్యల పరిష్కారం కోసం గర్జించింది. ఈ క్రమంలోనే నిత్యనిర్బంధాలను ఎదుర్కొంది. కత్తుల వంతెన పై కవాతు చేసింది కాలం పెట్టిన ప్రతి పరీక్షలో పిడిఎస్యు తన ప్రత్యేకతను చాటుకున్నది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నక్సల్బరీ శ్రీకాకుళం, గోదావరి లోయ పోరాటాల సవ్వడిలో పేరను పొందింది. ఈ క్రమంలోనే అనేకమంది విద్యార్థి రతనాలను భౌతికంగా కోల్పోయింది. ఉస్మానియా అరుణతార జార్జి రెడ్డి ప్రగతిశీల విద్యార్థి ప్రియతమ నేత కామ్రేడ్ జే సి ఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి,కోలా శంకర్, చేరాలు,రంగవల్లి,స్నేహలత, రమణయ్య,వీరారెడ్డి, మధుసూదన్ రాజ్,మారోజు వీరన్న,సాంబన్న లాంటి ఎందరో తమ రక్త తర్పణతో బిగిపిడికిలి జెండాను సమున్నతంగా ఎత్తిపట్టారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ మోడీ గత 12 ఏళ్లుగా అవలంబిస్తున్న విధానాల వల్ల దేశంలో విపత్కర పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వీటిని వ్యతిరేకించిన విద్యార్థి సంఘాలను,ప్రజలను,బిజెపి మతోన్మాద కార్పోరేట్ విధానాలకు అనుగుణంగా వీరిపై రాక్షస నిర్బంధాన్ని ప్రయోగిస్తుంది.లేదంటే భౌతికంగా హతమారుస్తుంది తన పాసిస్టు రాజ్యాన్ని వేగవంతంగా నిర్మించే వైపు ప్రయాణిస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతుంది. విద్యారంగానికి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది. ఫీజు రియంబర్స్మెంట్ అడిగితే ముఖ్య మంత్రి అసహనం కోల్పోయి మాట్లాడుతున్న తీరు విద్యారంగానికి విఘాతం కలిగించే విధంగా ఉంది.




జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు నేడు పెరుగుతున్న అసమానతలు,పెట్టుబడిదారీ వ్యవస్థ వైఫల్యాలు,ఉద్యమాల ఆవశ్యకతను తెలియజేస్తున్నాయి. ఇట్లాంటి తరుణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎసు యు ఖమ్మం జిల్లా 23వ మహాసభలు ఖమ్మం కేంద్రంలో నిర్వహించుకుంటున్నాం. మహాసభకు ముందు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నాం ఈ మహాసభలలో సాధించిన విజయాలు భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకొని శాస్త్రీయ విద్యా విధానంపై బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించటం కోసం సభలు జరుపుకుంటున్న%శీ%.ఈ సభలను జయప్రదం చేయవలసిందిగా అన్ని వర్గాల ప్రజానీకాన్ని విద్యార్థులను కోరుతున్నాం. అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని పిడిఎస్యు ఆహ్వాన సంఘం కోరుతుంది. ఈ కార్యక్రమంలో . ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పొట్లపల్లి విప్లవ కుమార్ చిర్ర రవి కోలా లక్ష్మీనారాయణ గొర్రెపాటి రమేష్,పిడిఎసు యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకనపల్లి మస్తాన్,పిడిఎసు యు ఖమ్మం డివిజన్ కార్యదర్శి రాము,ఖమ్మం డివిజన్ఉపాధ్యక్షులుశ్రీకాంత్,అజయ్, భాను, పి వై ఎల్ జిల్లాఅధ్యక్షులుఉమాశంకర్,షబ్బీర్, నాగరాజు, సుభహాన్ తదితరులు పాల్గొన్నారు.




# ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** డివిజన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో గల పోస్ట్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ పోస్ట్ ఆఫీస్ పోస్టల్ అసిస్టెంట్ వడ్లకొండ శ్రావణ్ కుమార్ కోరారు. ఆయన విజేత ప్రతినిధితో మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో కొత్త ఆధార్ కార్డు ఉచితంగాతీయడంజరుగుతుందని, అప్డేట్ కోసం 75 రూపాయలు మాత్రమే వసూలు చేయడం జరుగుతుందని చెప్పారు. బయోమెట్రిక్, ఫోటో, ఫింగర్ ప్రింట్ ల కోసం కేవలం 125 రూపాయలు మాత్రమే చెల్లించి ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవచ్చని సూచించారు. అయితే మధ్యాహ్నం రెండు నుండి ఐదు గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# మాస శివరాత్రి సందర్భంగా కోటగుళ్లలో సత్యనారాయణ వ్రతాలు

## వేదపండితులకు పట్టు వస్త్రాల సమర్పణ సన్మానం





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ వ్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా వేద పండితులు శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. సత్యనారాయణ వ్రతం సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు బూరుగుపల్లి మఠం గంగాధర్, జూలపల్లి నాగరాజు కొలనుపాక భద్రయ్య లకు పట్టు వస్త్రాలను బహుకరించి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సాంస్కృతిక కళాబృందం





**అక్షర విజేత ,గణపురం :** గణపురంమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా సాంస్కృతిక సారథులు మైసయ్య, ఎర్రన్న కళా బృందం ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై మంగళవారం అవగాహన కల్పించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కళా బృందం సభ్యులు విద్యార్థిని విద్యార్థులకు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, 18ఏళ్లలోపు బాలికకు వివాహం చేస్తే శిక్షార్హులవుతారని అన్నారు. బాలికలు విద్యనభ్యసించడం ద్వారానే మెరుగైన భవిష్యత్తును పొందగలరని,ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావచ్చని అన్నారు.బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు.చిన్న వయసులో గర్భం దాల్చడం, తల్లీబిడ్డ ఆరోగ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఎవరికైనా బాల్య వివాహం గురించి తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం కళాకారులు 'బేటీ బచావో.బేటీ పడావో' కార్యక్రమ లక్ష్యాలు, బాలికల విద్య, ప్రాధాన్యతపై ఆట పాటల ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరా బేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, పీడి సరిత, దిల్షాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కడుపున రాక్షసి పుట్టింది

## బి అర్ ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య



**అక్షర విజేత గజ్వేల్ :** కేసీఆర్ కడుపున రాక్షసి పుట్టడం చాలా బాధాకరమని హరీష్ రావు గురించి మాట్లాడకపోతే కవితకు పొద్దు గడవడం లేదని జగదేవపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య కవితపై ఫైర్ అయ్యారు. మంగళవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు పై కవిత చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కవిత మాట్లాడిన తీరు సరికాదని ప్రజలు బీఆర్ఎస్ నాయకులు ఇబ్బంది పడ్డారన్నారు.పార్టీని ఉద్దేశించి మాట్లాడకపోవడం మంచిదని ఎవరిని సంతోష పెట్టడానికి అలా మాట్లాడుతుందో అర్థం కావడం లేదన్నారు.మెదక్ లో ఏడు స్థానాలు గెలిపించుకుని హరీష్ రావు జిల్లా ప్రజల గుండెల్లో ఉన్నారనీ జైలుకు వెళ్లడం ఎంపీగా గెలవకపోవడం కవిత కర్మ కాదా అని మండిపడ్డారు.ఆమె ఎవరు వదిలిన భానమో ప్రజలకు తెలుస్తుందని ఇప్పటికైనా హరీష్ రావును విమర్శించేలా మాట్లాడడం మానుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పార్టీ మాట్లాడుతుందని హెచ్చరించారు.కవిత వెంటనే పార్టీకి క్షమాపణ కోరాలని అడుగు వేస్తే పార్టీకి నష్టం వాటిల్లే విధంగా ఉండి కాంగ్రెస్ కు అనుకూలంగా ఉంటుందన్నారు. రేవంత్ తో వ్యాపారాల కోసం ఇలా చేస్తుందని అందుకే లేనిపోని విమర్శలన్నీ గుప్పించే పని ముందు పెట్టుకున్నారని అన్నారు. హరీష్ రావు పై చేసిన వ్యాఖ్యలకు కవిత బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్లో చెల్లని రూపాయి ఇక్కడ చెల్లుతుందా అని ఎమ్మెల్యే మాణిక్రావు ప్రశ్నించగా కేసీఆర్ కుమార్తెగానే కవితకు గుర్తింపు వచ్చిందని వారు అన్నారు.

# సాహితీ లోకం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** : శ్రీశైల మల్లికార్జున శతకము సీసము (83) తప్పులు జేయుచు తనతప్పు లేదని ఏమితెలియనట్లు యేడ్చు చుండు మంచివాడిని జూసి ముంచివేయగజూచు మసినిభూయుచుతాను మారె డందు పక్కవాడినిచూసి తిక్కవేషాలను వేయుచుండునువాడు విర్రవీగి తగవులన్ బెట్టుచు తానెంత యనుకుంటు కయ్యమునకివాడు కాలు దువ్వ తేటగీతి ముఖము ముందర మంచిగా ముచ్చటాడు కపట మనుషుల మార్చుట కదిలి రమ్ము శరణు శరణయ్య! కాపాడు శంకరయ్య! ధరణి శ్రీశైల మల్లయ్య! దండమయ్య ! బండి మల్లికార్జున్

## అశోక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

అశోక్ కుటుంబం రోడ్డున పడటం బాధాకరం

ముగ్గురు ఆడబిడ్డలకు ప్రభుత్వం అండగా నిలవాలి

16వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాకని బిక్షపతి



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన నర్సి అశోక్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం నాడు రాత్రి మరణించాడు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొగ్గుల సురేష్ 5000 రూపాయలు,ఎమ్మెస్ వెంకట్ 10000 రూపాయలు వారితోపాటు గ్రామస్తులు డి.కుమార్ 5000 రూపాయలు,హమాలి సంఘం నాయకులు 5000 రూపాయలు తమవంతు ఆర్థిక సహాయంగా అందించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ 16వ వార్డు అధ్యక్షులు డాకని బిక్షపతి మాట్లాడుతూ అశోక్ కుటుంబం చాలా నిరుపేద కుటుంబమని,తనకు ఎలాంటి భూమి గానీ ఆస్తులు గానీ ఏమీ లేవన్నారు.తనకు భార్య యాదమ్మ,ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని,మొదటి కూతురు దివ్య శ్రీ 7 సంవత్సరాలు,భవ్య శ్రీ 5 సంవత్సరాలు,మవ్య శ్రీ 4 సంవత్సరాలు ముగ్గురు ఆడపిల్లలు కావడంతో అశోక్ భార్య పిల్లలు రోడ్డు మీద పడే అవకాశం ఉందన్నారు.నాయకులు మానవతవాదులు ముందుకు వచ్చి తమకు తోచిన సాయం చేసి అశోక్ భార్య పిల్లలకు అండగా నిలవాలని వారు కోరారు.

## ఆంజనేయ స్వామి అభిషేకం చేసిన దీప దూప నైవేద్యం సంఘం



**అక్షర విజేత పెబ్బేర్ :** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో రాంనగర్ బాలాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామికి అభిషేకం మరియు శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతంవన బోజనాలు నిర్వహించడం జరిగింది ఇందులో బాగంగా అన్నదాత ఎర్ర శ్రీను. చేయించడం జరిగింది అందులో వనపర్తి జిల్లా దూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు పీవీ లక్ష్మీకాంతాచార్యులు ఉపాధ్యక్షుడు %ు%. నటరాజ్ మరియు ప్రధాన కార్యదర్శి ఎం.రవీందర్ రావు పలు సూగూరు లక్ష్మీకాంతాచార్యులు మరియు ప్రశాంత మరియు వెంకోబారావు శ్రీహరి మరియు మండల ఇన్చార్జిలు జిల్లా కార్యవర్గ సభ్యులు అర్చకులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది

## మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నిర్వహించటం

మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మారక ద్రవ్యాలపై ప్రతిజ్ఞ,అవగాహనా కార్యక్రమం

చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం




**అక్షర విజేత,చేవెళ్ల :** మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ఉద్యమంలా ప్రతీ ఒక్కరూ కదిలి రావాలని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం అన్నారు మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎస్.వెంకటేశం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ 2025. కు సంబంధించి పురపాలక సిబ్బంది మరియు మహిళా సంఘాల సభ్యుల చేత మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.గంజాయి,డ్రగ్స్,అక్రమ మద్యం,నాటు సారా అమ్మకాలు,రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని,మాదకద్రవ్యాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది,మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం దుండిగల్ మున్సిపల్ సిబ్బంది ప్రతిజ్ఞ



**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో “మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ 2025” కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించి, సమాజాన్ని డ్రగ్స్ ముప్పు నుంచి రక్షించడంలో ప్రతి ఒక్కరూ క్రియాశీల పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరించాలి, మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రగ్స్ విక్రయాలు, కొనుగోలు, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలను గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారాన్ని చేరవేయాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందని కమిషనర్ స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన “డ్రగ్స్ రహిత సమాజం” సంకల్పాన్ని సాధించడంలో అందరం భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్,వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేట్ బడ బూర్జువా ప్రభుత్వాలను గద్దె దించాలి పేదల రాజ్యాన్ని స్థాపించాలి

హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం

చేవెళ్లలో బస్సు జాతకు బోనాలు బతుకమ్మలతో ఘనంగా స్వాగతం

సిపిఐ బస్సు యాత్ర సభలో జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ

**అక్షర విజేత, చేవెళ్ల :** కార్పొరేట్ బడా పెట్టుబడిదారుల నాయకత్వంలో పనిచేసే కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించడానికి దేశంలోని లౌకిక ప్రజాస్వామిక శక్తులు ఏకం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశపద్మ పిలుపునిచ్చారు సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర బాసరలో ప్రారంభం అయ్యి నేడు చేవెళ్ల పట్టణానికి వచ్చిన సందర్భంగా బస్సు బృందం నాయకులకు ఘనంగా సిపిఐ చేవెళ్ల నియోజకవర్గం పార్టీ స్వాగతం పలికారు స్వాగతం పలికిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి టి రామకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ బీకేము జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య న్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల తదితరులు బస్సు బృందానికి స్వాగతం పలికారు బస్టాండు కూడలిలో జరిగిన సభలో పశ పద్మ మాట్లాడారు భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న తరుణంలో ఖమ్మం పట్టణంలో డిసెంబర్ 26న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు ఈ సభకు సిపిఐ శ్రేణులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు నాటి నిజాం నిరంకుశత్వం పాలనకు వ్యతిరేకంగా జాకీర్దారులకు వ్యతిరేకంగా జమీందారులకు వ్యతిరేకంగా పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు నాటి స్వతంత్ర పోరాటంలో విరోచిత పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది అని దేశంలో జరిగిన ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించిన పార్టీ సిపిఐ పార్టీ అని ఆమె కొనియాడారు 100 సంవత్సరాలు నిండిన ఎర్రజెండా అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండి పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో సిపిఐ నిరంతరం ప్రజాల తరఫున పోరాడుతున్నదని పేదలకు ఇండ్ల స్థలాలు కావాలని చేవెళ్ల పట్టణంతోపాటు అబ్దుల్లాపూర్ మెట్టు ప్రాంతంలో రెండు చోట్ల గుడిసెలు వేయించి పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సిపిఐ పార్టీది అని ఆయన పేర్కొన్నారు డిసెంబర్ 26న జరిగే భారీ బహిరంగ సభకు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజలను పెద్ద ఎత్తున కదిలిస్తామని దానికి సిపిఐ నాయకులు కార్యకర్తలు నిర్విరామంగా ప్రయత్నం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సభలో సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు మాట్లాడారు బస్సు యాత్ర బృందానికి పశ పద్మతో పాటు రాష్ట్ర నాయకులు.వలివుల్లా ఖాద్రి. నరేంద్ర. ఉప్పలయ్య. ఉన్నారు స్వాగతం పలికిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి కే శ్రీను పి సుధీర్ పాలమాకుల శ్రీశైలం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ బీకేఎంయు



జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షుడు సుధాకర్ బద్దం శివారెడ్డి రాజేందర్ గౌడ్ ఎఐటియుసి నాయకుడు శివ లలిత వెంకటమ్మ పెంటయ్యా ప్రజా సంఘాల నాయకులుపార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ధర్మశాస్త్ర శబరిమల అయ్యప్ప స్వామి మహా పాదయాత్ర



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మునిసిపల్ పరిధిలో పల్గుట్ట గ్రామ గురుస్వామి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి శబరిమల అయ్యప్ప సన్నిధి వరకు తలపెట్టిన మహా పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది ఈ సందర్భంగా గురుస్వామి నివాసులు మాట్లాడుతూ శ్రీ ధర్మశాస్త్ర శబరిమల అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మేము తలపెట్టిన మహా పాదయాత్ర విజయవంతంగా నిర్వహించామమని పలుగుట్టగ్రామ ప్రజల ఆశీస్సులతో మా గురుదేవుల దీవెనలతో శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కృపా కటాక్షములతో నాతోపాటు పాదయాత్రలో పాల్గొన్న స్వాముల సహకారంతో వివిధ గ్రామాలు నుండి వివిధ రంగాల నుండి ఆర్థికంగా సాయం అందించిన దాతల ప్రోత్సాలంతో ఈ మహా పాదయాత్ర ఈ సంవత్సరం ఎలాంటి అవంతరాలు ఎదుర్కాకుండా విజయవంతంగా పూర్తి చేసాము అని తెలియజేశారు శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామిని వేడుకుంటూ మా పలుగుట్ట గ్రామ ప్రజలను పాదయాత్ర చేసిన స్వాములకు మాకు సహకరించినటువంటి దాతలకు శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు ఈ సందర్భంగా చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ వారి కుమారులువిజయ కుమార్ గౌడ్ దయాకర్ గౌడ్ ధనుంజయ గౌడ్ పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసినటువంటి స్వాములకు ఈరోజు పవిత్ర పంబానది సమీపాన ఒక గ్రామంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించారు వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని స్వాములు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఊరెళ్ళా రాంప్రసాద్ స్వామి కందవాడ వెంకటేష్ గురు స్వామి నస్కల్ వెంకటేష్ గురు స్వామి పలుగుట్ట మహేందర్ గౌడ్ గురు స్వామి కృష్ణ స్వామి వెంకటయ్య స్వామి మురళి గౌడ్ స్వామి మల్లేష్ గురు స్వామి గుర్రంపల్లి శ్రీకాంత్ స్వామి పామేనా విష్ణు స్వామి శ్రీకాంత్ స్వామి శ్రీనివాస్ స్వామి చంద్రకాంత్ స్వామి చేవెళ్ల లక్ష్మణ్ సేట్ స్వామి గురు రాజ్ గౌడ్ స్వామి ఇబ్రహీంపల్లి విజయ్ స్వామి ఉమ్మంతాల మహేష్ స్వామి దోస్వాడ సాయినాథ స్వామి వరప్రసాద్ స్వామి సుశాంత్ స్వామి షాద్నగర్ శివ స్వామి నస్కల్ శ్రీశైలం స్వామి శివ స్వామి శివ స్వామి పెద్ద మంగళారం శ్రీనివాస్ గౌడ్ స్వామి రమేష్ స్వామి తలారం సుమన్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఎట్టకేలకు మిలిటెంట్ 'హిడ్మా 'ను రాజ్యం హతమార్చింది

సిపిఐ మావోయిస్టు హిడ్మాకు విప్లవ జోహార్లు.

ఈ బూటకపు ఎన్కౌంటర్ ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.

**అక్షర విజేత ఖమ్మం:-** సిపిఐ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు, ఆదివాసి ముద్దుబిడ్డ పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ హిడ్మా మరియు తన భార్యను మరికొందరిని పోలీసులు అరెస్టు చేశారు. దీనిని అత్యంత గోప్యంగా ఉంచి మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అతని కుటుంబం దగ్గరికి వెళ్లి లొంగిపోవాలని బిజెపి ప్రభుత్వం నాటకం ఆడింది. ఈ నాటకానికి ముందే వీరిని అరెస్టు చేశారు. ఇది అత్యంత గోప్యంగా ఉంచి ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మారేడుమిల్లి దగ్గర ఎన్కౌంటర్ జరిగినట్లుగా కట్టు కథలు అల్లినారు. ఈ బూటకపు ఎన్కౌంటర్నుసిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఎన్కౌంటర్ పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కార్యాలయంలో కామ్రేడ్ హిడ్మాకు ఖమ్మం జిల్లా కమిటీ నివాళులర్పించి, విప్లవ జోహార్లు అర్పించింది. సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ ఎన్కౌంటర్ ని తీవ్రంగా ఖండించారు. హత్యలతో



విప్లవోద్యమాన్ని అణచడం సాధ్యం కాదు అన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా, చట్ట వ్యతిరేకంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుంది. వందలాదిమంది ఆదివాసీలను, మావోయిస్టులని అనడం వందలాదిమంది ఆదివాసీలను మావోయిస్టులని హననం చేసింది. ఈ దారుణం అమిత్ షా, మోడీ ఈ దారుణానికి ఎందుకు పాల్పడుతున్నారు అంటే మధ్యభారతంలో 29 రకాల ఖనిజ సంపదలు ఉన్నాయి. అడవిని సంపదను అంతా కార్పొరేట్ పెట్టుబడుదారులకు సామ్రాజ్యవాద కంపెనీలకు ధారాధత్తం చేసే దాంట్లో భాగంగానే విప్లవోద్యమాన్ని అణచివేసే కార్యక్రమాన్ని చేపట్టారు. 2026 మార్చి కల్లా అంతమొందిస్తామని ప్రకటిస్తూ ఈ ఘాతకాలకు పాల్పడుతున్నారు. విప్లవకారులది ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమస్యలు ఆర్థిక సమస్యని పరిష్కరించకుండా విప్లవోద్యమాన్ని, దాని విధానాలను, దాని భావజాలాలని బూటకపు



ఎన్కౌంటర్ల తోటి, హత్యలతోటి అణచివేయటం ఎవరి తరం కాదు అన్నారు. కామ్రేడ్ హిడ్మాకు జోహార్లు అర్పించారు. పోలీసుల అదుపులో ఇంకా కొంతమంది ఆదివాసీలు మావోయిస్టులు ఉన్నారు. వీరిని భేషరతుగా విడుదల చేయాలి. లేదా వారిపై కేసులు ఉంటే కోర్టులో హాజరు పరచాలి. హిడ్మాకు జోహార్లు అర్పించారు. పోలీసుల అదుపులో ఉన్నవారిని ఎలాంటి ప్రాణహాన్ని తలపెట్టకుండా కోర్టులో హాజరు పరచాలి. ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు పాముల మోహన్ రావు, వివి రావు, సుబహాన్, రమేష్, ఉమాశంకర్, షబ్బీర్, మాధవరావు, బేతంపూడి నాగరాజు, మాధవరావు తదితరులు పాల్గొని నివాళులర్పించి ఎన్కౌంటర్ను ఖండించారు.

## పొగమంచు కారణంగా రాత్రి, తెల్లవారుజామున అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

వాతావరణ మార్పులు తీవ్రమైన పొగమంచు నేపథ్యంలో వాహనదారులకు జాగ్రత్త సూచనలు చేసిన ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వీలైనంతవరకు వాహనదారులు రాత్రి మరియు తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండా ఉండాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ప్రజలకు సూచించారు పొగమంచు కారణంగా రహదారులపై ఎదురు నుంచి వచ్చే వాహనాలు పాదచారులు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలు మానుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు అలాగే పొగమంచు ఎక్కువగా ఉన్న సందర్భాల్లో వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ వాహనాలను వేగంగా నడపకూడదని, శ్రద్ధగా మరియు నిదానంగా ప్రయాణించాలని సూచించారు తక్కువ వీక్షణ సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు పాదచారులు మలుపులు స్పష్టంగా కనిపించక ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి ఫాగ్ లైట్లను ఉపయోగించాల్సిందిగా తెలిపారు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవాలని ముఖ్యంగా బ్రేకులు లైట్లు టైర్లు సరిగా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేయాలని సూచించారు డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన



లక్ష్యమని ఎస్పీ తెలిపారు ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని అన్నారు

## చెరుకూరి నాగార్జునపై మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు..

అనుమోలు భాస్కరరావు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన టౌన్ సిఐ రమేష్..

నాగార్జునపై క్రైమ్ నెంబర్ 224/25 అండర్ సెక్షన్ 329(3)259(బి)351(2) బి ఎన్ యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు.

**అక్షరవిజేత, మధిర :** మధిర నియోజకవర్గ కేంద్రంలో సంచలనం కలిగించిన భూవివాదంపై ఎట్టకేలకు మధిర టౌన్ పోలీసు విచారణ చేపట్టి కేసు నమోదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. మధిర మున్సిపాలిటీకి చెందిన రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావుమధిర - విజయవాడ రోడ్ లోని 221 సర్వే నెంబర్లు 254.8 చదరపు గజాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, నా స్థలం వద్దకు నేను సెప్టెంబర్ 10వ తారీఖున వెళ్లి అక్కడ నా స్థలంలో ఉన్న పిచ్చి మొక్కలు పీకిస్తుంటే అక్కడికి పట్టణానికి చెందిన




చెరుకూరి నాగార్జునఅనే వ్యక్తి వచ్చి నా స్థలంలో నువ్వెవరివి మొక్కలు పెరగటానికి అని నన్ను బెదిరించి..ఇది నా స్థలం దీంట్లోకి వస్తే నీ సంగతి చూస్తా..? నీ అంతు తేలుస్తా..? నీకు దిక్కున్న కాడ చెప్పుకో అని నన్ను బెదిరించాడని రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అనుమోలు భాస్కరరావు ఫిర్యాదు మేరకు టౌన్ సిఐ రమేష్ విచారణ చేపట్టి అతనిపై క్రైమ్ నెంబర్ 224/5 అండర్ సెక్షన్ 329(3)259(బి)351(2) బి ఎం ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగినట్లు అనుమోలు భాస్కరరావు పేర్కొన్నారు. ఈ కేస్ కు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ కూడా అనుమోలు భాస్కరరావుకి పోలీసులు ఇచ్చినట్లు మీడియాకు తెలియజేశారు. ఇప్పుడు మధిరలో ఈ కేసు విషయం చర్చనీయంగా మారింది. ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే అట్టివారిపై ఈ విధంగానే చర్యలు ఉంటాయనేది పోలీసుల కేసు నమోదు చేయడంతో తేటతెల్లమైంది. ఈ భూ వివాదం మధిరలో గత రెండు సంవత్సరాల నుంచి నలుగుతున్న పరిష్కారం కాలేదు. అనేకమంది మధ్యవర్తిత్వం చేసినప్పటికీ పట్టు వదలని విక్రమార్కుడిలా నేను తప్పు చేయనిది ఎవరికి లొంగను భయపడను ఎవరికీ డబ్బులు ఇవ్వను అని ధైర్యంగా పోరాడి చట్టపరంగా అన్యాయానికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయించిన భాస్కరరావు గురించి మధిర పట్టణ ప్రజలు చెప్పుకుంటున్న వైనం..

# ఏసిఆర్ భృంగి జూనియర్ కళాశాల లో ఉల్లాసంగా ప్రెషస్ డే వేడుకలు













### విద్యార్థులకు ఉన్న ఏకైక ఆయుధం విద్య మాత్రమే

### ఫ్రెషస్ డే వేడుకలో పాల్గొన్న డాక్టర్ ఏ చంద్రప్రియ

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎసిఆర్ బృంగి జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఏ చంద్రప్రియ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. ఏ చంద్రప్రీయ మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్న ఏకైక ఆయుధం విద్య మాత్రమేనని సమయాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థులు నీట్, జేఈఈ లలో మంచి ర్యాంకుల సాధనే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు మాజీమంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఎల్లవేళలా తోడుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శివప్రసాద్, కుమారస్వామి, మహేందర్ రెడ్డి, రమాదేవి, శ్రీశైలం, స్వర్ణలత,శ్రీనివాస్, రహిమా, సుష్మిత, సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ బలపడేది కార్యకర్తల అంకితభావంతోనే

### ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పార్టీ బలపడేది కార్యకర్తల అంకితభావం ద్వారానే అని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన అర్బన్ నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిధి గా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరేలా బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ అంతర్గత క్రమశిక్షణ, ఐక్యత, ప్రజల్లో విశ్వాసం మరింత పెంచడంలో అందరు కలిసి పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగోల్లా లక్ష్మి నారాయణ, పోతంకర్ లక్ష్మి నారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు న్యాలం రాజు, బీజేపీ జిల్లా సెక్రటరీ జోతి, జిల్లా బీజేపీ మీడియా కన్వీనర్ పుట్ట వీరేందర్, బీజేపీ మండల అధ్యక్షులు తారక్ వేణు, ఆనంద్ రావు,ఇప్పకాయల కిషోర్, గడ్డం రాజు, కోడూరు నాగరాజు, భూపతి, అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గుల గోవర్ధన రెడ్డి దంపతులు స్వదేశ ఆగమనం



**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బొగ్గుల గోవర్ధన్ రెడ్డి వారి సతీమణి ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లి స్వదేశాగమనం చేస్తున్న శుభ సందర్భంగా వారికి కుటుంబ సభ్యులు అభిమానులు రక్తసంబంధికులు స్వాగతం పలుకుతున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి వారి సతీమణి వెంకటాపురం మాజీ సర్పంచి బొగ్గుల లక్ష్మి దంపతులకు కుటుంబ సభ్యులు యరమల శ్రీనివాస్ రెడ్డి, నారాయణమ్మ, వంశీ కుమార్ రెడ్డి(కెనడా) కర్నాటి సుధాకర్ రెడ్డి ఎర్రుపాలెం మండల కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్,మండల అధ్యక్షులు సుభాషిని, మహంతి( యు ఎస్ ఏ) తలపరెడ్డి సీతారెడ్డి, శ్రీలక్ష్మి, సాయి పూజిత,గగన్ శ్యామ్ రెడ్డి అమెరికా ప్రయాణం దిగ్విజయంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వస్తున్న ఆదర్శ దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# జీరో ఉన్న పీహెచ్ సీలు అబాస్ అటెండెన్స్ మొదలు పెట్టాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అబాస్ అటెండెన్స్ జీరో ఉన్న పీహెచ్ సీలు ఇప్పటికైనా అబాస్ అటెండెన్స్ మొదలు పెట్టాలని డిఎంహెచ్ఓ డా.రాజశ్రీ ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ లోని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా ఉపవైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులకు, సూపర్వైజర్ అధికారులు, వైద్య సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆరోగ్యంలో ఫార్మసీ అధికారులు అంతా ఏ రోజుది ఆ రోజు ఎంట్రీ చేయాలని అన్నారు. ప్రతి పీ ఎస్ సి లో అవుట్ పేషెంట్లుగా వచ్చిన రోగుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. మదర్ అండ్ చైల్డ్ ఆరోగ్యంలో భాగంగా గర్భిణీ స్త్రీల నమోదు 120 శాతం ఉండాలని అందులో మొదటి రెండవ గర్భిణీ స్త్రీల పరీక్షలను స్థానిక పి హెచ్ సీ వైద్యాధికారి చేయాలని తెలిపారు. మూడోసారి నాలుగోసారి గర్భిణీ స్త్రీల చెకప్?లను తప్పకుండా స్త్రీ వైద్య నిపుణుల చేత పరీక్షించాలని తెలియజేశారు. గర్భిణీ స్త్రీల నమోదులో అలసత్వం వహించే ఏఎన్ఎం లను ఆశా కార్యకర్తలపై నెలవారి లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాల్లో ప్రతి ఆశ కార్యకర్త అర్హులైన వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడే మహిళలను సమయానికి ఆరోగ్య మహిళ కేంద్రాలకు తరలించాలని తద్వారా వారికి అవసరమైన ప్రత్యేక ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలను పకడ్బందీగా నిర్వహిస్తూ 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఇమ్యూ నైజేషన్ సెషన్ చేసే ఒక రోజు ముందే టీకాల అర్హుల జాబితాను పీహెచ్సీలో ఫార్మసీ అధికారికి, మెడికల్ ఆఫీసర్ కు అందజేయాలన్నారు. పిహెచ్ సీ వైద్యాధికారులు పర్యవేక్షక అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ వారి వారి లక్ష్యల కను గునంగా పని చేయాలని ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్వేత, డి ఎం ఓ డాక్టర్ వెంకటేష్, డీఎస్ఓ డాక్టర్ నాగరాజు, పి సి పి ఎన్ డి టి పి ఓ డాక్టర్ సుప్రియ, డిపిఓ విశాల రాణి, డిడిఎం నారాయణ, డి హెచ్ ఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఒకటో టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు. ఈనెల 15న నగరంలోని సాయిరెడ్డి పెట్రోల్ పంపు వద్ద పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. నగరంలోని కోటగల్లికి చెందిన గుడెపు సంతోష్ మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడ్డాడు. అతనికి కౌన్సిలింగ్ నిర్వహించి మంగళవారం స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం జైలుకు తరలించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని, మొదటిసారి తాగి బండి నడిపితే రూ.10 వేల జరిమానా లేదా జైలు శిక్ష, రెండొవసారి రూ.15 వేల జరిమానా, జైలు శిక్ష లాంటి శిక్షలు ఉన్నందున ఎవరు కూడా మందు తాగి వాహనాలు నడుపవద్దని సూచించారు.

# కన్నుల పండువగా ఆకుతోట వారి రిసెప్షన్

### ఆత్మీయులు, అతిరథమహారథుల రాకతో రిసెప్షన్ సందడి









**అక్షర విజేత ఖమ్మం:-** సీనియర్ జర్నలిస్ట్ , టిజెఎఫ్ జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, అరుణ దంపతుల ప్రథమ పుత్రుడు అన్వేష్ తో విధిత ల వివాహ వేడుక అంగరంగ వైభవంగా శనివారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. కాగా అన్వేషణ , విధిత ల రిసెప్షన్ వేడుక ఖమ్మంలోని ఎస్సార్ గార్డెన్స్ లో రాత్రి అట్టహాసంగా జరిగింది. కనుల పండుగ జరిగిన ఈ వేడుకకు ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, కొండ బాల కోటేశ్వరరావు, వార్త రీజినల్ మేనేజర్ జెవి రత్నం దంపతులు, స్తంభాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, ప్రముఖ విద్యావేత్త పారుపల్లి ఉషా కిరణ్, రవి మారుత్ ,మాస్ లైన్ రాష్ట్ర నేత పోటు రంగారావు, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు పార నాగేశ్వరరావు, ఆకుల గాంధీ,మాజీ సోడా చైర్మన్ బి. విజయ్ కుమార్, జర్నలిస్టులు,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నేతలు, నగర ప్రముఖులు, ఆత్మీయులు , అతిరథమహారథులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అనారోగ్యంతో మరణించిన మల్లేశం కుటుంబానికి చేయూత

### యువతరం యూత్ నాయకులు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన మల్లేశం వయసు (25) అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. మృతునికి భార్య,ఆరు నెలల బాబు,తల్లి ఉన్నారు.తండ్రి గత కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న పల్లెపహాడ్ యువతరం యూత్ నాయకులు మల్లేశం కుటుంబాన్ని పరామర్శించి సుమారు రూ 5000 వేల విలువ గల 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.యువతరం యూత్ అధ్యక్షులు కొమ్ము నరేష్ యాదవ్ మాట్లాడుతూ.మల్లేశం మృతి కుటుంబానికి తీరని లోటు అని ఇంత చిన్న వయసులో అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరం అని అన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువతరం యూత్ నాయకులు నర్సింలు,శేఖర్,స్వామి,శేఖర్, రాజయ్య,బాబు,దుర్గయ్య, బిక్షపతి,అనిల్,శ్రీకాంత్, ఆంజనేయులు యాదగిరి,స్వామి, మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అవినీతి మండల విద్యాధికారి పై చర్యలు తీసుకోండి

### డీఈవో కు టీఎస్ యుటిఎఫ్ ఫిర్యాదు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** అవినీతికి అక్రమాలకు పాల్పడుతూ మహిళా ఉపాధ్యాయుల, ఉపాధ్యాయుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న మర్పల్లి మండల విద్యాధికారి అంజలయ్య పై చర్యలు తీసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వెంకటరత్నం, ఏ రాములు, బసప్ప లు మంగళవారం జిల్లా విద్యాధికారి శ్రీమతి రేణుకా దేవి గారికి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్పల్లి మండలం విద్యాధికారి అంజలయ్య మహిళా ఉపాధ్యాయుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ ప్రసూతి , వైద్య సెలవుల మంజూరులో అవినీతికి పాడుతూ, మహిళా ఉపాధ్యాయులు పనిచేసిన పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా నెలకు రెండు మూడు సార్లు సందర్శించి అక్కడ పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు మండల పరిధిలోని మధ్యాహ్న భోజన బిల్లుల మంజూరులో తీవ్ర అలసత్వాన్ని వహిస్తూ ఏజెన్సీ వారికి సకాలంలో బిల్లులు చెల్లించడంలో పూర్తిగా విఫలమయ్యారని గత సంవత్సరము అక్టోబర్ నుండి నేటి వరకు మండలంలోని చాలా పాఠశాలలకు మధ్యాహ్న భోజన బిల్లులు అందించలేదని, దీనిపై అడిగిన ప్రధాన ప్రజలను ఇబ్బందులకు ఉరిచేస్తున్నారని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వము ఎంపిక చేసిన పీఎంసీ పాఠశాలలకు నిధుల వినియోగంలోనూ క్రీడ సామాగ్రి కొనుటలో అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు .

# 69వ ఎస్ జి ఎఫ్ స్టేట్ లెవెల్ యోగ చాంపియన్షిప్ 2025-26 అండర్ 14 బాయ్స్ గర్ల్స్ మెరిట్స్ సాధించిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చిన్నారులు









**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** స్కూల్ గేమ్స్ ఫ్రేడియేషన్ జడ్పీహెచ్ఎస్. వెంచర్ల గ్రామం మండల్ రామయ్య గూడ డిస్టిక్ కరీంనగర్ లో 15 నవంబర్ 2025 నుండి 17 నవంబర్ 2025 స్టేట్ లెవెల్ యోగా ఛాంపియన్షిప్ నిర్వహించడం జరిగింది.ఇందులో రామకృష్ణాపూర్ పట్టణంలోని సమీక్ష ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో యోగాలో శిక్షణ పొందిన బిఎల్ ఆల్ఫాన్సా కాన్వెంట్ పాఠశాలకు చెందిన చిన్నారి ఎర్రవెల్లి సమీక్ష. అలాగే టిఎస్ మోడల్ పాఠశాలకు చెందిన బూర్ల సాయి తేజ. స్టేట్ లెవెల్ యోగ చాంపియన్షిప్ 2025-26 అండర్ 14 సిల్వర్ బ్రౌన్ మెరిట్స్ సాధించడం జరిగింది. ఎస్ జి ఎఫ్ డి ఈ ఓ మదినయ్య.ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎండి యాకూబ్. బిఎల్ ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ హెచ్ఎం సిస్టర్ బ్లేస్సి. టిఎస్ మోడల్ స్కూల్ హెచ్ఎం. యోగా కోచ్ మెర్సీ రాణి. పిల్లలను అభినందించడం జరిగినది.

# ఉమామహేశ్వర సేవా సమితిచే మహాదేవునికి అన్నపూజోత్సవం







**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలంలోని ధర్మ రావు పేట శివాలయంలో మాస శివరాత్రి పర్వదిన సందర్భంగా మహా దేవుడికి అన్నపూజోత్సవం ఉత్తరముఖ ఆంజనేయస్వామికి కార్తీక మాస చివరి మంగళవారం రోజునస్వామివారికిచందనాభిషేకం నూతన వస్త్రాలు, జిల్లేడు దండలు, తమలపాకు తోరణాలు సామూహిక చాలీసా పారాయణం కార్యక్రమాలు శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. శివాలయం ఆలయ అర్చకులు లంక అకిషన్ శర్మ గారు బిల్వార్చనతో పాటు పంచామృత అభిషేకాలు తదుపరి అన్న ప్రసాదంతో స్వామిని అలంకరించి నూతన వస్త్రాలు సమర్పించి భక్తులకు స్వామివారి దర్శనం చేపించడం జరిగిందని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు గ్రామస్తులు ఉత్తర ముఖ హనుమాన్ ఆలయ అర్చకులు బెనికి రాజేందర్ సేవ సమితి సభ్యులు వాల నర్సింగరావు, బేతి రవీందర్ రెడ్డి ,ఉపాధ్యాయులు బిల్ల రఘునాథరెడ్డి,మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు పోతుల విజేందర్, దూలం శంకర్,గందె ప్రకాష్, పనికల శివకృష్ణ, సింగం రాజ వీరు, గడ్డం చందర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధారం గ్రామంలో కార్తీక మాస శివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే జీఎస్సార్







**అక్షర విజేత,గణపురం :** గణపురం మండలంబుద్ధారం గ్రామంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసంలోని మాస శివరాత్రి సందర్భంగా నిర్వహించిన లక్ష బిల్వార్చన, రుద్ర హోమం పూజా కార్యక్రమాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఆలయ పురోహితుల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి,ప్రాంత ప్రజలు శాంతి, సమృద్ధి, అభ్యుదయం కలగాలని స్వామి వారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

# స్వేరోస్ నెట్వర్క్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**అక్షర విజేత ఖమ్మం:-** స్వేరోస్ నెట్వర్క్ పునర్నిర్మాణం లో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో బ్యూట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ దుర్గయ్య , రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య , రాష్ట్ర కమిటీ, ఖమ్మం జిల్లా సీనియర్ స్వేరోలు, మరియు ఖమ్మం జిల్లా ఇంచార్జి కృష్ణప్రసాద్ సూచనలతో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షుడి గా తగరం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గా ఇనపనూరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎక్కిరాల చలపతి, ఉమా, కోశాధికారిగా శ్రీశైలం, అధికార ప్రతినిధి గా వెంకట్రావు, జిల్లా కార్యనిర్వాహక సభ్యులుగా స్వర్ణ, రమణయ్య, సుధా, పవిత్ర, వెంకటేష్, గామయ్య, గోపీచంద్ తదితరులు ఎన్నికయ్యారు.

# కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు

జ్ఞానం పొందితే ఈశ్వరుణ్ణి పొందినట్లే

నెల రోజులపాటు అద్దాల మందిరం ఘనంగా అభిషేకాలు

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**అక్షర విజేత గజ్వేల్:** కార్తీక దీపోత్సవాన్ని చివరి మంగళవారం రోజు సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద కార్తీక దీపోత్సవాన్ని సంస్థ అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల రోజుల పాటు రామకోటి సంస్థ ఆధ్వర్యంలో ఉదయం సాయంత్రం మహా శివునికి కార్తీకమాసం అభిషేకాలు నిర్వహించామన్నారు. కార్తీకమాసం దీపారాధనకు,శివాభిషేకానికి చాలా శ్రేష్టమైన మాసం అని తెలిపారు. జనన మరణాల నుండి విముక్తి పొందడానికి పరమేశ్వరుని ఆశ్రయించాలన్నారు. జనన మరణాలు దేహానికే గాని జీవునికి కాదన్నారు. అజ్ఞానం పోవాలంటే జ్ఞానం రావాలి, జ్ఞానం పొందితే ఈశ్వరుణ్ణి పొందినట్లే అన్నారు.

# ప్రమాదవసత్తు కాలుజారి కింద పడ్డ గీత కార్మికుడు పొన్నం మొగిలి



**అక్షర విజేత, కమలాపూర్ :** కమలాపూర్ మండల పరిధిలోని శనిగరం గ్రామంలో గీతా కార్మికుడు పొన్నం మొగిలి తన గీతా కార్మిక వృత్తి లో భాగంగా తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడం జరిగిందని వెంటనే అక్కడ ఉన్న తన తోటి గీతా కార్మికులు అతనిని చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ కి తరలించారని గ్రామస్తులు తెలిపారు. గీత కార్మిక వృత్తి చేసుకునే తనకి ఇలా జరగడంతో తన కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. కావున ప్రభుత్వం నుండి తన కుటుంబానికి ఏదైనా సహాయం చేయాలని అతని కుటుంబ సభ్యులు, పలువురు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# అయ్యప్ప స్వాముల సామూహిక ఇరుముడి కార్యక్రమం లో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్





**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం లో జరిగిన సామూహిక ఇరుముడి కార్యక్రమం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారి, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కుసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు బెల్లం కొండ కిరణ్, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన ఆరుగురికి జైలు శిక్ష . . 14 మందికి జరిమానా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురికి జైలు శిక్ష విధంగా 14 మందికి భారీ జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ట్రాఫిక్ సిఐ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జాన్ ఎదుట హాజరుపరచగా 14 మందికి ఒకరికి 10 వేల చొప్పున మొత్తం రూ.1,41,000 జరిమానా విధించగా, రమేష్,షేక్ సల్మాన్ ,కుమ్మరపల్లి సాయికుమార్, నర్మల రాములు, మల్కాజి అనిల్, శంకర్ చౌహాన్ లకు వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సిఐ ప్రసాద్ తెలిపారు.

# మొబైల్ షాప్స్ ఓనర్స్ సంఘటితంగా ఉండాలి








పోలీసుల సూచనలు పాటిస్తూ కార్యకలాపాలు నిర్వహించాలి.

ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి.

ఇబ్రహీంపట్నం మొబైల్, యాక్సెసరీస్ ఎలక్ట్రానిక్స్ షాప్స్ అసోసియేషన్ సమావేశం

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం : -** ఇబ్రహీంపట్నం మొబైల్స్, యాక్సెసరీస్ ఎలక్ట్రానిక్స్ షాప్స్ అసోసియేషన్ సమావేశం మంగళవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్ లో నిర్వహించగా అసోసియేషన్ అధ్యక్షులు నాయిని మహేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, ముఖ్యఅతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజులు హాజరయ్యారు. సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..... ప్రతి వ్యాపారంలో వ్యాపారస్తులు, వివిధ షాపుల యజమానులు సంఘటితంగా ఉండడం అవసరం, ఇబ్రహీంపట్నం మొబైల్ ఆక్సిసరీస్, ఎలక్ట్రానిక్స్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం నిజంగా అభినందించదగ్గ విషయమని, మొబైల్ షాప్ సమస్యలపై పోలీసుల సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఒకరి ఆధార్ కార్డు పై ఆ వ్యక్తి కి తెలియకుండా వేరొకరికి అదే ఆధార్ కార్డుతో సిమ్ కార్డును కొంతమంది షాప్ఓనర్స్ డబ్బుకు ఆశపడి ఇవ్వడం జరుగుతుందని, ఆలా చేస్తే షాప్ యజమాని సైతం బాధ్యులు అవుతారని హెచ్చరించారు. దొంగ ఫోన్లను సైతం మొబైల్ ఫోన్ షాప్స్ యజమానులు లాక్ తీయడం, మొబైల్ నుండి అమౌంట్ డ్రా చేసి ఇవ్వడం షాప్ యజమానులు తెలియకుండనే సర్వీస్ ఇవ్వడం జరుగుతుందని ఇలాంటివి చేయకూడదని సూచించారు. దొంగ ఫోన్స్ అమ్మేవారు మీ వద్దకు వచ్చినప్పుడు జాగ్రత్తలు తీసుకొని మాకు తెలియజేయాలని అన్నారు. ఎస్సై నాగరాజు మాట్లాడుతూ... అన్ని షాపులలో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు అమర్చుకోవాలని, అందులో ఒకటి షాప్ లో లావాదేవీలు కవర్ అయ్యేటట్టు, మరొకటి షాప్ బయట రోడ్డు ప్రాంతం టవర్ అయ్యేటట్టు తప్పనిసరిగా అమర్చుకోవాలి అన్నారు, అలాగే అన్ని షాపుల వారు షాపుతోపాటు వ్యక్తిగతంగా కూడా ఇన్సూరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అధ్యక్షులు నాయని మహేష్ మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నంలో మా అసోసియేషన్ 2019లో ప్రారంభించామని, వినియోగదారునికి నాణ్యమైన మొబైల్స్ సేవలు అందించే వారికి మా అసోసియేషన్ అండగా ఉంటుందని అన్నారు. వినియోగదారులకు మంచి సర్వీస్ అందించడం, సరైన విధానంలో మాట్లాడడం, షాప్ ఉండే ప్రతి వస్తువు, మొబైల్ ఫోన్స్, స్పేర్ పార్ట్స్ గూర్చి ప్రతి షాప్ లో వివరించడం జరుగుతుందని, తెలిసి ఏ షాప్ ఓనర్ కూడా దొంగ ఫోన్లు కొనడం జరగదని తెలిపారు. స్పేర్ పార్ట్స్, రిపేర్ కు మొబైల్ షాప్ ఓనర్స్ అందరూ ఒకే నిర్ణీత ధర నిర్ణయించి అమ్మకాలు జరపాలన్నారు. కొంతమంది మార్వాడి వ్యాపారులు నాణ్యతలేని వస్తువులను తక్కువ ధరకు అమ్మడం వల్ల మా వ్యాపారానికి నష్టం వస్తుందని తెలిపారు. అనంతరం సభ్యులందరినీ సత్కరించి సభ్యత్వ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం సిఐ, ఎస్ఐలతో పాటు జర్నలిస్టులను కూడా శాలువాలతో సత్కరించారు. గంజాయి, డ్రగ్స్ ను అరికట్టడానికి అల్లంపల్లి సురేష్ పాడిన పాట అక్కడున్న అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సూరమోని సత్యానారాయణ, చెరుకూరి మహేందర్, అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎండి.సాజద్, ఉపాధ్యక్షులు రావుల యాదగిరి, విద్యాసాగర్, ట్రెజరీ రాము పలు షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో ఉత్తీర్ణత మరింతగా మెరుగుపడాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పదవ తరగతి వార్షిక ఫలితాలలో ఉత్తీర్ణత మరింతగా మెరుగుపడేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ పనితీరుపై ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెచ్.ఎంలతో కలెక్టర్ మంగళవారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఒక్కో కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల వారీగా నిర్వహణ తీరు, ఆయా బడులలో నెలకొని ఉన్న స్థితిగతులు, కొనసాగుతున్న బోధన తీరు, అవసరమైన సదుపాయాల కల్పన తదితర అంశాల గురించి చర్చిస్తూ దిశానిర్దేశం చేశారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెచ్.ఎం, ఏ.ఈలతో కూడిన కమిటీలు పాఠశాలను సందర్శించి, సమగ్ర వివరాలతో రూపొందించిన నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వీక్షిస్తూ, సమస్యల పరిష్కారం విషయమై సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు నమోదు అయ్యేలా ప్రతి పాఠశాలలో ప్రణాళికాబద్ధంగా విద్యను బోధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలకు విద్యార్థిని, విద్యార్థులు అందరూ క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా పర్యవేక్షణ జరపాలని, ఒకవేళ ఎవరైనా గైర్హాజరు అయితే, అదే రోజు సాయంత్రం లోపు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి పిల్లలను రెగ్యులర్ గా బడికి పంపాల్సిందిగా కోరాలన్నారు. వయోజన విద్య విషయంలోనూ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లాలో 59వేల మంది వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వీలుగా 5900 మంది విద్యా వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. ఒక్కో వాలంటీర్ 10 మందికి విద్యను నేర్పిస్తారని అన్నారు. పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న స్క్రాప్ ను నిబంధనలు పాటిస్తూ డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట ఫర్నీచర్ మరమ్మతులు చేయించాలని, ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు, విద్యుత్, నీటి వసతి వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. పెండింగ్లో ఉన్న సివిల్ వర్క్స్ ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని, ఇంటర్నెట్ సదుపాయం సమకూర్చుకోవాలని సూచించారు. తగిన పుస్తకాలతో లైబ్రరీ, రీడింగ్ కార్నర్ లు ప్రతి బడిలో ఉండాలని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజనం నిర్వహణలో లోటుపాట్లకు తావులేకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, భోజన ఏజెన్సీల నిర్వాహకులకు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు జరిపించాలన్నారు. మధ్యాహ్న భోజనం సరుకులు, ఆహార పదార్థాల నాణ్యతను ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులతో తనిఖీలు చేయించాలని సూచించారు. ప్రతి బడిలో కిచెన్ గార్డెన్ల నిర్వహణ సమర్ధవంతంగా జరగాలని అన్నారు. శత శాతం ముఖ గుర్తింపు విధానం(ఎఫ్.ఆర్.ఎస్) ద్వారానే ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు నమోదు జరగాలని, ఆధార్ కార్డు లేని విద్యార్థులను గుర్తించి వారికి బర్త్ సర్టిఫికెట్లు ఇప్పించి, ఆధార్ కార్డు కోసం దరఖాస్తు చేయించాలని, ప్రతి విద్యార్థికి సంబంధించిన అపార్ జెనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెచ్.ఎంలు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ, పాఠశాలల నిర్వహణ మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మేరా యువ భారత్ ఇందూరు ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్










**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఏక్ భారత్ - ఆత్మనిర్భార్ భారత్ " సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా మేరా యువ భారత్ ఇందూరు ఆధ్వర్యంలో వర్ని చౌరస్తా నుండి పాత కలెక్టరేట్ వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్య ధన్ పాల్ సూర్యనారయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు మనం దేశ నిర్మాణ శిల్పి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సంవత్సర వ్యాప్తంగా వారి 150వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని వర్ని చౌరస్తా నుండి పాత కలెక్టరేట్ వరకు నిర్వహిస్తున్న ఈ మహా ర్యాలీ కోసం ఒకచోట చేరడం ఎంతో గర్వకారణం అన్నారు. సర్దార్ పటేల్ మన స్వాతంత్ర్య పోరాటంలోనే కాదు, స్వతంత్ర భారత నిర్మాణంలోనూ ఆయన ఎంతో గొప్ప పాత్ర పోషించిన మహానుభావుడు అని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలను ఒక్క తాటిపైకి తెచ్చి, భారతదేశాన్ని ఏకీకృతంగా నిర్మించడం ఆయన చేసిన అపూర్వ సాహసం. అందుకే ఆయనను భారత ఐక్యతకు ప్రతీకగా ప్రపంచం గుర్తిస్తుందని అన్నారు. మన యువత ఈ మహనీయుని ఆలోచనలను, ప్రేరణను తమ జీవితంలో కలుపుకోవాలి. ఆయన చూపిన ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి ఈరోజు మనందరికీ అత్యంత అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, మేరా యువ భారత్ జిల్లా అధికారి షైలా బెలాల్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ , పోతంకర్ లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు, విద్యార్థులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జాతను జయప్రదం చేయండి.....




సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** ఖమ్మంలో డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ముగింపు ఉత్సవాలను జయప్రదం కోసం నవంబర్ 15న బాసరలో ప్రారంభమై, 24 వ తేదీన సోమవారం సూర్యాపేటకు వచ్చు జాతను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులను కోరారు. మంగళవారంలో జిల్లా కేంద్రంలో ధర్మభిక్షం భవనంలో జరిగిన కార్యవర్గ సమావేశం పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మ గాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..భారత గడ్డపై వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకుని దేశ స్వాతంత్రంలో ప్రాణ త్యాగాలు చేసి, అనేక ప్రజా సంఘాలను దేశవ్యాప్తంగా నిర్మించి వారి హక్కుల కోసం ముందుండి పోరాడి సాధించుకున్న చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ నిరంకుశ నిజాం సర్కారును తరిమి కొట్టి, తెలంగాణ కోసం నాలుగు వేల మంది అమరులై,10 లక్షల ఎకరాల భూమిని పంచి, 3000 గ్రామ స్వరాజ్యాలు సాధించిన పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. రాజాభరణాల రద్దు, భూసంస్కరణ చట్టాలు, 18 సంవత్సరాల ఓటు హక్కు, అందరికీ విద్య,వైద్యం కోసం పోరాటాలు చేసి సాధించుకొని, కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిందన్నారు. ఈ జాతలో జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్ రానున్నారు. వారికి ఘనమైన స్వాగతం పలికి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఎండి పాషా, రేగటి లింగయ్య, పెండ్ర కృష్ణ, దంతాల పద్మ రేఖ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకే డబల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వాలి : సిపిఎం

డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన సిపిఎం బృందం.

అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులను ప్రభుత్వమే పూర్తి చేయాలి - సిపిఎం పార్టీ డిమాండ్





అక్షర విజేత : వైరా మండలంలో గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎనిమిది గ్రామాల్లో నిర్మాణం పనులు పూర్తికాక వివిధ దశలోనే ఆగిపోయి ఉన్నాయని అట్టి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వమే నిర్మాణ పనులు పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని సిపిఎం పార్టీ వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం బృందం అసంపూర్తిగా మిగిలి ఉన్న బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను ప్రభుత్వ చేసి పేదలకు ఇవ్వాలని, భూమిలేని నిరుపేదలుకు, ఇల్లు లేని వారికి, వితంతు వికలాంగులకు ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అష్ణగుర్తి గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 45 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం జరిపిందని అవి నిర్మాణం పూర్తికాక వివిధ దశల్లో నిలిచిపోయాయని అన్నారు. అట్టి ఇండ్లకు ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లను ఈరోజు గ్రామ సభలో ఎమ్మార్వో చదివి వినిపించడం జరిగింది. లబ్ధిదారుల ఎంపిక పారదర్శంగా జరగలేదని ఇల్లు ఉన్నవారికి ఇల్లు మంజూరు ఇచ్చారని, ఎంపికలో నిరుపేదలు, వితంతువులుకు, వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వలేదని సభకు హాజరైన వితంతు మహిళలు ప్రజలు తాసిల్దార్ మరియు సిపిఎం బృందం దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ మంజూరైన జాబితాలో ఇల్లు ఉన్నవారు ఆర్థికంగా ఉన్నవారిని తప్పించి నిరుపేదలకు వితంతువులకు వికలాంగులకు ప్రాధాన్యత ఇచ్చి ఇల్లు మంజూరు ఇవ్వాలని తాసిల్దార్ మరియు ప్రభుత్వ అధికారులను వారు కోరారు. గ్రామంలో అర్హులైన నిరుపేదలు ఉన్నారని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇవ్వాలని వారు కోరారు.ఇల్లు మంజూరు అయిన వారు నిరుపేదలు కనుక మిగిలిన ఇండ్ల నిర్మాణ పనులను తమ సొంత డబ్బుతో నిర్మాణం జరిపే స్థితిలో వారు లేరని అన్నారు. ప్రభుత్వమే వెంటనే నిర్మాణం పూర్తిగా జరిపి పేదలకు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ముందుగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సిపిఎం పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. కొన్ని గృహాలు కు కిటికీలు, దర్వాజాలు, కొన్నింటికి ఫ్లోరింగ్ చేయలేదు కొన్నిళ్లకు ప్లాస్టింగ్ చేయలేదు, మరుగుదొడ్ల నిర్మాణం జరగలేదు. నిలిచిపోయిన నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. పూర్తికాక నిలిచిపోయిన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని అదేగాక రోడ్ల సదుపాయం సీసీ రోడ్డు నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం ,త్రాగునీటి వ్యవస్థ కరెంటు సరఫరా మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, గ్రామ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు చిత్తా రు నాగరాజు, మండల కమిటీ సభ్యులు చిత్తూరు లక్ష్మణ్ కిలారి శ్రీనివాసరావు బాజోజు రమణ, సొసైటీ మాజీ అధ్యక్షులు కోనెదెన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

నాలుగు లేబర్ కోడ్ లను రద్దయ్యేవరకు పోరాడుతాం.

పాలకవర్గం కార్మిక పక్షం వైపు ఆలోచన చేయాలి.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నంలో ఎస్.ఆర్ గార్డెన్ లో విజయవంతంగా తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర 4వ మహాసభలు ముగిశాయి. 130 మందితో రాష్ట్ర కమిటీ, 29 మందితో ఆఫీస్ బేరర్స్ ఎన్నిక జరిగింది. సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, మధ్యాహ్న భోజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్.వి.రమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను రాలరాస్తూ తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు పోరాడుతామని సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తెలిపారు. లేబర్ కోడ్ లకు రాష్ట్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీకి మద్దతుగా నిలిచాయని, యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర 4వ మహాసభలు మంగళవారం విజయవంతంగా ముగిసాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్ లో సోమవారం ప్రారంభమైన మహాసభలు రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి. మంగళవారం ప్రతినిధుల సభప్రారంభానికి ముందు మధ్యాహ్న భోజన సీనియర్ కార్మికురాలు జెండా ఆవిష్కరణ చేశారు. ప్రతినిధులు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. యూనియన్ 3 సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు ఉద్యమాలను నిర్మించేందుకు మహాసభ తీర్మానాలు చేసింది. అనంతరం 39 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లా డుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. కొంతమంది పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తల కోసం పని చేస్తున్నాయని విమర్శించారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతం, కనీస వేతనం అమలు చేయకుండా బీజేపీ కుట్ర పూరితమైన చర్యలకు పాల్పడుతున్నదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే కార్మికులకు కనీస వేతనం అమలు అవుతుందని ఆశపడి కాంగ్రెసు అధికారంలోకి తెస్తే కొత్త సీసాలో పాత సారాయి పోసిన చందంగా ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తూ కార్మిక చట్టాలను రద్దు చేస్తోందన్నారు. మధ్యాహ్న భోజనం కార్మికుల పోరాటం అంటే సామాజిక న్యాయ పోరాటమే అని అన్నారు. సీఐటీయూ పోరాటాల ఫలితంగానే వేతనాలు పరుగుతాయి అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల పర్మినెంట్ ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలు ఇచ్చిన పదివేల వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు ఇవ్వాలి, ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 39 మందితో నూతన రాష్ట్ర కమిటీ నూతన రాష్ట్ర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. రాష్ట్ర అధ్యక్షులు యెలామోని స్వప్న, ప్రధాన కార్యదర్శిగా ఎస్.వి.రమ, ఉపాధ్యక్షులు ఉన్ని కృష్ణ, కోశాధికారిగా బాలలక్ష్మి, 15 మంది ఆఫీస్ బేరర్స్ 39 మందితో రాష్ట్ర కమిటీని మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్ర మోహన్, జిల్లా అధ్యక్షులు జె.రుద్ర కుమార్, జిల్లా కోశాధికారి జి.కవిత, జిల్లా ఉపాధ్యక్షులు పెంటయ్య, ఎం.విరయ్య, అల్లి దేవేందర్, డి.కిషన్, డి.జెగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి, చింత పట్ల ఎల్లేశ, జిల్లా కమిటీ సభ్యులు పి.కృష్ణ, సిహెచ్.చందు, పి.జెగన్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ





**అక్షర విజేత గజ్వేల్ :** కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2020 నవంబర్ 18న ఏర్పడిన నశా ముక్త అభియాన్ పథకానికి మంగళవారం ఈ రోజుకి ఐదు సంవత్సరాలు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞను కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది . దీంట్లో భాగంగా ప్రభుత్వ మహిళా కళాశాలలో విద్యార్థులు అందరూ పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞను చేశారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి కేంద్రం మంత్రిత్వ శాఖ తరపున ఆన్లైన్ సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా డ్రగ్స్ నిరోధానికి విద్యార్థులు తమ వంతు బాధ్యతను నిర్వహించాలని దానిలో భాగంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై సమాజంలో చైతన్యం కలిగించాలని, డ్రగ్స్ బారిన పడిన వ్యక్తులను పునరావాసం,డ్రగ్స్ అమ్మకాలు కొనుగోలు తమ దృష్టికి వచ్చినట్లయితే ప్రభుత్వానికి,పోలీసులకు సమాచారం అందించి ఈ డ్రగ్స్ వ్యతిరేక యజ్ఞంలో తమ పాత్రను పోషించాలి. ఈ కార్యక్రమాన్ని కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ బి.మురళీధర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ కమల క్రిస్టియన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ వ్యతిరేకంగా తీవ్రంగా కృషి చేస్తుందని కాబట్టి ప్రభుత్వ సంకల్పంలో మనం కూడా భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. ఉమారాణి, కళాశాల ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ లక్ష్మి,అధ్యాపకులు డాక్టర్ సరోజ,డాక్టర్ సిహెచ్ శోభారాణి, శ్రీలత, డాక్టర్ బాలచంద్ర%శీ%, డాక్టర్ ఏ.వేణు,డాక్టర్ శ్రీలత,డాక్టర్ జయరాజు,అర్చన ఉమారాణి, డాక్టర్ జ్యోతి, అన్వార్, మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద కొడప్గల్ లో ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నాణ్యమైన సురక్షితమైన రహదాల నిర్మాణమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ.44 లక్షలతో నిర్మించిన అదనపు గదులను జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ప్రారంభించారు. అనంతరం పాఠశాలలోని ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులను పరిశీలించారు. జుక్కల్ నియోజకవర్గంలో విద్యావ్యవస్థను మెరుగు పరచాలని ప్రతి స్కూల్లో సరిపడా సిబ్బంది, మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలోని రోడ్ల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. శిధిలావ్యవస్థలో ఉన్న రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ఆర్అండ్ బి శాఖ పరిధిలో పనులు పురోగతిపై అధికారులతో చర్చించి పూర్తిస్థాయిలో పనులు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ పనులు కూడా వేగాంతంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్

జిల్లా వ్యాప్తంగాచే విద్యార్థుల భారీ ర్యాలీ





**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** నషా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని ప్రతి పాఠశాలలో, కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా మాస్ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా స్థాయి ఈవెంట్‌లో భాగంగా బోధన్‌లోని ఉషోదయ జూనియర్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమ అధికారి (మహిళా, శిశు, దివ్యాంగ,వయోవృద్ధుల సంక్షేమ శాఖ) మాట్లాడుతూ 2025 సంవత్సరంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా నియంత్రణ కోసం పోలీసు శాఖ,ఎక్సైజ్ శాఖ, విద్యాశాఖ, ఇంటర్మీడియట్ శాఖలతో కలిసి జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి పాఠశాలలో ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే మహిళా-శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే సూపర్వైజర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ మత్తు పదార్థాలు, కల్లు,మత్తు పానీయాలకు అలవాటుపడి అనారోగ్యానికి గురవుతున్నవారికి జిల్లా ఆసుపత్రిలో మానసిక ఆరోగ్య వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు మాస్ అవేర్‌నెస్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్,జిల్లా సంక్షేమాధికారి రసూల్ బీ,బోధన్ ఎస్ హెచ్ ఓ వెంకట నారాయణ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రావు,బోధన్ సీడీపీఓ పద్మ,ఎన్ఎంబీఏ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ షేక్ వసీం,డీహెచ్ఈడబ్ల్యూ స్వప్న, ఎక్సైజ్ సిబ్బంది, పోలీసులు,అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లువిద్యార్థులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం


అందరం కలిసి డక్స్ రహిత సమాజంగా మార్చుకుందాం: ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ






**అక్షర విజేత బిచ్కుంద :** ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఎక్సైజ్ శాఖ డీసీ నిజాంబాద్, డిపిఈఓ కామారెడ్డి అధికారుల సూచనల మేరకు బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో, ఐటిఐ కళాశాలలో ఎక్సైస్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు మారకద్రవ్యాలకు అలవాటు పడద్దని చెప్పడం జరిగింది. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాసి కాలేజీలో టాపర్లుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాల మార్కులు సంపాదించిన ప్రతి ఒక్కరికి బహుమతులు ఇస్తామని పేర్కొన్నారు. మనమందరం కలిసి డ్రగ్స్ రహిత సమాజంగా మార్చుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పడిపూజకు ఎమ్మెల్యే మల్ రెడ్డి, బ్రహ్మశ్రీ బి.వి.రమణ గురుస్వామి రాక



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం : -** శుక్రవారం 21న ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో జరగబోయే అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో ప్రముఖులు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి, రమణ గురుస్వామి పాల్గొననున్నారని గురుస్వామి ఈగాల రాములు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 18 వ మెట్టు మహా పడిపూజ చందర్ నాయక్ గురుస్వామి పర్యవేక్షణలో రామచందర్ గురుస్వామి, శ్యామ్ గురుస్వామి సన్నిధానం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అభిషేక కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన గంధర్వుడు బ్రహ్మశ్రీ బి.వి.రమణ గురుస్వామి విశిష్ట ఆహ్వానితులుగా విచ్చేసి పూజా కార్యక్రమాలు జరిపిస్తారని, అదేవిధంగా ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. వందలాది మంది అయ్యప్ప మాలధారణ స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ఇబ్రహీంపట్నం పరుస ప్రాంతాల్లోని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఫీజుల కోసం వేదిస్తున్న ప్రైవేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిఐఈవో అధికారికి వినతి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రైవేట్ జూనియర్ కాలేజీలలో ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజులు తీసుకుంటున్నారని అలాంటి కాలేజీలపై చర్యలు తీసుకోవాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి వినతి పత్రం అందజేశారు. కాలేజీ ఫీజులు కట్టడానికి హాల్ టికెట్ వచ్చే వరకు గడువు ఇవ్వాలని, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నారని అన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. అలాంటి కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అబ్బాస్, పలాటి రాజేష్, షేక్ ఫైజాన్ పాల్గొన్నారు.

# మత్తుపదార్థాల నిర్మూలన కోసం బాచుపల్లిలో పెద్ద ఎత్తున అవగాహన



**అక్షర విజేత, నిజాంపేట్ :-** యువత మేలుకో గంజాయి మానుకో అనే నినాదంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో మత్తుపదార్థాల వ్యసనంపై అవగాహన సదస్సు సోమవారం సాయంత్రం నిర్వహించబడింది.యువతే దేశ భవిష్యత్తని, అయితే గంజాయి, కొకైన్, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలు కొద్ది సేపు నిశా ఇచ్చి చివరికి బానిసలుగా మార్చేస్తాయని ఈ సందర్భంగా వక్తలు హెచ్చరించారు. యువత ప్రమాదాలకు లోనవకుండా సమాజం అప్రమత్తం కావాలని పిలుపునిచ్చారు.మదర్ థెరిసా విగ్రహం సమీపంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని సేవలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్ర నాయక్, మేడ్చల్ జిల్లా సేవలాల్ సేన అధ్యక్షుడు నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాలనీలో పెరుగుతున్న గంజాయి, డ్రగ్స్ వినియోగం, అలాగే బెల్ట్ షాపుల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించడం సదస్సు ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.యువతను మత్తు పదార్థాల బారి నుంచి తప్పించేందుకు సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్, రాజకీయ నేతలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా నాయకులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# లాయర్ పై దాడికి పాల్పడ్డ ఇద్దరు అరెస్టు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఖిల్లా రోడ్డులోని లాయర్ ఖాసీంపై దాడికి పాల్పడ్డ అర్షద్ ఖాన్, అతని కుమారుడు ముజాహద్ ఖాన్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు 2వ టౌన్ ఎస్సై సయ్యాద్ ముజాహిద్ తెలిపారు. గత కొంతకాలం క్రితం ఖిల్లా రోడ్ లో ఖాసిం లాయర్ పైన హత్యాయత్నం చేసిన అర్షద్ ఖాన్ అతని కొడుకులు ముజాహిద్ ఖాన్, ముజాఫర్ ఖాన్ లపై 2వ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. అప్పటినుండి దాడికి పాల్పడ్డ ముగ్గురు తప్పించుకు తిరుగుతున్నారు. మంగళవారం విశ్వసనీయమైన సమాచారం మేరకు అర్షద్ ఖాన్, అతని కొడుకు ముజాహిద్ ఖాన్ లను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ కు తరలించారు. మరొక కుమారు ముజాఫర్ ఖాన్ ఇంకా పరారీలో ఉండగా అతని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# మత్తు కు దూరం ఉండలి



**అక్షర విజేత కృష్ణ :** మత్తు పదార్థాల నుండి విముక్తి కలిగించే కార్యక్రమం 'నశా ముక్త్ భారత్ అభియాన్' లో భాగంగా, నారాయణపేట్ పట్టణంలోని శ్రీ సాయి జూనియర్ కాలేజ్‌లో డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంలో ఎక్సైజ్ సీఐ బి. అనంతయ్య మాట్లాడారు.ప్రస్తుత సమాజానికి మత్తు పదార్థాలు మరియు గంజాయి అతిపెద్ద ప్రమాదమని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల వచ్చే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, వాటి నుండి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు ఒత్తిడి, తప్పు జీవనశైలి మరియు అవగాహన లోపం వలన యువత గంజాయి మరియు మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని తెలిపారు. యువత ఈ అలవాట్ల నుండి బయటపడి, ఆరోగ్యంగా, బాధ్యతగా జీవించాలని పిలుపునిచ్చారు.

# ఎర్రుపాలెం సబ్ మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన ఎం సి చైర్మన్ బండారు నరసింహారావు



**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం కేంద్రమైన స్థానిక సబ్ మార్కెట్ యార్డును ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు మంగళవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు అందుబాటులో లేకున్నా ఓటీపీ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని డిఎం మార్కెటింగ్ను కోరారు.రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా గన్ని బ్యాగ్స్ ఇచ్చి వెంటనే కాటాలు ఏసి కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ బాలకృష్ణ,సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్,గుడేటి బాబురావు,కంచర్ల వెంకట నరసయ్య, యరమల శ్రీనివాస్ రెడ్డి,జంగా శేసి రెడ్డి, అప్పారావు,బుర్ర వెంకటనారాయణ, రైతులు,తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్ భాగ్యనగరం గ ఫ్యూచర్ సిటీనే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

గ్లోబల్ సమ్మిట్ తో మారనున్న మహేశ్వరం ముఖచిత్రం







**అక్షర విజేత మహేశ్వరం :** ప్రపంచంలో ఉన్న ప్రముఖ విద్య, ఆరోగ్య సహా ఇతర సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిసెంబర్ 8,9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నారని కేఎల్ఆర్ గుర్తు చేశారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు భారత్ ఫ్యూచర్ సిటీలో పరిపాలన భవన్ నిర్మాణం సహా గ్లోబల్ సమ్మిట్ కోసం ఎంపిక చేసే స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ... భవిష్యత్ భాగ్యనగరం ఫ్యూచర్ సిటీనే కాబోతుందని మరోమారు స్పష్టం చేశారు. అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారీ సదస్సు నిర్వాహణకు హైదరాబాద్ నగరంలో 4 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు లక్ష్మారెడ్డి,తెలిపారు. ఇప్పటికే స్కిల్ యూనివర్శిటీ, ఇతర భవనాల పనులు జరుగుతున్నాయి. పనులు జరుగుతున్న మ్యాప్ లను కేఎల్ఆర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ మోడల్ స్కూల్ లో స్నేహిత 2.0

గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన





**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్లో ఐసిడిఎస్,హెల్త్ డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్,ఐకెపి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో స్నేహిత 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ గుడ్ టచ్ బ్యాడ్ టచ్,ఆరోగ్యము పరిశుభ్రత,స్వీయ రక్షణ, విద్యార్థులు ఫోన్ కు అలవాటు పడకుండా ఉండడం,రోడ్డు భద్రతా నియమాలను పాటించడం వంటి అంశాలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని పావని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయి కృష్ణ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇష్రాత్ సుల్తాన,ఎం.పి.ఓ కిరణ్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్,తదితరులు పాల్గొన్నారు.

# చిన్న గొట్టిముక్ల పాఠశాలకు జిఎంఆర్ స్వచ్ఛంద సంస్థ సౌండ్ సిస్టం బహుకరణ.!

ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన ఉపాధ్యాయులు!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్ల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు జిఎంఆర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్ మరియు చరణ్ పాఠశాలకు సందర్శించి జిఎంఆర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం బహుకరించారు. అంతకుముందు జిఎంఆర్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరించినందుకు జిఎంఆర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు పాఠశాల విద్యార్థుల తరపున మరియు ఉపాధ్యాయుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చ నాయక్ మాట్లాడుతూ సమాజ సేవ చాలా గొప్పదని సమాజ సేవ చేయడం మన అందరి బాధ్యత అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్లో మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన కార్యక్రమం









**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం నగరంలోని ఎస్సీ ప్రభుత్వ హాస్టల్ (బి) నందు ఈరోజు "నషా ముక్త భారత్ అభియాన్" మరియు "మిషన్ పరివర్తన" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనార్థాలపై అవగాహన కార్యక్రమం వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాలు అలవాటు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలు గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. తదనంతరం మాదకద్రవ్యాల నిరోధకంపై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది విజయ్ కుమార్, తిరుపతిరావు, నరేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కోలాహాలంగా నాయి బ్రాహ్మణుల వనసమారాధన











మామిడితోటలో చిన్నారులు, మహిళలు, యువత ఆట పాటలతో రోజంతా ఉల్లాసం, ఉత్సాహం

5 వేల మందితో నాయి బ్రాహ్మణుల ఐక్యత వర్ధిల్లింది

విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో ఈ ఐక్యతను చాటాలి

రిటైర్డ్ డీజీపీ పూర్ణ చందర్ రావు

నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్.

**అక్షర విజేత ఖమ్మం:-** నాయి బ్రాహ్మణుల వనసమారాధన కోలాహాలంగా జరిగింది. ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడితోటలో 'ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక' ఆధ్వర్యంలో మంగళవారం నాడు నాయి బ్రాహ్మణులు వనసమారాధన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాయి బ్రాహ్మణ వనసమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రిటైర్డ్ డిజిపి పూర్ణ చందర్ రావు, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దుగ్యాలా అశోక్, బీసీ జేఏసీ నాయకులు దేవరకొండ సైదులు, ఆలిండియా బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ యూనివర్సిటీ చైర్మన్ గౌడ కిరణ్ కుమార్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి నాయి బ్రాహ్మణులు 5 వేల మందికి పైగా రావడం ఐకమత్యానికి నిదర్శనమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒకే వైదికపైకి తీసుకురావడం గొప్ప అనుభూతి నిచ్చిందన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పిల్లలు, మహిళలు, యువత పాటలు, ఆటలు, కేరింతలతో సరదాగా గడిపే ఈ మధుర క్షణాలు తమ తరాల వారసులకు శాశ్వతంగా గుర్తుండాలన్నారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణులు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, సేవా రంగాల్లో ఐకమత్యంతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అనాదిగా కులవృత్తితో సమాజ సేవా కార్యక్రమాల్లో ఉంటున్నప్పటికీ అవకాశం ఉన్నంత వరకు రాజకీయ నాయకులుగా, పాలకులుగా ఎదిగినప్పుడే నాయి బ్రాహ్మణ సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ వనసమారాధనలో ఉద్యోగస్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్థులు, వృత్తి దారులు, చిన్నా పెద్దా తారతమ్యం లేకండా ఆడి పాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేసినందుకు సంతోషంగా ఉందని, ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యంగా ఉండటం వలన ఈ కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. ఈ సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వేదికవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీశ్, సంఘం జిల్లా అధ్యక్షులు నంద్యాల నర్సింహారావు, జిల్లా సెక్రటరీ రావులపాటి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిపాక బాబురావు, కుదురుపాటి వెంకటేశ్వరరావు, దుర్గయ్య, చాగంటిపాటి వాసు, సూత్రపు రాంబాబు, రాచమళ్ళ అభి, గుండ్లపల్లి శ్రీనివాస్, నగర ప్రధాన కార్యదర్శి సురభి సైదులు, నగర గౌరవ అధ్యక్షులు నంద్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# శక్తి కేంద్రాల బలోపేతమే లక్ష్యం







దిశానిర్దేశం చేసిన బిజెపి జిల్లా నేతలు

ఖమ్మం బీజేపీ అసెంబ్లీ స్థాయి సమావేశం.

**అక్షర విజేత ఖమ్మం:-** భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో కార్యకర్తలు నాయకులు శక్తి వంచన లేకుండా పని చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వర్లు,నల్లగట్టు ప్రవీణ్ కుమార్అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఖమ్మం అసెంబ్లీ స్థాయి కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు.క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్తనూ శక్తివంతం చేస్తేనే పార్టీ అఖండ విజయం సాధిస్తుందని ఉద్ఘాటించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మండల, బూత్ స్థాయి నాయకత్వం కీలకపాత్ర వహించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావులు బూత్ కమిటీల నిర్మాణం, వాటిని మరింత పటిష్టం చేసే అంశం, అలాగే శక్తి కేంద్రాల నిర్మాణం మరియు సమర్థవంతమైన కార్యాచరణ గురించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. మండల కమిటీలు, పదాధికారుల నియామకం, వారి క్రియాశీలక పాత్రకు సంబంధించిన అంశాలపైనా లోతుగా చర్చించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు ,వక్కలంక సుబ్రహ్మణ్యం , జిల్లా ఆఫీస్ సెక్రటరీ నక్క రవి , జిల్లా ఐటీ కన్వీనర్ బోయినపల్లి సురేష్ , జిల్లా నాయకులు తాజ్పోత్ భద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు













జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి.

1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు.

రెబ్బవరం, వైరా గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, సిపిఎస్ కేంద్ర ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత వైరా :** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.వైరా మున్సిపాలిటీ లోని గుట్టబడి ప్రాథమిక పాఠశాల, రెబ్బవరంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను గమనించారు. రెండు, మూడు, నాలుగు, ఐదవ తరగతి గదులలో విద్యార్థులతో ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలా వున్నాయి అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. కోడిగుడ్డు ఇస్తున్నారా.. కూరలు రుచిగా ఉంటున్నాయా.. అని ఆరా తీశారు. అనంతరం రెబ్బవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవి తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పరీక్షలకు ఏలా సంసిద్ధం అవుతున్నారు అని అడిగి, ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు సులభంగా రాసేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి భోదన చేయాలన్నారు. ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లల చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డాటా ఎంట్రీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు) అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, నెల రోజుల తర్వాత ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఇవో దీక్షారైనా, విద్యా శాఖ సిఎంఓ ప్రవీణ్, వైరా తహసీల్దారు శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్ లు, టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 69వ స్లైఫ్ జిల్లా రెజ్లింగ్ పోటీల్లో కంగ్టి రేసిడెన్షియల్ విద్యార్థుల సత్తా






**అక్షర విజేత, కంగ్టి:** సంగారెడ్డి జిల్లాలోని నిజాంపేటలో నిర్వహించిన 69వ స్లైఫ్ జిల్లా రెజ్లింగ్ పోటీలలో కంగ్టి గిరిజన రేసిడెన్షియల్ జూనియర్ కాలేజీ (బాయ్స్) విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి మెరిసిపోయారు. వివిధ బరువుల విభాగాల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తూ పతకాలను సాధించారు. 55 కిలోల విభాగంలో పి. శివాజీ అద్భుత నైపుణ్యంతో పోటీదారులను మట్టికరిపించి %ఖ%/17 బంగారు పతకం సాధించాడు. అనంతరం జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అతను ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. 48 కిలోల విభాగంలో ఆర్. సంగ్రామ్ చాకచక్యంతో, శక్తివంతమైన పోరాటంతో %ఖ%/14 బంగారు పతకం తన ఖాతాలో వేసుకుని రాష్ట్ర స్థాయికి అర్హత సాధించాడు. చిన్న వయసులోనే చూపిన ఈ ప్రతిభ అందరి ప్రశంసలను అందుకుంది. 45 కిలోల విభాగంలో ఆర్. గణేష్ ధైర్యవంతమైన ప్రదర్శనతో %ఖ%/14 వెండి పతకం గెలుచుకున్నాడు. అలాగే 51 కిలోల కేటగిరీలో కె. గణేష్ %ఖ%/17 వెండి పతకం సాధిస్తూ కళాశాల పేరును మరోసారి నిలబెట్టాడు. ఈ విజయాలతో పి. శివాజీ, ఆర్. సంగ్రామ్‌లు రాంగారెడ్డి జిల్లాలో జరగనున్న 69వ స్లైఫ్ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక కావడం విద్యార్థులకు, కళాశాలకూ విశిష్ట గౌరవంగా నిలిచింది. విద్యార్థుల ఈ అద్భుత విజయాలపై ప్రిన్సిపాల్ శ్రీ డి. విజయ్ గారు, సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్ జి. మహేష్, పిఈటీ ఎం. విష్ణు అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్ర స్థాయిలో మరింత ప్రతిభ కనబరచాలని ఆశీర్వదించారు. ఈ విజయాలు కంగ్టి టీజీటీయూయురజే కి విద్యార్థుల కష్టపడి సాధించిన ఫలితమని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధిస్తారనే నమ్మకం వ్యక్తమైంది.

# కళ్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

## అర్హత కలిగిన ప్రతివ్యక్తికి సంక్షేమ పథకాలు

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్





**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా, వేగవంతంగా చేరవేయడంలో భాగంగా దేవరకొండలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో సీఎం రిలీఫ్ ఫండ్, షాది ముబారక్ కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు అందించారు. ఈ సందర్భంగా మొత్తం 250 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 1 కోటి 18 లక్షల రూపాయల చెక్కులు, అలాగే షాది ముబారక్ కళ్యాణలక్ష్మి పథకాల కింద రూ. 75 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిర్బంధంగా చేరాలనే దృష్టితో ప్రజల కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, విద్యా ఆరోగ్య పథకాల అమలు ప్రతీ రంగంలో ప్రభుత్వం స్పష్టమైన దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు అదేవిధంగా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం మరింత చురుకుతనంతో వ్యవహరించాలని ఆయన అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంఆర్వోలు హనుమంతు శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, జయశ్రీ, హర్షద్ మహమూద్, ప్రశాంత్, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు లబ్దిదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# గుడిసెలో సాగుతున్న గిరిజన విద్య







## అమలు కానీ మధ్యాహ్న భోజన పథకం

## స్పందించిన జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలోని హీరాపూర్ గ్రామంలో గిరిజన ప్రాథమిక పాఠశాల పూరిగుడిసెలో కొనసాగుతున్న వింత ఘటన వెలుగులలోకి వచ్చింది ఇట్టి విషయమై గ్రామస్తులు మాట్లాడుతూ తామంతా కూలి పని చేస్తామని ఉదయమే లేచి పంట పొలాలకు వెళ్తామని తమ పిల్లలకు మధ్యాహ్న భోజన పథకము లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాము ఇంటికి వచ్చేసరికి సాయంత్రం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి తమ పిల్లలకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించాలని పాఠశాలకు పక్క భవనం నిర్మించాలని తెలియజేశారు ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల జిల్లా కమిటీ చైర్మన్ రాథోడ్ రమేష్ మాట్లాడుతూ ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నేటి బాలలే రేపటి పౌరులని పసి పిల్లలని తెలిసికూడా నిర్లక్ష్యం వహించడం శోచనీయమని ఇట్టి విషయమై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలియజేశారు

# మంత్రికి వినతి పత్రం అందజేత

## మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్

## మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి

## హంస ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు బండారు దేవేందర్




**అక్షర విజేత గజ్వేల్ :** మాల మహానాడు ఆధ్వర్యంలో గజ్వేల్ లో మాల మాల అనుబంధ 26 కులాల కు తీవ్ర అన్యాయం జరిగిందని జాతీయ మాలమానాడు తుమ్మ శ్రీనివాస్ దళిత సంఘాల ఐక్య కార్య చరణ సమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి,మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి యువజన కార్యదర్శి నీరుడి స్వామిహంస ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు బండారు దేవేందర్ మాల జెఏసి రాష్ట్ర సెక్రటరీ కృపానందం వారు మాట్లాడుతూ మాలల రోషర్ ప్లాంట్ తగ్గించాలని గడ్డము వివేక్ కి తెలంగాణ రాష్ట్ర లేబర్ అండ్ మైనింగ్ శాఖకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మంత్రి తో మాట్లాడుతూ2025 ఏప్రిల్ 14న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని తీసుకొచ్చింది. మేము సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటాం.కాని సామాజిక న్యాయానికి శాస్త్రీయత ఉండాలని కూడా మేము భావిస్తున్నాం. ఈ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు గైడెన్స్ ను సరిగ్గా పాటించలేదని మీ దృష్టికి తీసుకొస్తున్నాం.సుప్రీంకోర్టు ఆర్థిక వెనుకబాటు తనం ప్రకారం రిజర్వేషన్లను వర్గీకరించుకోవచ్చని సూచించింది. కాని రాష్ట్ర ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం, కుల సమూహాల ప్రకారం రిజర్వేషన్లను వర్గీకరించి చట్టాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన షమీమ్ అక్తర్ రిపోర్టు ప్రకారం మాల అనుబంధం కులాల ఉద్యోగుల కంటే మాదిగలే మొదటి గ్రూప్ వాళ్లు తప్ప అధిక సంఖ్యలో ఉద్యోగులు ఉన్నారని అధిక సంఖ్యలో సంక్షేమంలో లబ్ధి పొందారని గుర్తించింది. కాని రాష్ట్ర ప్రభుత్వం మాల, అనుబంధ 26 కులాలు కులాలను మెరుగైన ప్రయోజనం పొందిన షెడ్యూల్డ్ కులాలుగా గుర్తించింది. ఈ కులాలకు గ్రూప్ -%×××% ని కేటాయించింది. ప్రస్తుత రోస్టర్ పాయింట్ విధానం వలన మాల, అనుబంధ 26 కులాలు కులాలకు తీవ్ర అన్యాయం జరిగింది. భవిష్యత్లో మరింత అన్యాయం జరుగబోతున్నదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాం. సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రతి ఉద్యోగ నియామకంలో, ప్రమోషన్ పొందే క్రమంలో ప్రతి కులానికి కనీస అవకాశం రావాలని సూచించింది. కాని ఇటీవల శాతవాహన యూనివర్సిటీలో పార్టైం టీచింగ్లో 35 పోస్టులు కేటాయిస్తే మాల, మాల అనుబంధ 26 కులాలు కులాలకు ఒక పోస్టు కూడా లేదు. అలాగే డెంటల్ డిపార్ట్ మెంట్ లో 48 పోస్టులు కేటాయిస్తే వీరికి కులాలకు ఒక పోస్టు వచ్చింది. మొదటి 20 రోస్టర్ పాయింట్లను పరిశీలిస్తే మాల,మాల అనుబంధ కులాలకు ఒక రోస్టర్ పాయింట్ కూడా లేదు.మా వినతిని స్వీకరించి మా సమస్యను పరిశీలిస్తారని.మనవి చేస్తున్నాం. ఇట్టి కార్యక్రమంల లో

# జ్యువెల్లర్లూ వ్యాపారుల నుంచి డిమాండ్ ఆల్‌టైం గరిష్టానికి బంగారం ధరలు



దేశీయ బులియన్ మార్కెట్లో స్థానికుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో వరుసగా మూడో రోజు బంగారం ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 వృద్ధి చెంది రికార్డు గరిష్ట స్థాయికి చేరువైంది. శుక్రవారం తులం బంగారం ధర రూ.82,000 పలికింది. గురువారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,300 వద్ద స్థిర పడింది. ఆభరణాల తయారీలో వినియోగించే 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర వరుసగా మూడో రోజూ రూ.700 వృద్ధితో 81,600 ముగిసింది. గురువారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.80,900 వద్ద స్థిర పడింది. మరోవైపు, శుక్రవారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ. 93,500 వద్ద ముగిస్తే, బుధవారం రూ.94,000 వద్ద స్థిర పడింది. గతేడాది అక్టోబర్ 31న 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,400, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లో బలహీన ధోరణులు నెలకొన్నా, దేశీయంగా జ్యువెల్లర్లు, వ్యాపారుల నుంచి అధిక డిమాండ్ ఉండటంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఇక మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం ధర రూ.424 (0.54 శాతం) తగ్గి రూ.78,802 వరకూ పెరిగి ముగింపు సమయానికి రూ.78,800లకు చేరుకుందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ అనలిస్ట్ ఉపాధ్యక్షులు జతిన్ త్రివేది చెప్పారు. మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతోపాటు ద్రవ్యోల్బణంతోపాటు అమెరికా డేటా పాజిటివ్‌గా ఉండటంతో బంగారం ధర పెరుగుదలపై ఆశలు పెరిగాయన్నారు. ఎంసీఎక్స్‌లో శుక్రవారం కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.1,093 (1.18 శాతం) తగ్గి రూ.91,710 పలికింది. దాలర్లు (0.77 శాతం) తగ్గి 2,729.80 డాలర్లకు చేరుకుంది.

# రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలుకి జన్మదిన శుభాకాంక్షలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లిబీ :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు జన్మదిన సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి కేక్ కట్ చేసి వాడల పర్వతాలు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వాడల పర్వతాలు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదేపల్లి సురేష్ గౌడ్, సుధాకర్ , వాడల రాము, ఏ రాములు, శీను తదితరులు పాల్గొన్నారు

# అవినీతి పై ఏసీబీ మెరుపు దాడులు: ఇద్దరు అధికారుల అరెస్ట్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. పిర్యాదు దారుడిని నుంచి రూఒక లక్ష లంచం సొమ్ము తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా మండల సర్వేయర్ కలువ కిరణ్ కుమార్, చైన్ మెన్ గా పనిచేస్తున్న మేకల భాస్కర్ లను పట్టుకున్నారు. వివరాలు ఇవి.. ఫిర్యాదుదారుని ఆస్తి సంబంధించిన నోటీసుపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా అధికారిక అనుకూలం చూపించేందుకు మండల సర్వేయర్ కిరన్ మొత్తం రూ.3 లక్షల లంచం డిమాండ్ చేశాడు. మొదటి విడతగా రూ.1 లక్షను చైన్ మెన్ భాస్కర్ ద్వారా స్వీకరించిన సమయంలో ఎసిబి అధికారులు లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. లంచం తీసుకోవడం ద్వారా ఇద్దరు అధికారులు తమ విధులను అక్రమంగా నిర్వహించి అనుచిత లాభం పొందేందుకు ప్రయత్నించినట్లు ఎసిబి పేర్కొంది. అనంతరం వారి ఇద్దరిని అరెస్ట్ చేసి నాంపల్లి ఎస్పీఈ,ఏసీబీ ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపరచారు. కేసు దర్యాప్తులో ఉన్నందున ఫిర్యాదుదారుని వివరాలు భద్రత కోసము వెల్లడించడం లేదని ఏసీబీ అధికారులు తెలిపారు.ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసిన పక్షంలో, ప్రజలు ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని ఎసిబి విజ్ఞప్తి చేసింది. అదనంగా వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా కూడా సంప్రదించవచ్చున్నారు. ఫిర్యాదుదారుల వివరాలను రహస్యంగా ఉంచుతామని ఎసిబి స్పష్టం చేసింది.

# మండల కేంద్రంలోని బాలుర వసతి గృహాలను పరిశీలించిన తహశీల్దార్





**అక్షర విజేత నర్సింహులపేట :** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ, బలహీన వర్గాల సంక్షేమ బాలుర వసతి గృహాలను తహశీ ల్దార్ రమేష్ బాబు ఆకస్మిక తనిఖీ చేసి, వంటశాల, వసతి గృహాల పరిసరాలను, పరిశీలించారు ,విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా, ప్రభుత్వం కల్పిస్తున్న సరైన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకోని, విద్యార్థుల యొక్క ప్రజ్ఞ పాటవాలను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, మండల గిర్ధవర్ అఖిల్, నర్సింహుల పేట జి.పి.ఓ పాషా, హాస్టల్ వార్డెన్ గంటా భాస్కర్, కుక్కు శ్రీను విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో టేక్మాల్ ఎస్ ఐ రాజేష్

## సంబరాలు చేసుకున్న మండల ప్రజలు




**అక్షరవిజేత,టేక్మాల్ :** లంచం తీసుకుంటు ఏసీబీ కి పట్టుపడ్డ టేక్మాల్ ఎస్సై రాజేష్ ఈ ఘటన టేక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది .ఒక కేసుకు సంబంధించి రూ 20వేలు లంచం తీసుకుంటుండగా, ఎస్ఐ రాజేష్ ఏసీబీకి పోలీస్ స్టేషన్లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. దీంతో అతడ్ని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్న సమయంలో ఏసీబీ అధికారుల నుంచి తప్పించుకుని పోలీస్ స్టేషన్ నుంచి బయటకి పారిపోయాడు. దీంతో ఎస్ఐ రాజేష్‌ని వెంబడించి, చివరికి ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అయితే, ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎస్సై రాజేష్ ఏసీబీకి చిక్కడంతో స్థానికులు సంబరాలు చేసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు పెద్ద సంఖ్యలో చేరుకున్న మండల ప్రజలు, స్థానిక నాయకులు,పోలీస్ స్టేషన్ ముందు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

# ఈనెల 21 హనుమాన్ దీక్ష స్వాములచే శోభాయాత్ర



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఈనెల 21 శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు హనుమాన్ దీక్ష స్వాముల తో పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు హనుమాన్ దీక్ష స్వాముల శోభయాత్ర నిర్వాహకులు కలకోటి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా భక్తాంజనేయ స్వామి దేవాలయం నుండి హనుమాన్ దీక్ష స్వాములచే పెద్ద ఎత్తున శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 41 రోజులపాటు పూజల అనంతరం సూర్యాపేట నుండి మద్దిమడుగు కు పాదయాత్ర కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మద్దిమడుగు పీఠాధిపతి కేతావత్ జయరాం ఉమ్మడి నల్గొండ జిల్లా హనుమాన్ చాలీసా ప్రచారకులు కే రామచందర్ విచేస్తున్నట్లు తెలిపారు. ఈ శోభాయాత్రకు పెద్ద ఎత్తున హనుమాన్ దీక్ష మాలధారణ స్వాములతో పాటు, పట్టణంలోని హిందూ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని హిందువుల సంగటితశక్తిని చేటాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు సిరిసన శ్రీనివాస్, గిరి, అయోధ్య, అనిల్ కుమార్, రవి కుమార్ ,శివ, హరి , నాగవెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కరువు పాటల కాలం




'కంపతార సెట్లు// కొట్టి అమ్ముకొని
కడుపు నింపుకునే// కాలమొచ్చినది
సేతానం ఏడుందిరా// తెలంగాణ సేలన్నీ బీల్లాయెరా..' అనే పాటను ప్రజా కవి, ప్రజా గాయకుడు, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న రాశారు. తెలంగాణ రాష్ట్రం రాకమునుపు ఈ పాటను ప్రతీ నోట విన్నం. స్వరాష్ట్రం వచ్చినంక ఎక్కడా వినపడలే ఈ పాట. కానీ, తెలంగాణ ప్రజలు మళ్లీ ఈ పాట పాడుకునే రోజులొచ్చాయి. 'పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల// నా తల్లి బందీ అయిపోతుందో కనిపించని కుట్రల..' ఉమ్మడి పాలనలో ఈ పాట ప్రజల్లోకి ఎంతమేర పోయిందో మనందరికెరుకే. కానీ, స్వరాష్ట్రం వచ్చినంక పల్లెలు పచ్చగా కళకళలాడినయి. ఇప్పుడు ఆ పల్లెలే మళ్లీ కన్నీరు పెడుతున్నయి. నా పల్లె తల్లి బందీ అయిపోయి యడాది నర్దమైతున్నది. ఎవరి చేతుల బందీ కాకుండా పల్లె కన్నీరు లేకుండా ఉన్న 'రోజులు, దశాబ్ది కాలం' నేడు బందీ అయిపోయింది. 'అమ్మా తెలంగాణమా// ఆకలికేకలా గానమా// అమ్మ నీకు వందనాలమ్మా// కమ్మని ప్రేమ నీదమ్మా'.. ప్రజాకవి, ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దరన్న రాసి, పాడిన ఈ పాటను ప్రతి ఒక్కరూ విన్నారు. 'ఆకలికేకల గానాలున్నాయి, ఆపమని వందనాలు పెడుతున్న, మా మీద దయ చూప'మని కోరినందుకు ఉమ్మడి పాలకులు ఆయనపై కాల్పులు జరిపారు. కానీ, స్వరాష్ట్రం వచ్చినంక ఆ ఆకలికేకల గానాలు ఆగిపోయినయి. 'పాలమూరులో కృష్ణమ్మ తల్లి// పాడుకున్నది ఆడుకున్నది// జూరాల వద్ద జూలలోగినది// శ్రీశైలం కొండలో శివతాండవం// సిందు లేసినది// కృష్ణమ్మ తల్లి తెలంగాణకు// కన్నీళ్లు తప్ప నీళ్లివ్వలేదు// గోదారమ్మ తెలంగాణను గోడ్రాలు చేసి పోయిందమ్మా..' అంటూ తెలంగాణ సెలకలల్లో పంటకు గోదావరి నీళ్లివ్వలేదని, తెలంగాణలో పంటలు పండటం లేదని పాటల ద్వారా గద్దరన్న ధ్వజమెత్తారు. 'కృష్ణమ్మ తల్లి తెలంగాణకు// కన్నీళ్లు తప్ప నీళ్లివ్వలేదు' అంటూ కృష్ణా నది నీళ్లు గంటెడు కూడా తెలంగాణ పంటలకు పారుతలేవని ఆంధ్రా వలస పాలకుల పాలనను పాట రూపంలో నిరసించారు. తెలుగుగంగ పేరిట నాడు ఎన్టీ రామారావు తమిళనాడుకు నీళ్లిచ్చారే కానీ, తెలంగాణకు నీళ్లు ఇవ్వలేదని ఆంధ్రా పెత్తందారులను పాట ద్వారా ప్రశ్నించారు. తెలంగాణకు నీళ ఇవ్వకపోగా.. రాజోలిబండ తూముల వద్ద పాలమూరుకు, కర్నూలుకు కత్తులు కట్టి కొట్లాట పెట్టింద్రు. తెలంగాణ వచ్చేవరకు పాలమూరు పొలాలు పాడుబడ్డ బీళ్లేనన్నది మనందరికీ ఎరుకే. పాలమూరులో పంట పండని పొలాలను చూసి, వలస బతుకులను చూసి, కరువు నేల కాలాన్ని చూసి.. 'నేనెట్లా బ్రతుకుదు కొడకా//కరువైన పాలమూరులోనా//కూలో నాలో చేసి కూడు గడుపుదమంటే//పని లేక పల్లెల్లో పాడుబడ్డ దాన్నైతి..' అని నేను కూడా నా కలానికి పనిచెప్పాను. కొడుకును తలుసుకుంటూ, తన బతుకును గుర్తుచేసుకుంటూ దుఃఖంతో చేతగాని తల్లి పడే ఆవేదన ఈ పాటలో కనబడుతుంది 'చేతనైత లేదు ఓ కొడకా//ఇంట్ల శంభు నీళ్లు లేవు నా కొడకా// దూరంగా ఉన్న నీళ్లు తెచ్చుకోవడానికి నాకూ చేతనైత లేదు గొంతారి పోతుంది నేను సస్తనో బతుకుతనో రా కొడకా..' అంటుంది వలసపోయిన కొడుకును తలుసుకుంటూ ఆ తల్లి.

**1998/99 మధ్యలో రాసుకున్న పాటలు.**

'తెలంగాణ తెలంగాణ తెలంగాణమా// మా బాధలల్ల తెల్లారే రోజు ఏదమ్మా
తిననీకే తిండి లేక తాగనీకే కన్నీరు లేక//తిండి నీరు రెండు లేక తిప్పలెన్నో పడుతున్న,
బాధలతో తల్లాడిలే పల్లె చూడమ్మా//తల్లి తెలంగాణమా..'
తెలంగాణ ప్రజల బాధలు ఏ రోజు తీరుతాయోనని, ఆ రోజు ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూసిన రోజులవి. 'ఓ.. వానమ్మ ఆకాశం పైన ఆగవా//నీకోసం మేము చూస్తున్నాం// పైనుంచి పడవమ్మ ప్రాణాలు ఏమి పోవు గాని// పైరు కన్నా ప్రాణం పోయి వానమ్మ //మా ప్రాణాలన్నా నిలపరాదే వానమ్మ//చెరువు కుంటలెండిపాయే// బాయి గుంతలు బంగా మాయే// చినుకు లేక నేల చిన్నపాయే వానమ్మ // పశులు పక్షులు గొంతులెండి గోస పడుతున్నాయి వానమ్మ..' అని నేను కూడా రాశాను. గోరటి వెంకన్న నోటి వెంట జాలువారిన నీటి పాటలు ఎన్నో. 'వాగు ఎండి పాయరో// పెద్దవాగు తాడి పేగు ఎండిపాయరో// గోదారి గోదారి ఓహెూ పారేటి గోదారి// చుట్టూ నీళ్లు ఉన్న చుక్క దొరకని ఎడారి మా భూమి// తెలంగాణ భూమి..' అని గోరటి వెంకన్న రాశారు.
'తలాపున పారుతుంది గోదారి//
నీ సెను నీ సెలుక ఎడారి//
రైతన్న నీ బతుకు అమాస//
ఎండబెట్టి చూస్తుంద్రు తమాషా..'
తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇలాంటి ఎన్నో పాటలను ప్రజాకవులు రాశారు.
'వానమ్మ వానమ్మ వానమ్మ//
ఒక్కసారన్న వచ్చి పోవే వానమ్మ//
చెరువుల నీళ్లు లేవు// సేలల్లో నీళ్లు లేవు
**నిన్ను నమ్మిన రైతు// కళ్లల్లో నీళ్లు లేవు..'**
అంటూ ప్రజాకవి, ప్రజా వాగ్గేయకారుడు జయరాజన్న రాశారు. 'తెలంగాణలో రైతుల కండ్లల్లో నీళ్లు లేవు.. ఏడ్సి ఏడ్సి మనిషి ఒంట్లో కూడా నీళ్లు ఆరిపాయే. వానమ్మ ఒక్కసారి వచ్చిపోవమ్మా. తెలంగాణలో జీవనదులు ఎన్ని ఉన్నా చెరువులు ఎండిపోయి, జీవమున్న సెలకలు జీవం లేని సెలకలు అయినాయి' అని వరుణ దేవుడిని వేడుకున్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇలా ఎందరో ప్రజా కవులు ఎన్నెన్నో పాటలు రాశారు. తెలంగాణ కరువుకు బాణీలు కట్టారు. కానీ, తెలంగాణ స్వప్నం సాకారమయ్యాక పదేండ్లలో కరువు పరార్ అయ్యింది. ఒక్కటంటే ఒక్క పాట కూడా వినిపించలె. మళ్లీ ఇప్పుడు ఆ పాటలను రాయాల్సిన, పాడుకోవాల్సిన గత్యంతరం పట్టడం తెలంగాణ చేసుకున్న దురదృష్టం.

దేవరపాగ కృష్ణయ్య 99634 49579

# పచ్చని పల్లెల్లో రాజకీయాల చిచ్చు



పల్లెటూరు అంటేనే ప్రకృతి సోయగాలు, అందమైన జీవితం, ఆనందాయక జీవనం, పరస్పర సహకారం, స్నేహబంధాలకు నిలయం. గడిచిన తరాల పల్లె ప్రజలు భేదాభిప్రాయాల కంటే బంధాలు, బంధుత్వాలకు ఎక్కువ విలువిచ్చేవారు. కానీ, రాను రాను కొన్ని పల్లెల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువైంది. కొందరు నేతలు తమ స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొడుతున్నారు. వారిలో వారికే చిచ్చుపెట్టి పగలు, ప్రతీకారాలతో కొట్టుకుచచ్చేలా చేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారు. పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి కల్మషమెరుగని మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నది. ప్రతి ఎన్నికతో పాటే పల్లెల్లో విభేదాలు, పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాయి. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాలపైనా గొడవ పడుతున్నారు. చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు. ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు. ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండటం.. మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారు మిత్రులుగా మారడం చూస్తున్నాం. కొన్నిసార్లు బంధువులను కూడా బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి పల్లె రాజకీయాలు. చాలా చోట్ల గ్రామ పంచాయతీ సమావేశాలు అభివృద్ధి చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారుతున్నాయి. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కంటే పార్టీల గొడవలు, కార్యకర్తల కొట్లాటలు, ఎవరు ఏ పార్టీకి చెందినవారనే విషయాలే ప్రధానాంశాలు అవుతున్నాయి. పల్లెలో పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు, అతని కింద చిన్న నాయకులు.. వారి పంతమే నెగ్గాలనే ఆలోచనలు.. వెరసి గ్రామాభివృద్ధి కుంటుపడి రాజకీయ కక్షలు పెరుగుతున్నాయి. ఈ వర్గ విభేదాల కారణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ, ముఖ్యంగా అర్హులైన వారికి చేరడం లేదు. నిత్యావసర సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికే పరిమితమవుతున్నాయి. పథకాలు అర్హులైన, అవసరమైన వారి దరి చేరకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలామంది వృద్ధులు, మహిళలు, పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఒకప్పుడు గ్రామాభివృద్ధి కోసం కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు. వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. ఊరంతా కలిసికట్టుగా ఎదగాలనే కలలు.. 'మా వర్గమే గెలవాలనే కుటిల కాంక్షలో కనుమరుగైపోతున్నాయి. ఒక పార్టీ గెలిచి మరో పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండటం.. ప్రతి కుటుంబంలో సంపద పెరగడం.. గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం.. వృద్ధులకు గౌరవం లభించడం.. ప్రభుత్వ పథకాలు బలహీనవర్గాలకు అందడం. ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపంటే సామూహిక అభివృద్ధి. రాజకీయాలు చేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తును నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు ఉంది. కానీ, అది గ్రామస్థాయిలో వ్యక్తిగత పగ, ప్రతీకారాలకు సాధనంగా మారడం మాత్రం సరైనది కాదు. అందుకే పల్లె ప్రజలు విచక్షణతో మెలగాలి. పెద్ద పెద్ద నాయకులంతా బాగానే ఉంటారు. కానీ, గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కక్షలతో జీవిస్తుంటారు. ఇలా పగప్రతీకారాలు పెంచుకుంటూపోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి, గ్రామాన్ని బతికించుకోవాలి. అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం రాజకీయాలు చేయాలి. తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం సరికాదు. రాజకీయం ఎప్పుడూ అభివృద్ధి కోసం ఉండాలి. అంతేతప్ప వినాశనానికి కాదు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఈ రాజకీయ కక్షలను పక్కనపెట్టి.. పల్లెలో సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పల్లెను మళ్లీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చాలి. అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగడమే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం.

# పరీక్ష రాసి వస్తుండగా ప్రమాదం అక్కాచెల్లెలు మృతి



కల్వర్టును ఢీకొన్న కారు..ఇద్దరు అక్కడికక్కడే మృత్యువాత
జక్రాన్‌పల్లి మండల అర్గుల్ శివారులో ఘటన
మృతుల స్వస్థలం నిర్మల్ జిల్లా పెంబి మండల లోతర్య తండా

జక్రాన్‌పల్లి, మే 2 : ఎంసెట్ రాసి తిరిగి కారులో వస్తుండగా జాతీయరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కాచెల్లెలు మృత్యువాత పడ్డారు. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో దవాఖానకు తరలించారు. మృతులు నిర్మల్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. జక్రాన్‌పల్లి ఎస్సై రహమాన్ తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని లోతర్య తండాకు చెందిన బానోవత్ అశ్విని (19), బానోవత్ మంజుల(17) అక్కచెల్లెళ్లు. వీరు హైదరాబాద్‌లో ఎంసెట్ రాయడానికి కారులో వెళ్లారు. పరీక్ష రాసి తిరిగి కారులో వస్తుండగా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ శివారులో జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అశ్విని, మంజుల ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. డ్రైవర్ జాదవర్ హంసరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంవల్లే కారు అదుపు తప్పి ప్రమాదానికి

# వీని తలపండు పలుగ



నిన్నటి రోజు హైవేకి కిలోమీటర్ దూరంలో ఉన్న. నీరు లేక ఎండిన మా వరి చేను కోసి పశువులకు మేత వేద్దామని సైకిల్ తీసుకొని బయల్దేరిన. కొద్ది దూరం పోయినంక దారంతా ఎర్ర మందారం కలిపి కల్లాపి జల్లినట్టు ఉంది తారు రోడ్డు. కాస్త దూరంలో నడి రోడ్డు మీద నడి వయస్కుడు ఒకరు, వచ్చే పోయే బండ్లకు దారి చూపిస్తూ ఉసురుమంటూ ఏడుస్తున్నాడు. రోడ్డుకు అడ్డంగా పుచ్చకాయల బండి బోర్లాపడి పచ్చెలు పచ్చెలుగా పగిలి ఉన్నాయి. ఆ వ్యక్తి పగలని పుచ్చకాయలు చేతిలోకి తీసుకొని 'వీని తలపండు పలుగ, నా తల పలిగినా బాగుండు ఈ పుచ్చ పండు లెక్క..' అని మిగిలిన కాయలు తీసి నేలకేసి కొడుతున్నాడు. నాకర్థమైంది. నేను సాగు చేసేవాణ్ని. మద్దతు ధర రాక మండుటెండలో తనలో మంటను పగులుతున్న పుచ్చ నీళ్లతో కడుక్కుంటున్నాడు. మార్కెట్లో ఆరు రూపాయలకు ఒక కాయ. అదే బయట అరువై రూపాయలు. పండించిన కాయలకు ప్రతిఫలం ఇవ్వలేని చేతకాని ప్రభుత్వాలు ఉన్నంతవరకు ఇలా వ్యవసాయం చేసేవాడు నడిరోడ్డు మీద తలలు బాదుకొని చావాల్సిందేనా? కడుపునకు అన్నం పెట్టేవాడిని అన్నిరకాలుగా ఆదుకోండి. వాడు దేశ ప్రజల కడుపు నింపుతాడు. కోట్లు కూడబెట్టడానికి వ్యవసాయం ఎవడూ చేయడు. వాడో బుక్క తిని మిగిలింది పది మందికి పెట్టాలని కోరుకుంటాడు. అందులో వాని శ్రమకు తగ్గ ప్రతిఫలం లభిస్తే సంతోషిస్తాడు. అయినా ఎవుసం అంటే ప్రతిఫలం ఆశించని ఉద్యోగం. పిల్లలను సాకడం భూమిని సాగు చేయడం రెండూ ఒకటే. ఏ టైముకి ఏం జరుగుతుందో తెలియదు. అన్నీ బాగుండి పంటతో మార్కెట్లోకి అడుగుపెట్టిన తర్వాత, పండబెట్టి పంచనామా చేసి మళ్లీ జీవితంలో పొలంలో అడుగుపెట్టకుండా చేసే డాక్టర్లు ఎదురుచూస్తుంటారు. నా రాతలో ఈ కోత తప్పదని భరించి శవం మాదిరి లేచి నడ్సుకుంటూ ఇలా నడిరోడ్డు మీద వాని తలను పగలకొట్టుకుంటూ శవయాత్ర పయనాన్నీ మహాప్రస్థానం వరకు గొప్పగా తీసుకువెళ్లే ప్రభుత్వాలకు ఆశీర్వచనాలు ఇస్తూ కనుమరుగైపోతాడు 'వీని తలపండు పలుగ'

వ్యాట్ల యాకయ్య, 9701201014

# ఆత్మగౌరవం అందరికీ ఉంటుంది!



నాలుగు దశాబ్దాల కింద ఎన్టీఆర్ తెలుగు వాడి ఆత్మగౌరవం గురించి ఎలుగెత్తి చాటారు. అందరూ భేష్ అన్నారు. అన్నకు అధికారం కట్టబెట్టారు. గతాన్ని వర్తమానంలో ఇప్పటికీ కొందరు గుర్తుచేస్తూ ఉంటారు. ఈ విషయంలో తొలి స్థానంలో మీడియా ఉంటుంది. కొన్ని టీవీలు, పత్రికలు సమయం చిక్కిన ప్రతీ సందర్భంలో ఆత్మగౌరవం గురించి చాలా లోతుగా విశ్లేషణ చేస్తాయి. ఇంకా టీడీపీ విషయంలో ఆ పార్టీ కార్యక్రమాల విషయంలో తెలుగు వారికి అది చేసిన మేలు గురించి గొంతు చించుకొని దిక్కులు పిక్కటిల్లేలా చెప్తున్నాయి కొన్ని మీడియా సంస్థలు. కానీ, ఎందుకో తెలంగాణ విషయంలో దానికి భిన్నంగా వ్యవహరిస్తాయి. తెలుగు వాడి ఆత్మగౌరవంలో తెలంగాణకు స్థానం లేదా? అస్సలు ఆ విషయం గురించి సోయి ఎందుకు ఉండటం లేదు? అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా అంతే. ఈ భిన్న ధోరణి ఎందువల్ల వచ్చింది? వీటికి గల కారణాలేమిటనే విషయాలను లోతుగా చర్చించాలి. తరచిచూడాలి. ఈ విషయం గురించి విశ్లేషణ ఇప్పుడే ఎందుకు చేయాలి? అనే సందేహం సహజంగానే వస్తుంది. దానికి కారణం లేకపోలేదు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ, సందర్భాలే దీనికి నేపథ్యం. తెలుగు నేలపై బీఆర్ఎస్ (టీఆర్ఎస్) సరికొత్త చరిత్రను రికార్డు చేసింది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దశ దిశలా చాటిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ స్థానం ప్రత్యేకమైనది. ఉద్యమ పార్టీ ఆవిర్భవించిన అనంతరం ఎందరినో భాగస్వామ్యులను చేసి అసాధ్యమనుకున్న స్వరాష్ట్ర కాంక్షను సుసాధ్యం చేసి స్వయం పాలనను సాధించింది, చూపించింది. తెలంగాణ ఇప్పట్లో తేలేదీ కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాదనుకున్న వాళ్ల అనుమానాలు పటాపంచలు చేసింది. దశాబ్దాల కలను నిజం చేసింది. అంతేకాదు, తెలంగాణ ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పునకు పునాదులు వేసింది. అలాంటి పార్టీ 24 వసంతాలు పూర్తిచేసుకొని 25వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా రజతోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో మీడియా ఏం చేసింది? ఈ పార్టీ గురించి, ఈ పార్టీ చారిత్రకాంశాల గురించిన చర్చోపచర్చలు టీవీల్లో ఎందుకు లేవు? పత్రికల్లో మూడురోజుల పాటు ఓ పేజీ కేటాయించి అచ్చేసిన పరిస్థితి తెలుగు ప్రధాన స్రవంతి పత్రికల్లో ఎందుకు రాలేదు? యూట్యూబ్‌లలో పచ్చళ్ల పంచాయితీల గురించి, ఏపీలో జరుగుతున్న గ్రామ పంచాయితీ స్వల్ప ఘర్షణలకు ఇచ్చిన ప్రాధాన్యం తెలంగాణ రాజకీయ పార్టీకి ఎందుకివ్వలేదు? ఇవ్వడానికి వారికి మనస్సు ఎందుకు అంగీకరించలేదు? ప్రస్తుతం ఈ ప్రశ్నలు తెలంగాణ సమాజంలో తలెత్తుతున్నాయి. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి అస్సలు విలువే లేదని కొన్ని మీడియా సంస్థల వాళ్లు భావించినట్టున్నారు. తెలంగాణ అంటే తమ దృష్టిలో వలస ప్రాంతం అనే భావనలో నుంచి ఇంకా వారు బయటకు రానట్టే ఉన్నారు. హైదరాబాద్ కేంద్రంగానే ప్రధాన స్రవంతి మీడియా నడుస్తున్నది. సీమాంధ్రకు సంబంధించిన మీడియా హడావుడే ఇప్పటికీ ఎక్కువగా ఉంటుంది. సదరు మీడియా సంస్థలకు, బీఆర్ఎస్ ప్రధాన కార్యాలయానికి పెద్ద దూరం కూడా ఏమీ లేదు. అయినా, ఈ ప్రాంతంలో జరుగుతున్న రజతోత్సవ వేడుకల హడావుడి గురించిన అలికిడి వీళ్ల చెవులకు విన్పించినట్టు లేదు. వినాలని కూడా వారు అనుకున్నట్టు లేదు. తెలుగు వారందరూ ఒక్కటే అనుకున్నప్పుడు, తెలంగాణ ప్రజలంతా సమానంగా ఎదగాలని కోరుకున్నప్పుడు తెలంగాణ అస్తిత్వపు నమూనా అయినా బీఆర్ఎస్ గురించి, చరిత్రలో అది పోషించిన పాత్ర గురించిన చర్చలు టీవీల్లో ఎందుకు రాలేదు. పత్రికల్లో ఆయా రంగాల నిపుణుల చేత వ్యాసాలు ఎందుకు రాయించలేదు. అంటే తాము పట్టించుకోదలచుకోలేదు. తమకు సంబంధించిన అంశం కాదనే ధోరణి వారిదనే ఆరోపణలు తెలంగాణ సమాజం నుంచి వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి టీఆర్ఎస్ పద్నాలుగేండ్లకుపైగా ఉద్యమించింది. పదేండ్ల పాటు రాష్ట్రాన్ని పాలించింది. ఉద్యమ ట్యాగ్‌లైన్ అయిన నీళ్లు, నిధులు, నియామకాలను పరిపూర్తి చేయడంలో సఫలమైంది. తెలంగాణ ప్రజలూ పాలించుకోగలరని నిరూపించింది. అంతేకాదు, పంజాబ్‌తో పోటీ పడి ధాన్యం ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు తయారుచేసి, అమలుచేసింది. దేశంలోనే అతి తక్కువకాలంలో తలసరి ఆదాయం పెంచుకున్న రాష్ట్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రజల జీవన ప్రమాణాలు పెంచింది. హైదరాబాద్ నగర ఖ్యాతిని ఇనుమడించింది. దేశానికే సరికొత్త దారి చూపించింది. యావత్ దేశ ప్రజలకు ఉపాధి కేంద్రంగా తెలంగాణను తయారుచేసింది. ఇన్ని సానుకూలాంశాలున్న పార్టీ గురించి చర్చించాలనే, ప్రచురించాలనే విషయాన్ని తెలుగు ప్రధాన స్రవంతి మీడియా పట్టించుకోలేదనే విమర్శలు ఎందుకు వస్తున్నాయి. ఏపీలో జరిగిన రాజకీయ పరిణామాల గురించి గ్రామీణ తెలంగాణ ప్రజలు సైతం తెలుసుకునేలా వార్తలు ముద్రిస్తారు. టీవీల్లో చూపిస్తారు. ఇది చాలదన్నట్టు టీవీల్లో చర్చలు పెట్టేస్తారు. గంటల కొద్ది సమయం వాటికి కేటాయిస్తారు. అదీ కాకపోతే సినిమా రంగంలోని రంగులను, హంగులను ప్రజల ముంగిట్లోకి తెచ్చి.. వినోదం కుమ్మరిస్తున్నామని చెప్పుకొంటారు. అంతా ఒక్కటే.. అందరం ఒక్కటే అనే ట్యాగ్‌లైన్లు తగిలిస్తారు. కానీ, తెలంగాణ రాజకీయ పార్టీ గురించిన పట్టింపును విస్మరిస్తారు. ఈ విషయాలన్నీ తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రాష్ట్రాలు రెండైనా ఒక్కటే అనుకుంటున్నారు తెలంగాణ ప్రజలు. ఇంకా చెప్పాలంటే.. తెలుగు జాతి మనది, రెండుగ వెలుగు జాతి మనదని తెలంగాణ ప్రజల భావన ఇది. తెలుగు సమాజాన్ని ప్రభావితం చేసిన, చేస్తున్న పార్టీల గురించిన విషయాలను నిష్పక్షపాతంగా ప్రజలకు చెప్పాలి, చూపించాలి. అప్పుడే, తెలుగు వారి మధ్య మరింత ఐక్యత, సఖ్యత పరిఢవిల్లుతుంది.

# త్వరలో దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్

## సేవలుపరికరాల కోసం ఆ కంపెనీతో కీలక ఒప్పందం

కంపెనీ తీ అప్‌గ్రేడ్ చేయాలని కూడా యోచిస్తోంది. ప్రస్తుతం కంపెనీ ప్రజల కోసం సేవను




ఎప్పుడు ప్రారంభించవచ్చనే దాని గురించి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. ఇప్పుడు ప్రభుత్వ సంస్థ కూడా హై స్పీడ్.. పభుత్వ టెలికాం సంస్థ %డీబీ% కూడా ఇప్పుడు ప్రజలకు హై స్పీడ్ ఇంటర్నెట్ అందించడానికి సిద్ధమైంది. ఈ హై స్పీడ్ రేసులో పూర్తి శక్తితో చేరడానికి కంపెనీ సిద్ధమవుతోంది. ఈ పని కోసం బీఎస్ఎన్ఎల్ టాటా గ్రూప్‌కు చెందిన టెలికాం పరికరాల తయారీ సంస్థ తేజస్ నెట్‌వర్క్స్‌తో చేతులు కలిపింది. తేజస్ నెట్‌వర్క్స్ రూ. 7,492 కోట్ల విలువైన ఒప్పందం కింద 1 లక్ష సైట్‌లకు %డీబీ%కు పరికరాలు సరఫరాను కూడా పూర్తి చేసింది. క్రమానిక గణాంకాల గురించి సమాచారం ఇస్తూ, తేజస్ నెట్‌వర్క్ ఆనంద్ ఆత్రేయ మాట్లాడుతూ.. నెట్‌వర్క్ కోసం 1 లక్షకు పైగా సైట్‌లను బీఎస్ఎన్ఎల్‌కు పంపినట్లు తెలిపారు. ఇది రికార్డు సమయంలో డెలివరీ చేయబడిన ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్ వెండర్ నెట్‌వర్క్ డెలివరీలలో ఒకటి. ఈ ఘనతకు సి-డాట్, టీసీఎస్, బీఎస్ఎన్ఎల్‌లను ప్రశంసిస్తూ, ప్రతి ఒక్కరూ అద్భుతమైన పనితీరు కనబర్చారని ఆయన అన్నారు.

### సేవలు ఎప్పుడు ప్రారంభమవుతాయి?

వినియోగదారుల కోసం సేవ వచ్చే నెల అంటే జూన్ నుండి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో 4జీ సేవలు అందుబాటులోకి రాగానే ఇక పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది. దీని తరువాత కంపెనీ తన నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేయాలని కూడా యోచిస్తోంది. ప్రస్తుతం కంపెనీ ప్రజల కోసం సేవను ఎప్పుడు ప్రారంభించవచ్చనే దాని గురించి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. ఇప్పుడు ప్రభుత్వ సంస్థ కూడా హై స్పీడ్ ఇంటర్నెట్ రేసులో ప్రైవేట్ కంపెనీలతో పోటీ పడటానికి సిద్ధమవుతోంది.

### తేజస్ అధునాతన సాంకేతికతపై పనిచేస్తోంది:

ఈ టాటా గ్రూప్ కంపెనీ జపనీస్ కంపెనీ %బీజు% కార్పొరేషన్‌తో చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యం కింద రెండు కంపెనీలు రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ టెక్నాలజీ, అధునాతన వైర్‌లెస్ టెక్నాలజీ, కోర్ నెట్‌వర్క్ సొల్యూషన్స్‌పై కలిసి పనిచేస్తాయి

# ఖాతాదారులకు ఆ బ్యాంకుల గుడ్‌న్యూస్ ఎఫ్‌డీలపై వడ్డీ రేట్ల తగ్గింపు

భారతదేశంలో స్థిరమైన ఆదాయానికి ప్రతి రూపంగా పెట్టుబడిదారులు ఫిక్స్‌డ్ డిపాజిట్లను



చూస్తారు. పెట్టుబడికి రక్షణతో పాటు రాబడికి భరోసా ఉండడంతో ఫిక్స్‌డ్ డిపాజిట్ల పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు నెలవారీ ఆదాయం కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఓ రెండు బ్యాంకులు ఖాతాదారులకు షాక్ ఇచ్చాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తో పాటు బంధన్ బ్యాంకు కూడా ఖాతాదారులకు షాక్ ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నాయి. పంజాబ్ ఏప్రిల్ 2025లో రెపోరేటు ప్రకారం మార్పులు చేసిన కొన్ని వారాల తర్వాత రూ. 3 కోట్ల కంటే తక్కువ ఉన్న ఎఫ్‌డీ వడ్డీ రేట్లను మరోసారి సవరించింది . ఈ తాజా సవరణలో మే 1, 2025 నుండి అమల్లోకి వచ్చాయి. ఎంపిక చేసిన స్వల్ప, మధ్యస్థ కాల వ్యవధిపై 25 బేసిస్ పాయింట్ల తగ్గింపు ప్రకటన వడ్డీ రేట్లు భారీగా తగ్గాయి. పీఎన్‌బీలో తాజా సవరణ తర్వాత 7 రోజుల నుంచి 10 సంవత్సరాల మధ్య కాలపరిమితి కలిగిన సాధారణ పౌరులకు 3.50 శాతం నుండి 7.10 శాతం వరకు ఎఫ్‌డీ వడ్డీ రేట్లను అందిస్తుంది. 390 రోజుల డిపాజిట్‌పై అత్యధికంగా 7.10 శాతం రేటు లభిస్తుంది. అలాగే సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యత రేట్లను అందిస్తుంది. సీనియర్ సిటిజన్లు (60 నుంచి 80 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు) 5 సంవత్సరాల వరకు డిపాజిట్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్లు, 5 సంవత్సరాలకు పైగా డిపాజిట్లకు అదనంగా 80 బేసిస్ పాయింట్లు పొందుతారు. అంటే వడ్డీ రేటు 4.00 శాతం నుండి 7.60 శాతం వరకు ఉంటుంది. అలాగే సూపర్ సీనియర్ సిటిజన్లు (80 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ) అన్ని మెచ్యూరిటీల్లో అదనంగా 80 బేసిస్ పాయింట్లు అందిస్తుంది. ప్రభావవంతమైన వడ్డీ రేటు 4.30 శాతం నుంచి 7.90 శాతం వరకు ఉంటుంది. బంధన్ బ్యాంక్ కూడా మే 1, 2025 నుంచి అమలులోకి వచ్చే విధంగా రూ. 3 కోట్ల కంటే తక్కువ మొత్తాలకు ఎఫ్‌డీ వడ్డీ రేట్లలో సవరణను ప్రకటించింది. సాధారణ పౌరులకు వడ్డీ రేట్లు ఇప్పుడు 3 శాతం నుండి 7.75 శాతం వరకు ఉన్నాయి. ముఖ్యంగా బంధన్ బ్యాంకు ఒక సంవత్సరం కాలపరిమితిపై అత్యధిక రేటు అందిస్తుంది. సీనియర్ సిటిజన్లకు 3.75 శాతం నుంచి 8.25 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. అయితే వీరికి కూడా 1-సంవత్సరం డిపాజిట్‌పై కూడా గరిష్ట వడ్డీ రేటును అందిస్తుంది.

# భారీగా తగ్గుతున్న బంగారం రేట్లు తగ్గింపునకు ప్రధాన కారణాలివే



ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు ప్రస్తుతం బంగారం అనేది రిస్క్ లేని పెట్టుబడి ఎంపికగా మారింది. పెరుగుతున్న అనిశ్చితితో పాటు ద్రవ్యోల్బణం భయాల నేపథ్యంలో బంగారంపై పెట్టుబడి పెట్టే వారి సంఖ్య బాగా పెరిగింది. ఒకానొక సమయంలో 10 గ్రాముల బంగారం ధర రూ.లక్షకు చేరువైనా క్రమేపి తగ్గుతూ వస్తుంది. నిపుణులు బంగారం ధరలు భవిష్యత్‌లో కూడా తగ్గుతాయని విశ్లేషిస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. ప్రపంచ మార్కెట్లో గత 10 రోజుల్లో బంగారం ఔన్సుకు 300 డాలర్ల వరకు తగ్గింది. అంటే ఔన్సుకు 3500 డాలర్ల నుంచి 3200 డాలర్లకు పడిపోయింది. బంగారం ధర తగ్గడానికి అమెరికా, చైనా ప్రధాన కారణాలుగా ఉన్నాయి. కొత్త దినోత్సవం కారణంగా చైనాలో మే 5 వరకు సెలవులు ఉన్నాయి. దీని కారణంగా డిమాండ్ పడిపోయింది. దీంతో పాటు, అమెరికాతో సంక్లిష్టకమైన ఉద్రిక్త గణాంకాలు, అమెరికా-చైనా సుంకాల యుద్ధంలో సడలింపు సంకేతాలు, త్వరలో కొత్త ఒప్పందం కుదుర్చుకుంటుందనే ఆశల నేపథ్యంలో బంగారం ధరలు తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. అయితే భవిష్యత్‌లో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి సంకేతాలు కనిపిస్తున్నాయని, అందువల్ల పెద్ద క్షీణతకు అవకాశం లేదని మరికొంత మంది చెబుతున్నారు. బంగారం ధరలు తగ్గడానికి అనేక ప్రధాన కారణాలు ఉన్నాయి. ప్రపంచ వాణిజ్య చర్చలపై మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడటంతో ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా, చైనాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తారు. చైనాకు సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు అమెరికా సుంకాలపై చర్చలు తిరిగి ప్రారంభించిందని పేర్కొన్నాయి. ఇది కాకుండా చైనాలో సెలవుల వల్ల కూడా బంగారం ధరలు తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. చైనాలో కార్మిక దినోత్సవ సెలవుల కారణంగా మే 1 నుంచి 5 వరకు మార్కెట్ మూసివేశారు. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం వినియోగించే దేశం చైనా కాబట్టి ఈ కాలంలో డిమాండ్ తగ్గింది. అమెరికాలో ఉపాధి నివేదిక కూడా బంగారం ధరలపై ప్రభావం చూపింది. ఏప్రిల్‌లో అమెరికాలో 1.77 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించారని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ వారం బంగారం క్షీణత వార్తల్లో నిలిచినప్పటికీ బంగారానికి దీర్ఘకాలిక మద్దతు బాగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దానికి బలమైన అనేక అంశాలు ఉన్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నేపథ్యంలో బంగారం ధరలు ఇంకా తగ్గవని కొంత మంది నిపుణులు చెబుతున్నారు.

# క్రెడిట్ కార్డులు ఎక్కువగా ఎవరు వాడుతున్నారో తెలుసా సర్వేలో ఆశ్చర్యపోయే నిజాలు




ఒకవైపు క్రెడిట్ కార్డులు ఉపయోగించే యువత సంఖ్య పెరిగింది. మరోవైపు క్రెడిట్ కార్డుల ద్వారా గృహ రుణాలు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. పెద్ద నగరాల్లో ఇల్లు కొనడం అంత సులభం కాదు, అయినప్పటికీ 28 సంవత్సరాల.. నేటి యువ తరం ఆర్థిక స్వేచ్ఛ మార్గంలో వేగంగా కదులుతోంది. అలాగే వారి కలలను త్వరగా నెరవేర్చుకుంటున్నారు. ఇందులో యువత తమ ఆదాయం కంటే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు. దీనికోసం క్రెడిట్ కార్డులను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. 25 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత క్రెడిట్ కార్డులు, గృహ రుణాలు వంటి క్రెడిట్ ఉత్పత్తులను ఉపయోగించడంలో ఆసక్తి చూపుతున్నారని పైసాబజార్ ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఈ మార్పు వారి ఆర్థిక ఆలోచనలను ప్రతిబింబించడమే కాకుండా, రుణం సులభంగా లభిస్తుందని కూడా హైలైట్ చేస్తుంది. ఈ ధోరణి వెనుక గల కారణాలను, దాని ప్రభావాలను తెలుసుకుందాం.

### క్రెడిట్ కార్డ్ క్రేజ్:

పైసాబజార్ అధ్యయనం ప్రకారం.. దీనిలో కోటి కంటే ఎక్కువ మంది కస్టమర్ల క్రెడిట్ నమూనాలను విశ్లేషించారు. 1990లలో జన్మించిన యువకులు 25 నుండి 28 సంవత్సరాల వయస్సులో క్రెడిట్ కార్డులు తీసుకోవడం ప్రారంభిస్తారు. 1960లో జన్మించిన వారితోనే మునుపటి దశాబ్దాలలో వారు సగటున 47 సంవత్సరాల వయస్సులో వారి మొదటి క్రెడిట్ ఉత్పత్తిని కొనుగోలు చేశారు. నేటి యువత ఆన్‌లైన్ షాపింగ్, ప్రయాణం, భోజనం వంటి ఖర్చుల కోసం క్రెడిట్ కార్డులను ఇష్టపడతారు. ఈ కార్డులు సౌకర్యాన్ని అందించడమే కాకుండా క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్లు, ప్రయాణ ప్రయోజనాలు వంటి ఆకర్షణీయమైన ఆఫర్‌లను కూడా అందిస్తాయి. ఉదాహరణకు, %ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ% వంటి బ్యాంకులు యువతను ఆకర్షించడానికి తక్కువ వార్షిక రుసుములతో కార్డులను అందిస్తున్నాయి.

### గృహ రుణాలపై యువత ఆసక్తి:

ఒకవైపు క్రెడిట్ కార్డులు ఉపయోగించే యువత సంఖ్య పెరిగింది. మరోవైపు క్రెడిట్ కార్డుల ద్వారా గృహ రుణాలు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. పెద్ద నగరాల్లో ఇల్లు కొనడం అంత సులభం కాదు, అయినప్పటికీ 28 సంవత్సరాల వయస్సులో యువత గృహ రుణాలు తీసుకోవడానికి ధైర్యం చూపిస్తున్నారు. ఈ అధ్యయనం ప్రకారం, 1990లలో జన్మించిన వ్యక్తులు 33 సంవత్సరాల వయస్సులోపు ఇల్లు కొనాలని ప్లాన్ చేసుకుంటారు.

### ఆలోచన ఎందుకు మారుతోంది?

యువత ఈ క్రెడిట్ ప్రయాణం అనేక కారణాల వల్ల వేగవంతమైంది. పైసాబజార్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు రుణాలు, క్రెడిట్ కార్డులను పోల్చడం, దరఖాస్తు చేసుకోవడం సులభతరం చేస్తాయి. అదనంగా, ఇప్పుడే కొనండి, తర్వాత చెల్లించండి (బై-అప్‌ఫ్రంట్ లోన్ ఆఫర్‌లు వంటి ఫీచర్లు క్రెడిట్ యాక్సెస్‌ను సులభతరం చేశాయి. యువత ఇప్పుడు స్మార్ట్‌ఫోన్, ప్రయాణం లేదా ఇంటి వంటి పెద్ద ఖర్చులను ద్వారా నిర్వహించడానికి ఇష్టపడతారు. ఈ క్రెడిట్ సౌకర్యం ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, ప్రణాళిక లేకుండా క్రెడిట్ కార్డ్, రుణం తీసుకోవడం మిమ్మల్ని అప్పుల్లో కూరుకుపోయేలా చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల మీ క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది. అందుకే యువత తమ ఆదాయం, ఖర్చులను ట్రాక్ చేసిన తర్వాతే క్రెడిట్‌ను ఉపయోగించాలి

# పసిడి ప్రియులకు ఇదే మంచి ఛాన్స్ మళ్లీ తగ్గిన బంగారం ధర తులం ఎంతంటే



ఇకపోతే,18 క్యారెట్ల బంగారం ధర1 గ్రాము రూ.7,163లుగా ఉంది. అయితే, బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్ ప్రభావమే అంటున్నారు విశ్లేషకులు. ఈ కారణంగా కూడా బంగారం ధరలు దిగి వస్తున్నాయి. ప్రధానంగా డాలర్ బలపడటంతో పాటు స్టాక్ మార్కెట్లు బలపడటం కూడా బంగారం ధరలు తగ్గడానికి ఒక పరోక్ష కారణంగా చెప్పవచ్చు. బంగారం కొనేందుకు ఇది మంచి రోజులే అనిపిస్తోంది. ఎదుకంటే గత నాలుగు రోజులుగా బంగారం ధరలు ఊహించని విధంగా తగ్గుముఖం పట్టాయి. నిన్నటితో పోల్చి చూస్తే బంగారం ధర మరింత తగ్గినట్లు కనిపిస్తోంది. ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాముకు రూ.9,550లు కాగా, 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.8,754లుగా ఉంది. ఇకపోతే,18 క్యారెట్ల బంగారం ధర1 గ్రాము రూ.7,163లుగా ఉంది. అయితే, బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్ ప్రభావమే అంటున్నారు విశ్లేషకులు. ఈ కారణంగా కూడా బంగారం ధరలు దిగి వస్తున్నాయి. ప్రధానంగా డాలర్ బలపడటంతో పాటు స్టాక్ మార్కెట్లు బలపడటం కూడా బంగారం ధరలు తగ్గడానికి ఒక పరోక్ష కారణంగా చెప్పవచ్చు.

### దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం..

**బంగారం ధరలు..**

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,690, 24 క్యారెట్ల ధర రూ.95,650 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల రేటు రూ.95,500 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా 4ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది.

**వెండి ధరలు..**

ఇకపోతే, బంగారంతో పాటుగా వెండికి కూడా ఇప్పుడు డిమాండ్ పెరిగింది. అందుకు తగ్గట్టుగానే వెండి ధరలు కూడా భారీగా పెరుగుతూ వస్తున్నాయి. సిల్వర్ నగల కోసం మాత్రమే కాదు పారిశ్రామికంగా కూడా పెద్ద ఎత్తున వినియోగమవుతుంది. ఇక్కడ మరో ముఖ్య విషయం ఏంటంటే.. ప్రపంచంలోనే అతిపెద్ద వెండి వినియోగదారు మన దేశమే అంటున్నారు నిపుణులు. బంగారంలాగే వెండి కూడా పెట్టుబడి మార్గంగా మారింది. ఈ క్రమంలోనే హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ తదితర నగరాలతో పాటు ప్రధాన భారతీయ నగరాల్లో తాజా వెండి ధరలు ఇక్కడ తెలుసుకోండి.

నేటి వెండి ధర గ్రాము రూ.108.90లు కాగా, కిలో వెండి ధర రూ. 1,08,900లుగా ఉంది.

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,08,900

విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,08,000

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.97,900

ముంబైలో రూ.97,900

బెంగళూరులో రూ.97,900

చెన్నైలో రూ.1,08,000 లుగా ఉంది.

కాగా, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు

# ధనవంతులు అవ్వాలనుకుంటున్నారా అయితే వారెన్ బఫెట్ ఐదు సూత్రాలను ఫాలో అయిపోయిండి

వారెన్ బఫెట్ ప్రపంచంలోనే పెద్ద పెట్టుబడిదారుడు. పెట్టుబడుల ప్రపంచంలో ఆయన చెప్పిన ఓ ఐదు సూత్రాలు మీ జీవితంలో ఆర్థిక క్రమశిక్షణ తెచ్చి, మిమ్మల్ని దీర్ఘకాలంలో ధనవంతులను చేయొచ్చు. మరి ఆ ఐదు సూత్రాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### 1. నేర్చుకోవడం ఎప్పుడూ ఆపకండి

జ్ఞానం గొప్ప పెట్టుబడి అని బఫెట్ నమ్ముతారు. ప్రతిరోజూ పుస్తకాలు చదువడం, కొత్త జ్ఞానాన్ని సంపాదించాలి. ఆర్థిక మార్కెట్లు అయినా లేదా కొత్త సాంకేతికత అయినా, నిరంతర అభ్యాసం మీకు మంచి నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. మీరు ఎంత ఎక్కువ నేర్చుకుంటే అంత ఎక్కువ సంపాదిస్తారు. కాబట్టి, పుస్తకాలు, సెమినార్లు లేదా ఆన్‌లైన్ కోర్సుల ద్వారా మిమ్మల్ని మీరు అప్‌డేట్ చేసుకోండి.

### 2. దీర్ఘకాలిక పెట్టుబడి పెట్టండి


బఫెట్ పెట్టుబడి తత్వశాస్త్రం చాలా సులభం. మంచి కంపెనీలో పెట్టుబడి పెట్టండి. దానిని ఎక్కువ కాలం కొనసాగించండి. అవి స్టాక్ మార్కెట్ స్వల్పకాలిక హెచ్చుతగ్గులచే ప్రభావితం కావు. బలమైన వ్యాపార నమూనా ఉన్న భవిష్యత్తులో వృద్ధికి అవకాశం ఉన్న కంపెనీలలో పెట్టుబడి పెట్టాలని అతని సలహా. దీర్ఘకాలిక సంపద సృష్టికి ఓర్పు కీలకం.

### 3. ప్రమాదాలను అర్థం చేసుకోండి

బఫెట్ రిస్క్ కి భయపడరు, కానీ దానిని అర్థం చేసుకోవడంలో, నియంత్రించడంలో ఆయన నిపుణుడు. బఫెట్ ప్రకారం.. ఏదైనా పెట్టుబడి పెట్టే ముందు, కంపెనీ ఆర్థిక స్థితి, మార్కెట్ పరిస్థితులు, సంభావ్య నష్టాలను విశ్లేషించండి. జాగ్రత్తగా పెట్టుబడి పెట్టడం వల్ల రిస్క్ తగ్గుతుంది.

### 4. సరళతను నమ్మండి

బఫెట్ సంక్లిష్టమైన పెట్టుబడి వ్యూహాల కంటే సరళతను ఇష్టపడతారు. వారు వ్యాపారాన్ని సులభంగా అర్థం చేసుకునే కంపెనీలలో పెట్టుబడి పెడతారు. మీరు బాగా అర్థం చేసుకున్న రంగాలలో మాత్రమే పెట్టుబడి పెట్టాలని అతని సలహా. ఇది తప్పులను తగ్గించడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంచుతుంది.



### 5. క్రమశిక్షణ, సహనాన్ని కాపాడుకోండి

బఫెట్ విజయానికి ప్రధాన కారణం ఆయన క్రమశిక్షణ విధానం. వారు భావోద్వేగాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోరు. మార్కెట్ హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, వారు తమ వ్యూహంలో దృఢంగా ఉన్నారు. అతని ప్రకారం, పెట్టుబడిలో తొందరపడకుండా దీర్ఘకాలిక లక్ష్యాలపై దృష్టి పెట్టండి

# గడియారాల విషయంలో భారత రైల్వేల ఆసక్తికర పోటీ.. విన్నర్ నమ్మలేని గిఫ్ట్




భారతదేశంలో చవకైన ప్రజా రవాణా సాధనంగా రైల్వే ప్రయాణాన్ని ప్రజలు ఎంచుకుంటూ ఉంటారు. ముఖ్యంగా దూరప్రాంత ప్రయాణాలకు ప్రజలు రైలునే ఆశ్రయిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో ప్రజలకు సేవలను అందించేందుకు దేశంలో చాలా రైల్వే స్టేషన్లు ఉన్నాయి. అయితే ఈ రైల్వే స్టేషన్‌కు వెళ్లిన వెంటనే డిజిటల్ గడియారాలు ప్రజలు కనిపిస్తూ ఉంటాయి. ఏళ్లుగా ఈ డిజిటల్ గడియారాలు సేవలు అందిస్తున్నాయి. తాజాగా వీటిని అప్‌డేట్ చేసేందుకు రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లలో కొత్త డిజిటల్ గడియారాలను ఏర్పాటు చేయడానికి డిజైన్లను ఆహ్వానిస్తూ భారత రైల్వేలు దేశవ్యాప్తంగా ఒక ఆసక్తికర పోటీని ప్రారంభించింది. రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్‌లు, స్టేషన్ ప్రాంగణాల్లో ఉపయోగించే డిజిటల్ గడియారాలకు ఏకరూపతను తీసుకురావడమే లక్ష్యం భారత రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. భారతదేశం నివసించే వారు మాత్రమే ఈ పోటీకు అర్హులు. ఈ పోటీను మూడు విభాగాలుగా విభజించారు. నిపుణులు, కళాశాల విద్యార్థులు, విశ్వవిద్యాలయ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు. మొత్తం మీద ఉత్తమ డిజైన్‌కు రూ.5 లక్షల నగదు బహుమతిని అందిస్తామని ప్రకటించింది. ప్రతి విభాగంలో పాల్గొనేవారికి ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.50,000 విలువైన కన్సోలేషన్ బహుమతులు అందిస్తామని ప్రకటించింది. రైల్వే మౌలిక సదుపాయాల రూపకల్పనలో స్థిరత్వాన్ని మెరుగుపరచడమే కాకుండా ప్రజా వినియోగ సేవలకు సృజనాత్మకంగా తోడ్పడటంలో యువతను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ఈ పోటీను నిర్వహిస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. ఆసక్తి ఉన్న వ్యక్తులు మే 31 లోపు %ఓకేఅ-సర్.జాతీపీఏ.ఖిఖఊత్రీఏవ.వ్రకీఆ.ఖఆ% కు తమ డిజైన్లను సమర్పించవచ్చు. ఈ పోటీపై రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇన్ఫర్మేషన్ %ఓ% పబ్లిసిటీ) దిలీప్ కుమార్ మాట్లాడుతూ సమర్పించిన అన్ని డిజైన్లు అసలైనవిగా, ఎటువంటి కాపీరైట్ ఉల్లంఘనలకు గురికాకుండా ఉండాలని పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే పాఠశాల విద్యార్థులకు చెల్లుబాటు అయ్యే పాఠశాల గుర్తింపు అవసరమని స్పష్టం చేశారు. కళాశాల విద్యార్థులు కూడా తమ ఐడీ కార్డును సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రొఫెషనల్స్ మాత్రం భారత ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులను అందించాల్సి ఉంటుందని వివరించారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com